అమృతాంజనము
అమృతాంజన్ లిమిటెడ్, మద్రాసు-4. బొంబాయి-1. కలకత్తా-7.

Regd No. M. 1118

సంపుటం 46 సంచిక 22

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K.NAGESWARA RAO

శుక్రవారం 24-4-1959 THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 న॥ పై॥

కె. వీరోర్‌గారి ఆయుర్వేద మహాభృంగరాజ తైలము
పెంట్రుకలనురాలనీయదు తలబాధలనునివారించును

వంశధార ప్రాజెక్టు నిర్మాణానికి ఒరిస్సా అభ్యంతరం వుండదు

1965 తర్వాత కూడా ఆంగ్లభాష

పార్లమెంటు అధికారభాషా సంఘం సిఫార్సులు

జాతీయభాషగా హిందీ అర్హత

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22: 1965 లో హిందీని అధికార భాషగా చేసిన అనంతరంకూడా ఇంగ్లీషును పార్లమెంటు నిర్ణయంప్రకారం కొనసాగిస్తూవుండాలనీ, అప్పుడు పార్లమెంటు చేసే శాసనానుసారం దీర్ఘకాలం ఆ ఇంగ్లీషును విల్పాలనీ పార్లమెంటు తాలూకు అధికారభాషా సంఘంవారు తమ నివేదికలో సూచించారు.

ఈ భాషా సమస్యను పరిష్కరించడంలో రాజ్యాంగం దిద్దిన మార్గాన్నే-అంటే ఇంగ్లీషు బదులు కేంద్రభాషగా హిందీని పెట్టడం, రాష్ట్రాలలో దేశభాషలను అధికారభాషలుగా ప్రకటించడం-అనుసరించాలని, అంతకన్నా శ్రేయోదాయకమైన, ఆచరణయోగ్యమైన మార్గం ఇంకోటి లేదని కూడా వీరు నివేదికలో పేర్కొన్నారు.

"భారత దేశంలో మిశ్రమ సంస్కృతి చెల్లుబాటవుతోంది. అందువల్ల దేశంలోని వివిధ భాషలలోను ఆ సంస్కృతి అభివ్యక్తం అవుతూ వుండటం ఎంతో ఉచితంగా వుంటుంది. ఐతే, ఈ బహుత్వాలలోని ఏకత్వం సమష్టి భావలో అభివ్యక్తం కావడం సరిగ్గా వుంటుంది. అందువల్ల, ఆయా రాష్ట్రాలలో ఆయా భాషలకు సమగ్ర ప్రోత్సాహాన్ని చేకూర్చడం తగివుంది" అని వీరు అన్నారు.

దేశంలో ఈ మార్పులను పట్టు విడుపులతోను, ఆదరణసాధ్యమైన పద్ధతులలోను సాగించాలని వీరు సూచించారు.

ఈ సంఘంలో పార్లమెంటు రెండు సభల సభ్యులు వున్నారు. జపీయాంగ మంత్రి పండిత పంత్ దీనికి అధ్యక్షులు. రాజ్యాంగంలో 814 (4) అధికరణాన్ని పురస్కరించుకొని, అధికార భాషా సంఘం చేసిన సిఫార్సులను పరిశీలనచేసే నిమిత్తం, ఈ సంఘాన్ని ఏర్పాటు చేశారు. పరిశీలన చేసి, తమ సిఫార్సులను రాష్ట్రపతికి అందజేయవలసిందిగా కోరారు. ఈ సంఘం సిఫార్సులను బట్టే రాష్ట్రపతి ఈ అధికారభాషా వ్యవహారంలో నడుచుకోవలసి వుంటుంది.

ఇప్పుడు ఈ సంఘం సమర్పించిన నివేదిక 55 పేజీల గ్రంథంగా వుంది. ఆర్డరుసభ్యులు వెల్లడించిన అభిప్రాయ భేదాలు వున్నాయి. ఈ అభిప్రాయ భేదాలతో సహా ఈ నివేదికను నేటి ఉదయం పార్లమెంటుముందు వుంచారు. డా॥ రఘువీర, శ్రీ హెచ్. సి. శర్మ, కీ॥ శే॥ డా॥ పి. సి. భంజ్‌దేవ్, పండిత శాస్త్రీ దాస్ భార్గవ, శ్రీ పి. డి. టాండన్, సేఠ్ గోవిందదాస్‌లు తమ విప్రతిపత్తి పత్రాలలో హిందీని త్వరితగతిని అధికారభాషగా అమలు పరచాలని కోరారు. శ్రీఫ్రాంక్ ఆంథోనీ ఈ నివేదికతో పూర్తిగా వ్యతిరేకిస్తూ, వేరే నివేదికను తయారు చేశారు.

"భాషా సమస్యను గురించి రాజ్యాం

(4-వ పేజీ చూడుడు)

ఆంగ్లభాషా ప్రతిపత్తి

పార్లమెంట్ కాంగ్రెస్ సభ్యులకు స్వేచ్ఛ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22: ఇంగ్లీషుకూడా దేశభాషా ప్రతిపత్తిని కిస్తుండాలి లోక్‌సభలో ప్రతిపాదికం తుండిన అనధికార తీర్మానంపై ఓటింగులో కాంగ్రెస్ సభ్యులందరికీ స్వేచ్ఛను ఇవ్వాలని పెద్ద కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ నిర్ణయించింది.

ఇంగ్లీషు భాషకు ఈ ప్రతిపత్తిని కల్పించడంకోసం రాజ్యాంగాన్ని మార్చాలని ఈ తీర్మానాన్ని తెచ్చిన ఆంగ్లో - ఇండియన్ నాయకుడు శ్రీ ఫ్రాంక్ ఆంథోనీ కోరుతున్నారు.

రేపు శుక్రవారంనాడు దీనిమీద చర్చ జరుగుతుంది. దీనిమీద ఓటింగులో సభ్యులకు స్వాతంత్ర్యం ఇవ్వాలని శ్రీ నెహ్రూ సూచించగా పార్టీ ఆమోదించినట్లు తెలుస్తున్నది.

"టిబెట్ చైనాదే"

భారతీయు లెవరో ఆక్రమించాలని చూస్తున్నట్లు పంచెన్‌లామా ఆరోపణ

పెకింగ్, ఏప్రిల్ 23:— కొందరుభారతీయులు, టిబెట్‌ను ఆక్రమించజూస్తున్నారని టిబెట్ నాయకుడు పంచన్‌లామా నింద వేశారు. టిబెట్ ఎల్లప్పుడూ చైనానే అనుసరించి వుంటుందని చైనా కమ్యూనిస్టు పార్లమెంటులో ప్రసంగిస్తూ వీరు తెలియజేశారు.

దలైలామాను, భారతదేశంనుంచి తిరిగి పంపించాలని కోరుతూ, అర్ధశతాబ్దంక్రిందట, బ్రిటన్, టిబెట్‌లో జరిపిన చర్చలను వీరు నిశితంగా విమర్శించారు.

"టిబెట్ ఎప్పుడూగూడా చైనా టిబెట్టేనని నేను ప్రమాణపూర్వకంగా చెపుతున్నాను. టిబెట్‌లోని మా వ్యవహారాల్లోగానీ లేక చైనాలోని యింకా ఉత్తర ప్రాంతంలోగానీ, ఏ విదేశీయులైనప్పటికీ, జోక్యం కలుగజేసుకోటానికి మేమెన్నడూ అనుమతించము.

టిబెట్ సంవిధాన సంఘం అగ్రతుడుగా, దలైలామాస్థానే యీ పంచన్‌లామాను చైనావారు నియమించారు. చైనావారి ఏలుబడిలో, టిబెట్ స్వపరిపాలనను అనుభవించలేదని క్రిందటి వారం దలైలామా చేసిన ప్రకటనను వీరు ఖండించారు.

దలైలామాను లాసానుంచి బలవంతంగా తీసుకొనిపోయారని చెపుతూ, క్రిందటివారం ఆయన చేసిన ప్రకటన, "విదేశీయులు నిర్బంధించి చేయించినదన్నారు.

దలైలామా యీ నిర్బంధనంనుంచి విముక్తులై, తిరిగి తమ మాతృదేశానికి వచ్చి, టిబెట్ పునర్నిర్మాణానికి కృషి చేయటంలో టిబెట్ దేశీయులతో కలుస్తారని, హృదయపూర్వకంగా విశ్వసిస్తున్నాను, అని పంచన్‌లామా తెలిపారు.

1904 లో టిబెట్‌కువచ్చిన బ్రిటిష్ బృందం, అనేకమంది టిబెటన్లను శాశ్వతాయుధులను చిత్రవధ చేసిందనీ అన్నారు. టిబెట్ స్వాతంత్ర్యం అని అంటున్నదానినుంచి మనం గ్రహించిన రక్తపాతాలు యివేనన్నారు.

మిగతా సభ్యులతో పాటు, చైనా అధ్యక్షుడు శ్రీ మావో సేటుంగ్ గూడా యీ ప్రసంగం ఆఖరున కరతాళధ్వనులు చేశారు.

పంచన్‌లామాను, టిబెటన్‌భాషలో చేసిన యీ ప్రసంగాన్ని ద్విభాషీ ఒకరు, చైనాభాషలోకి తర్జుమాచేసి చెప్పారు.

రోడ్డు నిర్మాణం

హైదరాబాదు, ఏప్రిల్ 23: మహబూబ్‌నగర జిల్లాలో గద్వాలనుండి రంగాపూర్‌కు రోడ్డు నిర్మించే నిమిత్తం ప్రభుత్వంవారు 6 లక్షల 65 వేల రూపాయలు మంజూరు చేశారు.

మధ్యతరగతి ఉద్యోగులకు గృహవసతి ఏర్పాటు

కిరాయి-కొనుగోలు పథకం అమలు: మెహిదీనవాజ్ జంగ్ వివరణ

మద్రాసు, ఏప్రిల్ 22. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వచ్చే ఆర్థిక సంవత్సరంలో ముఖ్యమైన రెండు గృహనిర్మాణపథకములను అమలుజరుపదలచాగు. అందులో ఒకపథకంక్రింద ప్రభుత్వం ఇళ్ళుకట్టించి ప్రభుత్వంలోని మధ్యతరగతి ఉద్యోగులకు కిరాయి కొనుగోలు పద్ధతి క్రింద ఇస్తారు. తక్కువజీతాలు వచ్చేవారి కోసం నిర్మించే ఇళ్లు రెండవపథకం.

సహకారమంత్రి శ్రీ మెహిదీనవాజ్ జంగ్ ఈ విషయాన్ని వెల్లడించి ఇంకా ఈ పథకంకు సంబంధించిన ఆర్థిక విషయాలు తేలలేదనీ అయితే జీవితబీమా సంస్థనుండి రు. 40 లక్షలు లభించగలదనీ చెప్పారు.

మంత్రి ఇవ్వాళ ఉదయం హార్సీహిల్సునుండి ఇక్కడికి వచ్చారు.

హార్సీహిల్సును వేసవి కేంద్రంగా అభివృద్ధి చేయుటకు జరుగుతున్న పనిని మంత్రి తెలియజేసి మే 20 తేదీన ఆంధ్ర మంత్రివర్గం హార్సీహిల్సువద్ద సమావేశం అవుతుందని చెప్పారు.

"హార్సీహిల్సును వేసవి కేంద్రంగా అభివృద్ధిచేసే కార్యక్రమంలో ప్రథమదశ పూర్తి అయింది. వచ్చేనెలలో అక్కడికి వల్లి వుండవచ్చు. దుబ్బులను తీసివేసి అక్కడ ఇప్పుడు రోడ్లు, విద్యుచ్ఛక్తి, మంచినీటి సౌకర్యాలు ఏర్పాటు చేశారు గవర్నరు వుండే ఇల్లు ఇంకా మరికొన్ని ఇళ్ళు పూర్తి అయ్యాయి. యస్. జి. ఓల కోసం నిర్మించదలచిన 12 ఇళ్ళకు 8 వచ్చే నెలలో పూర్తి అవుతాయి. గవర్నరు కూడ వచ్చేనెల అక్కడికి చేరుకుంటారు. ఈ స్థలం అభివృద్ధికి ప్రభుత్వం రు. 7 లక్షలు మంజూరు చేశారు. ఇంతవరకు రు. 4 లక్షలు ఖర్చు అయింది. దీనిని తోడు కేంద్రం రు. 60,000 లు ఇచ్చారు. కార్యక్రమం అనుకున్న ప్రకారం తృప్తికరంగా జరుగుతోంది. వెయ్యిమంది ఏడు నెలల పాటు మంచినీరు సరఫరా అయ్యే 25 వేల గాలనుల ప్రమాణంగల రిజర్వాయరును నిర్మించారు" అని శ్రీ మెహిదీ నవాజ్ చెప్పారు.

మంత్రి టి. యు. పి. ఎస్. కేంద్ర కార్యాలయమును దర్శించారు.

బెరుబారీసమస్య

నవంబరు 1 న సుప్రీంకోర్టు విచారణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23: నూన్-నెహ్రూల ఒప్పందం ప్రకారం బెరుబారీప్రాంతాన్ని పాకిస్తాన్‌కు పరటా చెయ్యాలంటే శాసనంతో సరిపోతుందా, లేకపోతే రాజ్యాంగాన్ని సవరించాలా అన్న ప్రశ్నపై వాదోపవాదాలను సుప్రీంకోర్టువారు నవంబరు 10 తారీఖున ఆలకిస్తారు.

ఈ విషయాన్ని రాష్ట్రపతి సుప్రీంకోర్టు అభిప్రాయంకోసం పంపించారు. దీని మీద జరిగే వాదోపవాదాలలో అన్ని రాష్ట్రాల అడ్వొకేట్ జనరళ్ళు, ఇంకా ఇతరులు-చాలామంది-పాల్గొంటారు. పీరందరికి ప్రధాన న్యాయమూర్తి నోటీసులు పంపిస్తున్నారు.

ఆగస్టులో 3 లోగా ఈ వాదోపవాదాలలో పాల్గొనదలచుకున్నవారు దరఖాస్తులు పెట్టుకోవాలి.

భారత దేశంపై పాకిస్తాన్ పిర్యాదు

పరిశీలకుని నిర్ణయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22: భారత సైనికులు మార్చి 16-న కాశ్మీర్ యుద్ధ విరమణ హద్దును అతిక్రమించి వెళ్ళారనే మాట నిజంకాదని సమితి ప్రధాన సైనిక పరిశీలకుడు నిర్ణయించినట్లు విదేశాంగమంత్రి పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ సాదతుల్లా ఖాన్ ఇవ్వాళ లోక్‌సభలో తెలిపారు.

భారతి సైనికులు హద్దునుదాటి తమ ప్రాంతంలోకివచ్చి, తమ పోలీసు కానిస్టేబుల్‌ను ఒకనిని పట్టుకు పోయారని పాకిస్తాన్ పిర్యాదు చేసింది. ఆ పిర్యాదుపై దర్యాప్తు జరిపి సమితి పరిశీలకుడు ఆ నిర్ణయం చేశాడట. పాకిస్తానీ కానిస్టేబుల్ ని భారతి సైనికులు పట్టుకొన్నది పాకిస్తాన్ ఆక్రమణలోగల కాశ్మీర్ ప్రాంతంలోకాదనీ, హద్దుకు ఇవతల భారత ప్రాంతంలోనేనని కూడా ఆ పరిశీలకుడు తేల్చి చెప్పాడట.

సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ డాగ్ హామర్ షెల్డ్ రాత సందర్భంలో పాకిస్తానీ పత్రికలు భారతదేశంపై జరిపిన దుష్ప్రచారం విషయంలో దర్యాప్తు అవసరమని ప్రభుత్వం భావించలేదని కూడా శ్రీ సాదతుల్లా ఖాన్ ఒక ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

గ్రామకక్షలపై అదుపు: న్యాయమూర్తుల సలహా

చినవక్కలూరు హత్య కేసు తీర్పు

హైద్రాబాదు, ఏప్రిల్ 22: గ్రామ కక్షలను అదుపులోవుంచనిఎడల శ్రేయోరాజ్య నిర్మాణ కృషి విఫలమౌతుంది" అని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులు స్పష్టం చేశారు.

ఇవ్వాళ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఒక హత్యాసేరంలో అనంతపురం సెషన్సు జడ్జి ఓబిరెడ్డికి మరో ఇద్దరికి విధించిన మరణశిక్షలను భాయం చేసింది.

సెషన్సు జడ్జి ఈ కేసులోని ముద్దాయిలలో మరో ఇద్దరికి యావజ్జీవ శిక్ష, 15 మందికి వివిధ రకాల జైలుశిక్షలు కూడా విధించివున్నారు.

ప్రాసిక్యూషన్ వారికథ ఏమన, "ఓబిరెడ్డి మారణాయుధాలున్న 27 మందిని తీసుకొని చిన్నవక్కలూరులో పట్టపగలు సేలప్పరెడ్డినిఅతని ఇంట్లోనే ముక్కలు ముక్కలుగా నరికివేశాడు."

ఈ కేసును పరిష్కరిస్తూ ఈ రకంనేరాలు రాయలసీమలో సర్వసాధారణమనీ ప్రజాశాంతి, భద్రతల దృష్ట్యా దీనిని నిర్దాక్షిణ్యంగా అణచివేయాలనీ న్యా॥ భీమశంకరం, వ్యా॥ బసిరెడ్డి చెప్పారు.

"చిన్నవక్కలూరులో అర్ధశతాబ్దంగా కక్షలుపుంటూ హత్యతరువాత హత్య, కేసుతరువాత కేసు వుంటూ వచ్చాయి. 1947 లో ఓబిరెడ్డి బావమరది సింగారప్పను హత్యచేశారు. ఆసేరంలో మృతుడు సెల్లప్పరెడ్డి ఒక ముద్దాయి. అతనికి మరణశిక్షపడింది. రాష్ట్ర ప్రభుత్వం మరణశిక్షను యావజ్జీవ శిక్షగా మార్చారు. అయితే జైళ్ళు జైల్లో వున్న తర్వాత ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పుడు ఖయిదీలందరితోపాటు బయటకు వచ్చాడు. మృతుడు జైల్లో వున్నంత కాలంఆ గ్రామం ప్రశాంతంగా వుంది. అతను తిరిగి వచ్చిన తర్వాత మళ్ళీ కక్షలు ప్రారంభమైనాయి 1957 జూలై తర్వాత ఇరుపక్షాలు బలాబలాలు ప్రదర్శించేందుకు తయారవుతూ వచ్చారు. కొంతకాలంపాటు ఆయుధాలు సాయుధ పోలీసుదళాన్ని వుంచారు. దీర్ఘకాలం వుంచటానికిలులేక దానిని తీసివేశారు.

పోలీసులు తప్పుకున్న తర్వాత 1957 సెప్టెంబరు 4 తే నేరస్థుడు ఓబిరెడ్డి 27 మందితో సెల్లప్పరెడ్డి మీదకు వెళ్ళి అతని ఇంట్లోనే అతనిని ముక్కలు క్రింద నరికేశాడు." అని న్యాయమూర్తులు చెప్పారు.

పండితపంత్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23: మొన్న 21-వ తేదీన వచ్చిన గుండెపోటునుంచి దేశీయాంగమంత్రి పండితగోవిందవల్లభ పంత్ ఇప్పుడు శీఘ్రంగా కోలుకొంటున్నారు.

రాత్రి ఆయనకుబాగా నిద్రపట్టింది. ఈ ఉదయం వైద్యులు ఆయనను పరీక్షచేసి శీఘ్రంగా కోలుకొంటున్నారని తెలియజేశారు.

ప్రధాని శ్రీ నెహ్రూ ఉదయం ఆయనను చూచి, ఆయనతో కొంతసేపు మాట్లాడిపోయారు.

క్షేత్రపరిశీలన పూర్తిఅయిందని లోక్‌సభలో శ్రీ హాథీ ప్రకటన

కేంద్ర జలవిద్యుత్ సంఘ నిర్ణయానికి ఆరు నెలల వ్యవధి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23: ఆంధ్రప్రదేశ్‌లో వంశధారా ప్రాజెక్టు నిర్మాణానికి తన అభ్యంతరాలన్నింటినీ ఒరిస్సా ప్రభుత్వం ఇప్పుడు విరమించుకొన్నది. క్షేత్ర పరిశీలన బృందం దర్యాప్తు పూర్తి అయిందని లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వ జల విద్యుచ్ఛక్తిశాఖ ఉపమంత్రి శ్రీ జె. ఎల్. హాథీ ఇవ్వాళ్ళ చెప్పారు.

దర్యాప్తు జరిపిన సంఘం నివేదికను కేంద్ర జలవిద్యుచ్ఛక్తి మండలి పరిశీలించి తుది నిర్ణయాలు చెయ్యడానికి సుమారు ఆరునెలలు పడుతుందని కూడా శ్రీ కె. టి. కె. తంగమణి ప్రశ్నకు సమాధానంగా శ్రీ హైకుల్‌లాల్ హాథీ చెప్పారు. దర్యాప్తు నివేదిక వచ్చిన తరువాత దానిని ఒరిస్సా ప్రభుత్వానికి పంపించవలసి ఉంటుంది. ఈ ప్రాజెక్టు గురించి భారతప్రభుత్వం తుది నిర్ణయం చేసేముందు నివేదికను తాను చూడాలని ఒరిస్సా ప్రభుత్వం అన్నది.

శ్రీ రామిరెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానంగా, ఒరిస్సాలో పంట భూములు కొన్ని ఈ ప్రాజెక్టువల్ల మునిగిపోతవనే కారణానా కొన్ని ప్రాంతాలలోని ప్రజలకు వేరే పునరావాసం కలిపించవలసి వస్తుందనే కారణాన ఇంతకుముందు దీని నిర్మాణానికి ఒరిస్సా ప్రభుత్వం అభ్యంతర పెట్టిందనీ, ఇప్పుడు ఆ అభ్యంతరాలన్నింటినీ ఒరిస్సా ప్రభుత్వం విరమించుకొన్నదనీ శ్రీ హాథీ చెప్పారు.

తూర్పుసరిహద్దు ప్రజలరక్షణ

సత్వరచర్యలకై రాజ్యసభలో అభ్యర్థన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22: తూర్పుసరిహద్దు ప్రాంతాలలోని ప్రజలకు రక్షణ కలిపించేందుకు ప్రభుత్వం తాత్సారం లేకుండా గట్టి చర్యలు తీసుకోవాలని అస్సాం కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఎస్. సి. జేజ్ ఇవ్వాళ రాజ్యసభలో అన్నారు.

పాకిస్తానీ సైనికులు నిరంతరం కాల్పులు జరుపుతున్నారనీ, ప్రజలు భయార్తులై వున్నారనీ ఆయనఅన్నారు.

ఇంకొక సభ్యుడు కేంద్రం అధీనంలోని ప్రాంతాల పరిపాలనా వ్యవస్థను పూర్తిగా మార్చివేయవలసిన అవసరం వున్నదనీ, వాటి ఆర్థిక వ్యవహారాలపై పార్లమెంటు అజమాయిషీ అదనంగా వుంచేటట్టు చూడాలనీ అన్నారు.

నెహ్రూ తోగోష్ఠికి దలైలామా సన్నాహం

మసూరీ, ఏప్రిల్ 23: ప్రధాని శ్రీ నెహ్రూతో లేపు యిక్కడ జరుపనున్న సమావేశంలో ఏవి అంశాలను దలైలామా, గుసించి చర్చించేదీ తమ ముఖ్య సలహాదారులతో నేడు రెండు గంటలసేపు మంతనాలు జరిపారు,

శ్రీ నెహ్రూ, దలైలామాను బిర్లా భవనంవద్ద కలుసుకొనిలేపుమధ్యాహ్నం అంతా ఆయనతో గడుపుతారు.

టిబెట్‌నువిడిచిపెట్టి భారతదేశంలో ఆశ్రయం కోరటానికి గల ప్రధాన కారణాలను ఆయన, ప్రధానికి వివరిస్తారని తెలుస్తున్నది.

శ్రీ నెహ్రూతో ప్రసంగించిన పిమ్మట దలైలామా ఒక ప్రకటన చేసే అవకాశం లేకపోలేగు.

వ్యవసాయంలో కనీస మజూరీలు

ప్రభుత్వ సంఘ పర్యటన కార్యక్రమం

హైదరాబాదు, ఏప్రిల్ 23: వ్యవసాయ రంగంలో కొన్ని ప్రాంతాలలోని కనీస మజూరీల సంస్కరణ, రాష్ట్రం ఇతర ప్రాంతాలకు కనీస మజూరీల చట్టం వర్తింపు గురించి విచారించే నిమిత్తం ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంఘం వారు మే 1 తేదీనుండి ఈ క్రింది కార్యక్రమం ననుసరించి పర్యటిస్తారు.

అందోల్ మే 1 బన్సువాడా, బోధన్ మే 2, నిజామాబాదు, ఆర్మూరు నిర్మల్ మే 3 మెట్పల్లి, కరీంనగరం మే 4, వరంగల్లు, ములుగు మే 5, పాలేరు, భువనగిరి మే 6.

చైనా భారత్ సంబంధాలు

ఢిల్లీ వర్గాల విచారం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22: ఇటీవలి టిబెట్ సంఘటనల అనంతరం, చైనా భారత సంబంధాలు క్షీణించటానికి, రాజకీయ పరిశీలకులు తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నారు.

శ్రీ నెహ్రూ, యిటీవల ఒక విత్తశాఖల గోష్ఠిలో మాట్లాడుతూ ప్రచ్ఛన్న యుద్ధం భారతదేశానికి వచ్చిందనిచెప్పి, దేశాన్ని హెచ్చరించారు. పంచన్‌లామా ప్రకటన, దానిని యిప్పుడు ప్రచండవేగంతో భారతదేశానికి తెచ్చిందని యీ పరిశీలకులు స్పష్టం చెపుతున్నారు.

పంచన్‌లామా ప్రకటనను చైనా విత్తశాఖ కార్యాలయంయొక్క అధికార దృక్పథంగా తీసుకోవచ్చునని అభిజ్ఞ వర్గాలద్వారా తెలుస్తున్నది.

భారతదేశం పరిష్కరించుకోవలసిన స్వంత సమస్యలు చాలా ఉన్నాయని చెప్పి, భారతదేశం, టిబెట్ వ్యవహారాల్లో ఎన్నడూ జోక్యం పెట్టుకోలేదనీ, భారతదేశం, టిబెట్‌మీద కన్ను వేసిందన్న పంచన్‌లామా ఆరోపణలో పసలేదనీ పరిశీలకులు స్పష్టంచేశారు. ఏమైనప్పటికీ, యీ ప్రకటన చేసింది పంచన్‌లామా అయి ఉండరని ఇక్కడ అభిప్రాయ పడ్డారు.

చైనా కరుకుబారుతున్న సూచనలు

పెకింగ్, ఏప్రిల్ 23: పెకింగ్ వ్యతిరేకులైన టిబెట్ తిరుగుబాటుదారులపట్ల భారతదేశం సానుభూతిచూపటంపై చైనా ఇప్పుడిప్పుడు కరుకుబారుతున్న సూచనలు నేటి పార్లమెంటు సమావేశంలో గోచరించాయి.

కొత్తపేట నియోజకవర్గం ఉప ఎన్నిక

నామినేషన్లు మే 2: పోలింగు 31

హైదరాబాదు, ఏప్రిలు 23: ఆంధ్రప్రదేశ్ శాసన సభకు కొత్తపేట నియోజకవర్గంనుండి కీ॥ శే॥ కళా వెంకట్రావు స్థానంలో సభ్యుని ఎన్నికకు ఎన్నికల కమిషన్ ఈ క్రింది కార్యక్రమం నిర్ణయించారు.

నామినేషనులకు ఆఖరుతేదీ మే 2, నామినేషనుల పరిశీలన మే 5; ఉపసంహరణకు ఆఖరు తేదీ మే 8; పోలింగు మే 31; ఎన్నిక కార్యక్రమం జూన్ 19 కల్లా పూర్తి అవ్వాలి.

విక్రయం పన్ను సవరణ చట్టం

హైదరాబాదు, ఏప్రి 23: ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ఆమోదించిన సాధారణ విక్రయం పన్ను సవరణ చట్టమునకు గవర్నరు ఆమోదం తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ దక్షిణ సరిహద్దుల సర్దుబాటు

ముసాయిదా బిల్లుపై జులైలో రాష్ట్రశాసనసభ చర్చ

హైదరాబాదు, ఏప్రిల్ 23: ఆంధ్ర-మద్రాసు సరిహద్దు తగాదాలో పటాస్కర్ తీర్పు ననుసరించి భారత ప్రభుత్వం తయారుచేసిపంపిన ముసాయిదా బిల్లును జులైలో ఆంధ్రప్రదేశ్ శాసనసభవారు పరిశీలించగలరని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి చెప్పారు.

"ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ముసాయిదా బిల్లు చేరింది. దానిని శాసనసభ జులైలో పరిశీలిస్తారు. పార్లమెంటు ఈ బిల్లును ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో పరిశీలించనున్నందున శాసనసభను ప్రత్యేకంగా వెంటనే సమావేశపరచవలసిన అవసరం లేదు. రాష్ట్రశాసనసభ జులైలో సమావేశ మౌతుంది. అప్పుడే వ్యవసాయ సంస్కరణబిల్లు, జిల్లాపరిషత్తుల బిల్లులు కూడ చర్చకు రాగలవు" అని ముఖ్యమంత్రి చెప్పారు.



ఆంధ్ర రాజధాని హైదరాబాదులో మొన్న 20-వ తేదీన జరిగిన కోకోర్దారక 21-వ వర్ధంతి సభలో ప్రధాన న్యాయమూర్తి శ్రీ పలగాని చంద్రారెడ్డి ప్రసంగిస్తున్నారు. వారి చెనుక శ్రీ మాడపాటి హనుమంతరావుగారలు.

ఆంధ్రా యూనివర్సిటీ
నెం. AA1/11882/58

టెండరు నోటీసు

"మైక్రో ఎనలిటికల్ లేబరేటరీ తాలూకు ఎలెక్ట్రికల్ ఇన్స్టలేషనులు" చేయు పనికి సీలువేసిన టెండర్లను ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రారువారిచే 29-4-59 బుధవారం సా॥ 4 గంటల వరకు దాఖలు చేసుకొనబడును. షెడ్యూళ్ళు, స్పెసిఫికేషనులు కావలసిన వారు రు 4/- చెల్లించి, రిజిస్ట్రారు వారికి దరఖాస్తుచేసి పొందవచ్చును.

జి. వి. ఎస్. ఎల్. నరసింహం,
యూనివర్సిటీ ఆఫీసు, వాల్తేరు | అసిస్టెంటు రిజిస్ట్రారు (అకౌంట్సు).

ముఖ్య ప్రకటన

ఒరిస్సా గవర్నమెంటువారిచే అనుమతింపబడిన కళ్ళికోట కాలేజి లాటరీ టిక్కెట్లు విక్రయించుటకు న్నవి. టిక్కెట్లు అమ్మదలచినవారికి ఫారములు సప్లయిచేయుటకు నన్ను కంపెనీవారు డిస్ట్రిబ్యూటరుగా నియమించినారు. గాన ఫారములు కావలసినవారు 15 న.పై. స్టాంపులు పంపించినచో ఫారములు పంపబడును. విడి టిక్కెట్టు కావలసినవారు రూ. 1-15 న.పై M. O. చేసినచో టిక్కెట్టు పంపబడును. టిక్కెట్టు సొమ్ముతో 15 న.పై అదనంగా పంపించినచో కలుపు జరిగిన 20 రోజులకు డ్రా లిస్టు పంపబడును. నేనే M. O. క్రిందిఅడ్రస్సుకు పంపండి.

బొగ్గవరపు సోమేశ్వరరావు,
మెయిన్‌రోడ్డు, కాకినాడ. (తూ॥ గో॥)

"వాణిజ్య పరిశ్రమలను ప్రోత్సహించాలి"

బందరులో ముఖ్యమంత్రి విజ్ఞప్తి

బందరు, ఏప్రిల్ 16: వాణిజ్యాన్నీ, పరిశ్రమలనూ ధనికులు ప్రోత్సహించాలనీ, ఆ విధంగానే రేవుల అభివృద్ధి జరుగుతుందనీ కృష్ణాజిల్లా వాణిజ్యమండలి సన్మాన పత్రానికి సమాధానంగా ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నిన్న చెప్పారు.

సినిమా ఇంజనీరింగ్ కాలేజి ఆటస్థలానికి ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నిన్న ప్రారంభోత్సవం చేశారు.

ఆ తరువాత నందమూరువద్ద శిథిలావస్థలో ఉన్న లజ్జబంట డ్రెయిను పై వంతెన పునర్నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. కొత్త వంతెనను రమణయ్య నాయుడు వంతెన" అని వ్యవహరిస్తారు.

అటు తిరువాత బందరుకు తిరిగివచ్చి న్యాయవాదుల సంఘ కార్యాలయాన్ని చూచి రోటరీ క్లబ్ సభ్యులతో ఇష్టాగోష్ఠి జరిపారు.

కృష్ణా కేంద్ర సహకార బ్యాంకు డైరెక్టర్లు ముఖ్యమంత్రి గౌరవార్థం విందుచేశారు. బ్యాంకు అధ్యక్షు కార్యదర్శులు శ్రీయుతులు పోలవరపు నాగేశ్వరరావు శీలంపెట్టి శ్రీధరంగారలు స్వాగతం చెప్పారు. కృష్ణాజిల్లా వాణిజ్య మండలి తరపున ముఖ్యమంత్రికి సన్మాన పత్రం సమర్పించారు. ధనికులు పరిశ్రమలనూ వాణిజ్యాన్ని ప్రోత్సహిస్తే తద్వారా రేవులో అభివృద్ధి చెందుతపని సన్మానానికి సమాధానంగా ముఖ్యమంత్రి అన్నారు.

ఆంధ్ర జాతీయ కళాశాలకు వెళ్ళి కర్మాగారం వార్షికోత్సవంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. సభకు శాసనసభ సభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు అధ్యక్షత వహించారు. కర్మాగారంలో తయారయిన ప్రథమ విద్యార్థి డిగ్రీలు లేకపోయినా ప్రఖ్యాత ఇంజనీరుగా పేరు సంపాదించిన శ్రీ గంగిరెడ్ల కృష్ణమూర్తి నాయుడు తయారు చేసిన యంత్ర పరికరాలను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ సంస్థకు ప్రభుత్వం ఇవ్వతగు సహాయం సంగతి పరిశీలిస్తామని ముఖ్యమంత్రి అన్నారు.

గుడివాడతాలూకా పెదమద్దాలిలో విద్యుద్శక్తి దీపాలకు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు. (స్వ. వి.)

ఈమనిలో పూర్తిగా పన్నుల వసూలు

నిబ్బందికి వస్త్రాలు

ఈమని, ఏప్రిల్ 10: తెనాలి తాలూకా ఈమని పంచాయతీ కార్యనిర్వహణ ఉద్యోగి ఇతర సిబ్బంది సహాయంతో 1958-59 క్రామంలో రావలసిన పన్నులూ, ఇతర బకాయీలూ పూర్తిగా నూటికి నూరుపాళ్ళు వసూలు చేశారు. ఉగాదినాడు పంచాయతీ సిబ్బందికి కొత్తవస్త్రాలను శాసనమండలి సభ్యుడు శ్రీ వెలిగళ్ళ సత్యనారాయణరావు పంచాయతీ తరఫున బహూకరించారు.

ప్రకటన

ఈ క్రింది వూళ్ళలో ఆంధ్రపత్రిక, సచిత్రవారపత్రిక, భారతులను వారి స్వంతబాధ్యతపై విక్రయించుటకు న్యూస్ వెండర్లుగా నియమించడమైనది.

ఊరు	జిల్లా	ఏజంటుపేరు
1. దుర్వేడు	చిత్తూరు	యం. గోపాలం
2. నాయుడుపేట	నెల్లూరు	సి. హెచ్. జగ్గయ్య

మేనేజరు,
ఆంధ్రపత్రిక.

గుంతకల్లు మునిసిపాలిటీ

టెండరు నోటీసు

గుంతకల్లు మునిసిపాలిటీకి 1959-60 సం॥నకు ఈ క్రింది పనులకు సీలువేసిన టెండర్లు నియమిత ఫారములలో 30-4-59 తేదీ సాయంత్రం 4 గంటల వరకు మునిసిపల్ కమీషనరువారికిగాని లేక వారి అనుమతి పొందినవారిచేగాని తీసికొనబడును. టెండరుఫారము ప్రతి ఒకటికి రు 1-0-0 మునిసిపల్ ట్రెజరీలో చెల్లించి పొందవచ్చును. తదితర విషయములు ఆఫీసు పనిచేయు కాలములో తెలిసికొనవచ్చును.

	డిపాజిట్టు
1. ప్రింటింగు మరియు బైండింగు.	రు. 25
2. స్టేషనరీ సామానులు.	రు. 50
2. కిరోసిన్ వీధిలాంతరులకు సంబంధించిన సామానులు, కిరసనాయిలు.	రు. 50
4. మోటారు ఆయిల్సు, రబ్బరుట్యూబులు, వాల్కనైజింగు	రు. 100
5. పశువులకు లాడములు కొట్టుట.	రు. 10
6. ఆస్పత్రిలోని ముష్టికిదుస్తులు వుతుకుట.	రు. 10
7. ఆస్పత్రులకు ప్రత్యేపు పదార్థములు (Diet Articles)	రు. 50

మునిసిపల్ ఆఫీసు,
గుంతకల్లు. తేది 18-4-59. } మునిసిపల్ కమీషనరు.

చిట్ టెండరు నోటీసు

సీలువేసిన టెండర్లు యీ దిగువ వివరింపబడిన పనులకు పి. డబ్ల్యు. డి వాల్తేరు సర్కిల్ సూపరింటెండింగు ఇంజనీయరు వారిచే మహారాణిపేటలో వున్న వారి ఆఫీసువద్ద 7-5-59 తేదీ సా. 4 గం. వరకు తీసుకొనబడును.

పనిపేరు	తులనాపూర్వక ముగా టెండరుతో చేయవలసినడిపాజిట్	కంట్రాక్టు ఫారం	టెండరు ఫారం ఖరీదు	టెండరుఫారం దొరకు తేదీ
1. టెంకాడ అవకట్ట కట్టుట, విశాఖపట్నం జిల్లా	రు. 25,000 స్పెషల్ ఇన్వెస్టిగేషన్ విజయనగరం ఎగ్జిక్యూటివ్ ఇంజనీయరువారి ఏరియాలో	కేటు	రు. 10-20	27-4-59
నారాయణపురం పడి కాల్వ మైలు 10/6 వద్ద రెల్లు గడ్డపనిఆధునికీకరణ శ్రీకాకుళంజిల్లా	రు. 8,150 నారాయణపురం స్పెషల్ డివిజను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి ఏరియాలో	కేటు	రు. 10-20	27-4-59 సుంచి

(సం) సూపరింటెండింగు, ఇంజనీరు వాల్తేరు సర్కిలు.

పబ్లిక్ వర్క్సు శాఖ

చిట్ టెండరు ప్రకటన

కర్నూలు జిల్లా, బనగానపల్లి సబ్ తాలూకాలో దద్దనాల కొండల సమీపంలో జుర్రేరునది జలాశయం నిర్మాణానికి సంబంధించిన దిగువ పనులకై 19-5-59 సాయంకాలం 4 గం. వరకూ పబ్లిక్ వర్కుశాఖ అనంతపురం సర్కిలు సూపరింటెండింగు ఇంజనీరుచే అనంతపురంలోని ఆయన కార్యాలయంలో సీలు చేసిన టెండర్లు తీసుకొనబడతాయి.

	బయానా సొమ్ము డిపాజిట్టు
(1) మట్టికట్ట నిర్మాణం ...	రూ. 18,500
(2) గరిసు నిగమన ద్వారాలు, ఒక నిర్గమన ద్వారం స్లూయిస్ గేట్లతో రెగ్యులేటర్ నిర్మాణం ...	రూ. 7,700
(3) అర్జనాతి పనులు మన్నగు వాటి నిర్మాణంతో సహా కాలువల త్రవ్వకం ...	రూ. 8,150

2. టెండరు వివరాలు, ప్లానులు, షెడ్యూళ్లు మున్నగు వాటిలో కూడిన నిర్ణీత ఫారాలు అనంతపురంలోని పి. డి. శాఖ అనంతపురం సర్కిలు సూపరింటెండింగు ఇంజనీరు కార్యాలయం మేనేజరుచే 4-5-59 నుంచి 16-5-59 వరకూ కార్యాలయం పనిచేసే అన్ని రోజులలోను యివ్వబడతాయి. కావలసిన వారు వాటి నిమిత్తం వ్రాసూ 1-8 పనులలో ప్రతి ఒక్కదానికి ఒక్కొక్క సెట్టుకి అమ్మకం సొమ్ముతో (యిది తిరిగి యివ్వబడదు) సహా రూ. 15-30 పంపాలి.

3. టెండరుతో పాటు డిపాజిట్టు చేయవలసిన బయానా సొమ్ము నివ్వాలు పైన ప్రతి పనికి యివ్వబడ్డాయి.

4. పై పనులలో యే ఒక దానికైనా అంత కంటె ఎక్కువ వాటికైనా యే ఒక కంట్రాక్టరికి లేక అంతకంటే యెక్కువ మందికి అప్పగించే హక్కు సూపరింటెండింగు ఇంజనీరుకి వుంటుంది.

5. టెండరు ఫారమ్, కంట్రాక్టు కె-2 ఫారము.

(సం) సూపరింటెండింగు ఇంజనీరు,
అనంతపురం సర్కిలు, అనంతపురం.

బందరు ఉపఎన్నిక: కాంగ్రెసు విజయం

ఓటర్లకు ప్రదేశ్‌కాంగ్రెస్ అధ్యక్షుని కృతజ్ఞత

హైదరాబాదు, ఏప్రిల్ 22:— బందరు ఉపఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థిని గెలిపించినందుకు "ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పి. రంగారెడ్డి ఓటర్లకు కృతజ్ఞత తెలుపుతూ ఒక ప్రకటన చేశారు.

"కాంగ్రెసు అభ్యర్థిని గెలిపించే నిమిత్తం ఓటర్లు ప్రదర్శించిన దక్షతకు ముగ్ధులయినామనీ, కాంగ్రెసు తమ అభిమానపాత్రంగా ప్రజలు మరొకసారి రుజువు చేసుకున్నారని చెప్పారు.

"ఈ ఎన్నికలలో కాంగ్రెసును ఓడించేందుకు ప్రతిపక్షాలు కమ్యూనిస్టులు, డెమొక్రటిలు, సోషలిస్టులు, జనసంఘం ఒక అపవిత్రమైన కూటంగా ఏర్పడ్డాయి. స్వతంత్రంగా అభ్యర్థిని నిలుపుకోలేక ఈ పార్టీలు సిద్ధాంతాలకు స్వస్తిచెప్పి స్వతంత్ర అభ్యర్థిని బలపరచాయి. కాంగ్రెసు అభ్యర్థి విజయం కోసం రాత్రింబగళ్లు పనిచేసిన ఓటర్లను, కార్యకర్తలను అభినందిస్తున్నాను. నిరుత్సాహంతో కొంతమంది బయటకువెళ్లి వేరేపార్టీ పెట్టుకున్నా కాంగ్రెసుబలం ఏమీతగ్గలేదు. అభ్యర్థుల విలువ తెలుసుకోని ఓటర్లు వారి ఆదర్శాలు, వైఖరులు, కార్యక్రమాలు గమనించినమీదటనే అద్వితీయమైన కాంగ్రెసును గెలిపించారు. తాము అవలంబించే విధానాలకు ప్రాముఖ్యం ఇవ్వని కమ్యూనిస్టుపార్టీ జనసంఘంతో కలవటంతో నాకు ఆశ్చర్యం కలుగలేదు ప్రతిపక్షాలన్నీ ఏకమైనా కాంగ్రెసుకు అఖండవిజయం లభించినందుకు సంతోషంగా వుంది. ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెసు బలం దిన దినాభివృద్ధి అయి సామ్యవాద సహకార శ్రేయోరాజ్య స్థాపనాలక్ష్యం నెరవేరగలదని ఆశిస్తున్నాను. అసెంబ్లీ నగరం ఉపఎన్నికలలో కూడా ఓటర్లు కాంగ్రెసు అభ్యర్థినే గెలిపిస్తారని ఆశిస్తున్నాను" అని శ్రీ రంగారెడ్డి అన్నారు.

శ్రీ కన్యకా పరమేశ్వరీ దేవస్థానం

మద్రాసు, ఏప్రిల్ 22: శ్రీ రామనవమి వుత్సవాల సందర్భమున కొత్వాల్ చావడిలోని శ్రీ కన్యకా పరమేశ్వరీ దేవస్థానంలో శ్రీతిరుమురుగకృపానందవారు 24 తేదీన 'పాదుకాపట్టాభిషేకం' కాలక్షేపం చేస్తారు.

ఉద్యోగాలనుంచి తొలగించనున్న సర్వేయర్ల సమస్య

రాష్ట్ర ఉద్యోగులసంఘానికి విజ్ఞప్తి

భీమవరం, ఏప్రిల్ 18: మే మొదటి తేదీ నుంచి ఉద్యోగాలనుంచి తొలగించనున్న సర్వేయర్ల సమస్య పరిష్కారానికి కృషిచేయవలసినదిగా హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘానికి భీమవరం తాలూకా నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘ సర్వసభ్య సమావేశం విజ్ఞప్తిచేసింది. నాన్ గెజిటెడ్ ఉద్యోగులూ, ఉపాధ్యాయులూ, నాలుగవతరగతి ఉద్యోగులూ మొత్తం సుమారు 300 మంది పాల్గొన్న ఈసమావేశానికి శ్రీ వి. అప్పారావు అధ్యక్షత వహించారు.

తాలూకా నాన్ గెజిటెడ్ ఉద్యోగులసంఘం అధ్వర్యాన ప్రతీకారంగా ఉద్యోగాలనుంచి తొలగించే చర్యకు ఆక్షేపణ కార్యక్రమం ప్రశాంతంగా జరిగింది. ఈ కార్యక్రమం ఎందుకు జరపవలసివచ్చినదీ మహమ్మద్ హబీబుల్లా వివరించారు. శ్రీయుతులు వి. శంకరన్, బి. మాణిక్యాల రావుగారలు ప్రసంగించారు. (స్వ. వి)

ఎన్. జీ. ఓ. భవనం

బందరులో ప్రారంభోత్సవం

మచిలీపట్నం, ఏప్రిల్ 16: స్థానిక ఎన్. జి. వో. సంఘ భవనానికి మొన్న శ్రీ ఎ. శ్రీరాములు ప్రారంభోత్సవం చేశారు. సంఘపతాకాన్ని శ్రీ యం. వెంకటరత్నం ఆవిష్కరించారు. సభకు శ్రీ ఆర్. వి. రాఘవులు అధ్యక్షత వహించారు.

భవనానికి శ్రీ శ్రీరాములు ప్రారంభంచేస్తూ తూర్పు కృష్ణా యన్. జీ. వో. సంఘం గొప్ప అధికారులకు బదులు తమ సంఘప్రతినిధులలోనే ఒకరిని ఈ భవన ప్రారంభోత్సవానికి ఆహ్వానించటంలో సముచితమైన నిర్ణయం చేసిందని అన్నారు. యన్. జీ. వోలు రాజకీయాలలో చిక్కుకున్నారని విమర్శించడం తగదని వారికి పార్టీసంబంధాలు ఉండవని తెలిపారు. పతన సంఘం పెళ్ళిళ్లలో పాలు ఎత్తివేయడంలో తప్పేమీ లేదని అన్నారు. భవన నిర్మాణ చరిత్రను శ్రీ కె. హరినారాయణ వివరించారు. సహోదయ బృందం సంగీత కచేరి చేశారు.

యన్. జి. వో. భవనానికి శంకుస్థాపన

విజయవాడ, ఏప్రిల్ 16: భీమవరం తాలూకా కేసరి జమీందారు శ్రీ తంగిరాల వీరరాఘవయ్య పట్టిపూర్తి యన్. జి. జి. వో. హోమ్‌కు సభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరావు నేడు శంకుస్థాపనచేశారు. శ్రీ వీరరాఘవయ్య భవన నిర్మాణానికి స్థలాన్ని ఉచితంగా ఇచ్చారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు అధ్యక్షులు వహించిన శ్రీమతి కె. అచ్చమాంబ మాట్లాడుతూ శ్రీ వీరరాఘవయ్య విరాళాన్ని ప్రశంసించారు. యన్. జి. వోల కోర్కెలు కొన్ని న్యాయమైనవేనని, అయితే వాటిని సాధించేందుకు శాంతియుతమార్గాలు అనుసరించాలని ప్రభుత్వం కూడా సానుభూతితో వ్యవహరించగలదని ఆశిస్తున్నామని చెప్పారు. శ్రీ కాళేశ్వరరావు ప్రసంగిస్తూ యన్. జి. వో ఒక కార్మిక కోద్యమపు హక్కులు ఇవ్వడానికి ప్రభుత్వం అంగీకరించదనీ, అయితే సానుభూతితోను సహనంతోను, వారి కోర్కెలు పరిశీలిస్తుందని తెలిపారు. శ్రీ జి. వెంకటేశ్వరావు మాట్లాడుతూ యన్. జి. వోల నిజాయితీని సేవాతత్పరతను ప్రభుత్వం గుర్తించి వారి కోర్కెలు త్వరలో తీర్చగలదని ఆశిస్తున్నామన్నారు. శ్రీ కల్లూరి సుబ్రహ్మణ్య దీక్షితులు శ్రీ జేనియల్ కవి గేయాలు గానంచేశారు. శ్రీ జె. బి. రాజారావు ప్రసంగిస్తూ జూన్ 8 తేదీలోగా భవన నిర్మాణం పూర్తవుతుందన్నారు. శ్రీ కె. బి. యన్. ఆచార్య వందనసమర్పించారు.

చెట్టుకొమ్మపడి ఏడుగురికి గాయాలు

ఒకబాలుని ప్రమాదస్థితి

ఒంగోలు, ఏప్రిల్ 21: నిన్న సాయంత్రం పిచ్చిన పెనుగాలికి కొత్తపేటలో రావిచెట్టుకొమ్మ విరిగి మీద పడటంగూన, ఏడుగురికి బాగా గాయాలు తగిలినవనీ, 14 ఏండ్ల బాలుని పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నదనీ తెలిసింది. గాయపడ్డవారిని ఆస్పత్రిలో చేర్చారు. ప్రతి సోమవారం జరిగే సంతకు ప్రజలు వచ్చి తమ పర్కులు ఖరీదు చేసుకుని, వెడుతుంటారు. ఆవిధంగానే వచ్చిన ప్రజలమీద సంలబజారువద్ద గల రావిచెట్టుకొమ్మ విరిగి మీద పడింది.

"వ్యవసాయం చేసేత పరిశ్రమల ప్రాముఖ్యం గుర్తించాలి"

అఖిలభారత తొటగర క్షత్రియ సభలలో ప్రసంగాలు

నందవరం, ఏప్రిల్ 16: దేశానికి ప్రధానమైన వ్యవసాయం, చేనేత పరిశ్రమల ప్రాముఖ్యాన్ని గుర్తించనంత కాలమూ, వీటిలో పనిచేసే శ్రామికులకు తగిన గౌరవ హోదాలను కలిగించనంత కాలమూ పంచవర్ష ప్రణాళికల ద్వారా దేశం ఎంతకు ముందుకు పోతున్నదనుకున్నా ప్రజలస్థితిమాత్రం బాగుపడదని ఈనెల 11, 12, 13 తేదీలలో ఇక్కడ జరిగిన అఖిల భారత తొగట వీరక్షత్రియ సభలలో శాసనసభ్యుడు శ్రీ కుందారామయ్య తదితరులు అన్నారు.

బనగానిపల్లె తాలూకా నందవరంలో జరిగినఅఖిలభారత తొగటవీరక్షత్రియ మహాసభలకు పోలాపూర్, బొంబాయి, బెంగుళూరు, మైసూరు, ధారవాడ, బీజాపూర్, చెంగల్పట్టు, గద్వాల, మహబూబ్ నగర్, హైదరాబాదు, విజయవాడ, కడప, జమ్మలమడుగు తదితర ప్రాంతాలనుంచి తొగట వీరక్షత్రియులు వచ్చారు. శ్రీయుతులు కుందా రామయ్య, సందా నారాయణప్ప, ఎన్. ఎమ్. మునివెంకటప్ప, పోలాపూర్ గాంధీ శ్రీ చింతానందప్ప, లక్ష్మీనారాయణ్ చిల్ వేరి, నామదేవ్ ఉద్దిలి, గట్టి దత్తాత్రేయులు, ఆర్. ఎ. సంగీ, బెల్లాల బాలకొండయ్య, కె. తిరుమలకొండయ్య, కె. నారాయణ ముదెయ్య, డి. కె. వర్మ, చేడం సుబ్బారాయుడు, పాత వెంకట్రామయ్య, కటికల లోకయ్య, పూజల వెంకటేశ్వర్లు, కటికల కోటయ్య, దప్పల్లి రామయ్య, కళ్ళే బాలకృష్ణదాసు, సుకమంచి రంగారావు, కళ్ళే ఎంగయ్య సుకమంచి రఘువరావు, దాసరి నాగయ్య, సుగమంచి నారాయణరావు పి. ఎ. రామయ్య, కొమవరం నాగప్ప, ఎమ్. నాగన్న, జి. తిరుపతయ్య, దేశెట్టి చిన వెంకటస్వామి, బోదాటి శ్రీరాములు మొదలయినవారు సభకు వచ్చారు.

11వ తేదీ మధ్యాహ్నం ఆహ్వాన సంఘం అధ్యక్షుడు శ్రీ కొమవరపు నరసప్ప అధ్యక్షతన జరిగిన సభలో ప్రతినిధుల పరస్పర పరిచయం జరిగింది.

ఆ రాత్రి జూలకల్లు దళం బుర్రకథ జరిగింది.

12వ తేదీ ఉదయం శ్రీ ఎన్. ఎమ్. మునివెంకటప్ప పతాకోత్సవంజరిపారు. తొగట వీరక్షత్రియుల అభ్యున్నతికి కృషిచేసిన కీర్తిశేషులు పామిశెట్టి వెంకటేశం, శ్రీ కుందా నాగదాసప్ప నంజుండప్ప మొదలయిన నాయకుల ఫొటోలకు పూజ జరిగింది.

చేనేత పరిశ్రమ ప్రాముఖ్యాన్నీ, వ్యవసాయం ప్రాముఖ్యాన్నీ ఇతోధికంగా గుర్తించి వీటిలోని శ్రామికుల గౌరవ హోదాలను పెంపొందించే వరకూ దేశంలోని ప్రజల స్థితిగతులు బాగుపడవని శాసనసభ్యుడు శ్రీ కుందా రామయ్య విజ్ఞప్తిచేశారు. ఇతరులు నీచంగా చూస్తున్నారని బాధపడకుండా తాలూకాలో, జిల్లాలవారీగా సంఘాలను ఏర్పాటు చేసుకుని ఐకమత్యంతో వ్యవహరించ వలసినదిగానూ విజ్ఞప్తి చేశారు.

సంఘాన్ని బలపరచుకొని అభ్యున్నతిని సాధించాలని శ్రీ గుంపు చౌడప్ప అన్నారు.

పోలాపూర్ గాంధీ, పురపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ చింతా నరసప్ప, శ్రీ లక్ష్మీనారాయణ్ చితవేది, శ్రీయుతులు కె. తిరుమల కొండయ్య, ఎ. కిష్టన్న, దేశెట్టి చినవెంకటస్వామి, పి. ఎ. రామయ్య, కొమవరం హనుమప్ప, ఆర్. ఎ. సంగ మొదలయిన వారు మాట్లాడిన తరువాత అమర వీరారాధన పూర్తి అయింది.

సాయంకాలం విజయవాడ వాస్తవ్యులు శ్రీ సుకమంచి నారాయణరావు గారి పిల్లలు చిరంజీవులు జయలక్ష్మి, సకామ్‌బాబు, దుర్గ, (వయస్సు 10 8 6) చాడేశ్వరి పురాణం బుర్రకథ చెప్పారు. శ్రీ ఎన్. ఎమ్. మునివెంకటప్ప ప్రార్థన చేశారు.

సంఘీయులలో ఐకమత్యం పెంపొందితే చేనేత పరిశ్రమకు అవసరమయ్యే నూలు, రంగులూ, రసాయనాలూ చవకగా ప్రభుత్వంచేత సప్లయి చేయించుకోడం సాధ్యం అవుతుందని ఆహ్వాన సంఘం అధ్యక్షుడు శ్రీ కొమవరపు నరసప్ప అన్నారు. శ్రీయుతులు పాత వెంకట్రామయ్య, పి. ఎ. రామయ్య, పుల్లా బొజ్జన్న, దేవరకొండ నరసింహారావు, బూదాటి శ్రీరాములు, దేశెట్టి చినవెంకటస్వామి, సుకమంచి రంగారావు, కుందా రామయ్య, సందా నారాయణప్ప గారలు ప్రసంగించారు.

చీరెలు ధవళుల ఉత్పత్తిని పూర్తిగా చేనేత పరిశ్రమకే కేటాయించ వలసినదిగానూ చాడేశ్వరీ అమ్మవారి దేవాలయాలపేరిట ఉన్న భూములను స్వాధీనం చేసుకొని ఆయా గ్రామములలోని అమ్మవారి దేవాలయాలకు సక్రమంగా వినియోగపడేట్టు చేయవలసినదిగానూ ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

ప్రొద్దుటూరు వాస్తవ్యులు శ్రీ దేవం సుబ్బారాయుడు కుమార్తె చిరంజీవి చాడేమ్మ, ప్రేమసుగ నాట్యం, శ్రీ కళ్ళే బాలకృష్ణదాసు హరికథ, శ్రీ గట్టి దత్తాత్రేయ పద్మవీణలూ, చేబీ భారతి, చేబీ ఇందు, చేబీ ప్రఫుల్ల విరతనాట్యం జరిగినవి.

మూడవరోజు శ్రీ కుందా రామయ్య అధ్యక్షతన జరిగిన సభలో సంఘం అభ్యున్నతికి కృషి చేసిన నాయకులకూ కళాకారులకూ, విద్యావంతులకూ ఆహ్వానసంఘం తరఫున సహాయ కార్యదర్శి శ్రీ ఎమ్. వెంకటేశ్వర్లు సంతాప లేఖలు చదివి వినిపించారు. సందేశాలను ప్రధాన కార్యదర్శి శ్రీ నాగేంద్ర రామయ్య చదివి వందన సమర్పణ చేశారు.

"హార్ట్‌ఫోర్డ్" కొండ వద్ద తారు రోడ్లు

రు 5 లక్షలు మంజూరు

మదనపల్లి, ఏప్రిల్ 21: హార్ట్‌ఫోర్డ్ కొండ మీద నిర్మించే ప్రభుత్వ విశ్రాంతి మందిరం వ్యవహారాల సంఘం సమావేశం కొండమీద సహకారశాఖ మంత్రి శ్రీ మెహీనవాజ్ అధ్యక్షతన ఆదివారం జరిగింది. అక్కడ ప్రస్తుతం ఉన్న రోడ్డును తారురోడ్డుగా మార్చేందుకు ప్రభుత్వం రు 5 లక్షలు మంజూరు చేసింది. పనిని వెంటనే జరిపించాలని ఆదివారం సమావేశంలో నిర్ణయించారు. మదనపల్లి స్టేషనుంచి రోడ్డుదాకా బస్సులను నడిపించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ ఒక తీర్మానం చేశారు. ఇంతరవరకూ జరిగిన అభివృద్ధి పనులను సమీక్షించారు. గవర్నరు కోసం ప్రత్యేకంగా విశ్రాంతి మందిరం నిర్మించే పని చురుకుగా జరుగుతోంది. మేనెల 8న గవర్నరు ఇక్కడికి వస్తారని మంత్రి చెప్పారు.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎమ్. పి. పాయ్, జిల్లా కలెక్టరు బషీర్ అహమ్మద్ తహీర్, అటవీ సంపద శాఖాధికారి శ్రీ దౌలత్ రాయ్, శాసనసభ్యులు శ్రీ చెంగల్రాయనాయుడు, నాదమునిరెడ్డి గారలూ, శ్రీ ఆర్. రెడ్డప్పనాయుడూ, తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

గృహనిర్మాణ సహకార సంఘం నిర్మించబోయే 100 ఇండ్లకు సహకార శాఖ మంత్రి శంకుస్థాపన చేశారు. (స్వ. వి.)

హెర్టర్ నియామకానికి సెనెట్ ఏకగ్రీవఆమోదం

వాషింగ్టన్, ఏప్రిల్ 21: శ్రీ డెల్లెస్ స్థానే అమెరికా విదేశాంగమంత్రిగా శ్రీ క్రిస్టియన్ హెర్టర్ నియామకాన్ని సెనెట్ నేడు ఏకగ్రీవంగా దృవపరచింది.

మార్కెట్ ధరలు

హైదరాబాదు

హైదరాబాదు, ఏప్రిల్ 23.
(శ్రీ కొత్తూరు పీతియ్యా సప్లయర్స్, ఉస్మాన్ గంజ్, హైదరాబాదు.)

1 సన్నబియ్యం కొ.	65/70 పా70/81
2 దొడ్డుబియ్యం	55/57
3 అప్పుడ్డుబియ్యం	57/59
4 19 నంబరుబియ్యం	57.00/59.00
11 తెల్లజొన్నలు	38.50/41.00
12 చపాతీజొన్నలు	33.25/34
13 పచ్చజొన్నలు	
14 పసుపు	75/83
15 కందులు	
16 ఎర్రకందులు చిన్నవి	48.00/54.00
17 పెసలు	55.00/65.00
18 మినుములు	58/60
22 ఉలవలు	57.50/60.00
23 గోధుమలు	203/240
24 ఎఱ్ఱగోధుమలు	108/122
25 బెల్లము	9/10.50
26 మిర్చి	71.50/76.00
27 చింతపండు	67/68
28 మక్క గోధుమలు	71/72
29 కుసుమలు	49/52
30 నువ్వులు	100/110
31 ఇలాతిపలుపుచిన్నది	63.66
32 ఇలాతిపలుపు పెద్దది	92/94
33 ఆముదాలు	62.50/63.00
34 పత్తిగింజలు	37.00/37.50
35 నూనె 12 శేర్లు	17.88
36 పెద్దకందిపప్పు	87/89
37 చిన్నకందిపప్పు	74/80
38 మినపపప్పు	71/76
39 పెసరపప్పు	85.00/90.00
40 శెనగపప్పు	59/60
41 బఠశెనగపప్పు	68.00
42 లంకపప్పు	59/60
43 ధనియాలు	112.50/138.75
44 ఇలాతికొయ	66/68

మద్రాసు

వెండి బంగారం ధరలు

మద్రాసు, ఏప్రిల్ 28:

సవరను (చిల్లరధర)	రు. 80-0-0
పెట్లా బంగారం తులం	125-12-0
నూపాసా బంగారం	రు. 123-12-0
వెండి దమ్మెలురెడీ (100తు)	204-8-0
వెండి చిల్లరధర (తులం)	2-1-6

వేరుశెనగ నూనె

(500 పౌనుల బారువ 1 కి)

మద్రాసు గిడ్డింగిదగ్గ చిల్లరగా ఎక్స్‌పెల్లర్ 8% యస్. యస్. ఎ. రెడీ	రూ. 862
(బారువ 1 కి రూ 25 ఎక్ట్రా పైజు పన్ను అమ్మకాలపన్నుతో సహా)	
వేరుశెనగపప్పు	
(531 పౌనుల బారువ 1-కి)	
(ఎండుకొలపు వేరుశెనగపంట)	
సుపీరియల్	రు. 186-187
బోల్డు	రు. 180-181
కొబ్బరినూనె	
(37½ పౌనుల డబ్బా 1-కి)	
క్విలన్ యం. యస్.	రూ 40.00
ఆరోస్	రూ 38.50
రాజా	రూ 38.50
(అమ్మకంపన్ను అదనం)	
ఆముదం	
500 తిరుపత్తూరు	825.00
చక్కెర	
(2 హం)	
సామర్లకోట	114.00
కలకత్తా	114.56

న్యూయార్క్ ప్రత్తిమార్కెట్

న్యూయార్కు, ఏప్రిల్ 22:
జూలై వాయిదా ధరలు ఈవేళ ఇలా ఉన్నవి:

ప్రారంభి ధర	35.03
ముగింపు ధర	34.94

శ్రీ రామ నవమి సంగీత ఉత్సవాలు

జి. ఎన్. బి.కి 'గానకేసరి' బిరుదుప్రదానం

మద్రాసు, ఏప్రిల్ 22:— శ్రీ త్యాగరాజస్వామి, శ్రీరామ నవమి సంగీతోత్సవాల సందర్భమున శ్రీరామనవమినాడు ఉయ్యూరు జమీందారుగారు శ్రీ జి. ఎన్. బాలసుబ్రహ్మణ్యం గారికి 'గానకేసరి' బిరుదు ఇచ్చారు.

త్యాగరాయనగర

"నైతిక ఆధ్యాత్మిక విప్లవం అవసరం"

సభాపతి శ్రీ కాళేశ్వరరావు విజ్ఞప్తి

రాజమండ్రి, ఏప్రిల్ 20:- శాస్త్రాలనూ చరిత్రనూ తెలుగులోకి అనువదించి అందరికీ అందుబాటులో కి తీసుకురావాలనీ, ఇప్పుడు మనకు నైతిక, ఆధ్యాత్మిక విప్లవం అవసరమనీ గాంధీ కుటీరంలో నిన్న జరిగిన ఆధ్యాత్మికసభలో సభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు అన్నారు. ఆచార్య తనికెళ్ల వీరభద్రుడు అధ్యక్షత వహించారు.

సభాపతి శ్రీ కాళేశ్వరరావు ఇట్లా అన్నారు: "20 వ శతాబ్దంలో ఆసియాలో స్వాతంత్ర్యం సంపాదించాలనే ఆకాంక్ష ఎక్కువయింది. 1906-1908 సంవత్సరాలలో భారతదేశంలో తిలక్, చైనాలో సన్‌యత్ సేన్ నాయకత్వంవహించి నూతన చైతన్యం కలుగజేశారు. 1919 లో గాంధీజీ నాయకత్వం వహించారు. అప్పటికి మనదేశం హింసాత్మక చర్యలతో ఉండేది. ప్రజలు దానికి అయిష్టత చూపేవారు. గాంధీజీ అహింసామార్గాన్ని నడిపించారు. ఎంత బలవంతమైన దేశమైనా అధర్మంగా నడిస్తే అభివృద్ధి కాలేదు. మన ప్రాచీనసంస్కృతి పునరుద్ధరించబడిన అవసరం యెంతైనా ఉంది. స్వామీ వివేకానంద మన వేదాంతం హేతువాదానికి చాల దగ్గరగా ఉందని చెప్పినతరువాతనే భారతప్రజలు తిరిగి ప్రాచీనసంస్కృతిని పునరుద్ధరించారు. హిందువులమూఢాచారాలమాలంగానే ఎక్కువమంది క్రైస్తవమతంలోను, ఇతర మతాలలోను చేరేవారు. వేదాలు పవిత్రమైనవి. వేదాలను ఇప్పటివరకూ నిలిపినందుకు మనం పండితులను అభినందించాలి. వేదాన్ని క్షుణ్ణంగా అర్థం చేసుకొని సామాన్యప్రజలకు అర్థమయ్యేలా వివరించాలి. శాస్త్రాలు, చరిత్రలు తెలుగులోకి తర్జుమాచేసి అందరికీ అందుబాటులో ఉంచేలామాడాలి. ప్రాచీన సాంస్కృతిని, విజ్ఞానాన్ని పునరుద్ధరించడానికి ఒక సంస్కృతి విశ్వవిద్యాలయం అవసరం. ఆయుర్వేదం విషయమై మన ప్రాచీనులు మిక్కిలి కృషిచేశారు. ఆ ఆయుర్వేదాన్ని మనం ముద్ధరించాలి. ఇప్పుడు మనకు నైతిక-ఆధ్యాత్మిక విప్లవం అవసరం. ఆంగ్లేయుల పరిపాలనలో ఆంధ్రదేశం విచ్ఛిన్నమయిపోయింది. మన ఆంధ్రసోదరులం ఒకలోకరం విడిపోయాం. మరల స్వాతంత్ర్య సముపార్జనానంతరం ఐక్యం అయ్యాం. విశాలాంధ్రమహాసభ స్థాపించి నడిపే టప్పుడు ఆంధ్రనాయకులు కొందరు వ్యతిరేకించారు. చెంగుళీరు భారతకాంగ్రెసు సభలలో భాషాప్రయుక్త రాష్ట్రాలు కావాలనికోరారు. హైదరాబాదు ఆంధ్రులు ఏకీకరణం కావాలని ఉద్వేగంతో చెప్పిన వప్పుడు శ్రీ నెహ్రూ శ్రీ కాళేశ్వరరావు ఉపన్యాసం పిచ్చివాని ఉపన్యాసం అని అవహేళనకూడా చేసినారు. ఆంధ్రప్రదేశ్ లో తెలుగు విజ్ఞాన, చరిత్ర పరిషత్తు నొకదానిని నేర్పాటు చేశాను. దానికి నేను అధ్యక్షుణ్ణి. గాంధీజీ పుస్తకాలను తెలుగులోకి అనువదించడానికి పండితులతో ఒక సంఘాన్ని ఏర్పాటు చేశాను. నామిగిలిన జీవితకాలం తెలుగు భాషాసేవకే వినియోగిస్తాను."

శ్రీ బన్నేటి సత్యనారాయణ వందన సమర్పణచేశారు. శ్రీ క్రొవ్విడి లింగరాజు సభికులు నిర్వహించిన శ్రీ బన్నేటి వారికి వందనా లర్పించారు.

ఈ మహాసభల సందర్భము తా మందరినీ పిలిచి గౌరవించినందుకు సభికులు వి చ్చేసిన పెద్దలతరపున శ్రీ అరవముదయ్యంగార్ నిర్వాహకులకు కృతజ్ఞత తెలియపరచారు. (స్వ. వి.)

రిటైరైనవారికి తిరిగి ఉద్యోగాలు

జరిగిన రెండుసంవత్సరాలలో 6753 మందికి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21 : 1957-58 లోను, 1958-59 లోను 1958 జూలై 31 వరకు మొత్తం 6753 మంది రిటైరు అయిన ఆఫీసర్లకు కేంద్ర ప్రభుత్వం తిరిగి వుద్యోగాలు చూపించింది.

నిపుణులు సాంకేతికులు అయిన ఉద్యోగులను 55 ఏళ్ళకు పైబడిన తర్వాతకూడా అనేకమందిని ఉంచుకోవడం జరుగుతుంది. కాని పరిపాలనా సంబంధమైన ఉద్యోగుల విషయం అలాకాదు. కొన్ని ప్రత్యేక సందర్భాలలో మాత్రమే రిటైరుఅయిన ఉద్యోగులను 8 ఏళ్ళకుమించి ఉంచుకోవడం జరుగుతుంది.

రిటైరుఅయిన ఉద్యోగులను తిరిగి తెచ్చుకోవడం అనేది ఆనుభవజ్ఞులైన ఆఫీసర్లు లేనప్పుడు లేదా రిటైరుఅయే ఉద్యోగి విశేషప్రతిభావంతుడైనప్పుడు జరుగుతుంది.

రిటైరు అయే ఉద్యోగిని ఏ శ్రేణిలో పనిచేస్తున్నాడో ఆ శ్రేణిలో నే ఉంచుకోదలచినట్లయితే అతనిఉద్యోగ కాలపరిమితిని పొడిగించడం అవుతుంది. మరో శ్రేణిలో చేర్చవలసి వుంటే దాని ని పునరుద్యోగ కల్పనక్రింద పరిగణిస్తారు.

ఎగువమతి సరుకుల రైలురవాణా రేట్లు

పరిశీలక సంఘం ఆలోచనలు

న్యూఢిల్లీ, ఏప్రిలు 20 : ఎగుమతి చేయబడే సరుకు రవాణారేట్లను తగ్గించే విషయమై పరిశీలించడానికి వివిధ మంత్రిత్వశాఖల సీనియరు ఉద్యోగులతో ఒక స్థాయీసంఘం ఏర్పాటు చేయబడింది. ఈ సంఘంలో సభ్యులు వీరు: రైల్వేబోర్డు వాణిజ్యశాఖ అదనపు సభ్యుడు శ్రీ ఎస్. ఆర్. కల్యాణరామన్; రైల్వేబోర్డు ఆర్థికశాఖ డైరెక్టరు శ్రీ సి. టి. వేణుగోపాల్, ప్లానింగు కమిషను ఉప కార్యదర్శి శ్రీ ఆర్. వెంకటేశ్వరన్, ఆర్థికమంత్రిత్వశాఖ ఉపకార్యదర్శి శ్రీ ఇ. కోలెట్.

రైల్వేశాఖ ఉపమంత్రి శ్రీ ఎస్.వి. రామస్వామి, లోక్‌సభలో ఈవేళ శ్రీ టి. బి. విఠల్‌రావ్ ప్రశ్నకు లిఖితంగా జవాబిస్తూ ఈ సంగతి వెల్లడించారు.

ఇంతవరకు ఈ సంఘం ఒక పర్యాయం సమావేశం అయిందనీ, ఎగుమతిచేసే సరుకుల రవాణారేట్లను తగ్గించడం విషయమై అందిన విజ్ఞప్తులను స్థూలంగా పరిశీలించడం అయిందనీ ఉపమంత్రి వివరించారు.

ఇటువంటి విజ్ఞప్తులను పరిశీలించడం విషయంలో అనుసరించవలసిన విధానాన్ని నిర్ణయించారు. ప్రతి విజ్ఞప్తి విషయంలోను సేకరించవలసిన అదనపు సమాచారాన్ని గురించికూడా చర్చించారు అని ఆయన చెప్పారు.

ఖమ్మం వర్తకసంఘం ఔదార్యం

రాజకీయ సభలలో భోజన వసతి సౌకర్యాల ఏర్పాటు

ఖమ్మంమెట్టు, ఏప్రిల్ 21 :ప్రజా రాజకీయ మహాసభల సందర్భంగా ఇక్కడికి రానున్న ప్రతినిధులూ, ప్రత్యేకాహ్వానితులూ, ముఖ్య అతిథులూ అందరికీ పరిశుభ్రమైన భోజన వసతులను యేర్పాటు చేసిపెట్టే బాధ్యతను స్థానికవర్తకసంఘంస్వీకరించింది. రెండు వేల మందికి పైగా ప్రతినిధులకూ, సేవాదళ సభ్యులకూ రెండురోజులూ, ప్రతిపూటా భోజన వసతిని కల్పించే యేర్పాట్లకూ, అంతా పదివేల రూపాయల వ్యయం భరించడానికీ, వసతి యేర్పాట్లు వర్తక సంఘభవనం ఆవరణలోనే జరిపించడానికీ అంగీకరించారు.

స్థానిక వర్తకసంఘం అధ్యక్షులు శ్రీ సుగ్గల అక్షయలింగంగారు ప్రత్యేంత శ్రద్ధాసక్తులతో, కార్యకర్తలను సమీకరించుకుని అహర్నిశలూ యీ యేర్పాట్లలో కృషిచేస్తున్నారు.

"కాంగ్రెసు రాజకీయ మహాసభల సందర్భంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఇక్కడికి విచ్చేసేప్పుడు, ఈనెల 26 తేదీ ఉదయం, స్థానిక ఆంధ్ర బాలికోన్నతపాఠశాలా నూతన భవనాలకు ప్రారంభోత్సవం జరుపుతారు. ఇందుకు, పాఠశాల పాలకసంఘం తగిన యేర్పాట్లు చేస్తోంది. (స్వ. వి)

ఇందిరాగాంధి ఘనస్వాగతానికి హైదరాబాదులో సన్నాహం

హైదరాబాదు, ఏప్రిల్ 22:— కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధి 26 వ తేదీన బొంబాయి నుండి విమానంలో హైదరాబాదు వస్తున్నారు. ఇక్కడనుండి రాజకీయ మహాసభలను ప్రారంభించటానికి ఖమ్మం వెడతారు.

బీగంపేట విమానాశ్రయం వద్ద ఆమెకు ఘనస్వాగతంఇవ్వటానికి జంటనగరాల కాంగ్రెసు సంఘాలు సన్నాహాలు చేస్తున్నాగు. కాంగ్రెసు అధ్యక్షురాలికి స్వాగతం చెప్పేందుకు ముఖ్యమంత్రి ఖమ్మంనుండి 25 ఉదయం నగరానికి తిరిగి వస్తారు.

శ్రీమతి గాంధీ 26 తేదీ సాయంత్రం 5 గంటలకు ఖమ్మం చేరుకుంటారు. రాజకీయ సభలను ప్రారంభించిన తరువాత మహిళల సభలో ప్రసంగించి శ్రీమతి ఇందిరాగాంధి దోర్నకల్ వెళ్ళి అక్కడనుండి మద్రాసుకు రైలు ఎక్కుతారు.

అఖిలభారత కాంగ్రెసు కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ఇవ్వాళే ఇక్కడికి వచ్చారు. రాజకీయ మహాసభలకు అధ్యక్షతవహించే నిమిత్తం ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు నిన్నటికిలిసి 24 తేదీ సాయంత్రం బయలుదేరి ఖమ్మం వెడతారు.

మద్రాసు రాష్ట్రంలో పిడానులు

ఉదకమండలం ఏప్రిల్ 21 :— మద్రాసు రాష్ట్రంలోని కోర్టులు 1957 లో 178, 1958 లో 154 పిడానులు మంజూరు చేశాయని అంతరంగిక శాఖామంత్రి శ్రీ యం. భక్తవత్సలం శాసనసభలో ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తూ చెప్పారు. మూడింట రెండువంతుల విడాకులకు వ్యభిచారమే కారణం అని అన్నారు.

ఖమ్మంజిల్లాలో 62 గ్రామ పంచాయతీలు కాంగ్రెసు అధీనం

ఖమ్మంమెట్టు, ఏప్రిల్ 21: మొన్న ప్రకటించిన 45 గ్రామ పంచాయతీ సంఘాలే కాక, ఖమ్మంజిల్లాలో మరో 17 గ్రామ పంచాయతీ సంఘాలను ఏకగ్రీవంగా కాంగ్రెస్ గెల్చుకున్నదని జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నిన్న ప్రకటించింది. అంటే యీ జిల్లాలో యిప్పటివరకూ పోటీలేకుండా మొత్తం 62 గ్రామ పంచాయతీలు కాంగ్రెస్ అన్వర్యంలోకి వచ్చినవన్నమాట. 24 తేదీన మళ్ళీ ఒక జట్టు గ్రామాలకి అభ్యర్థిపత్రాలు దాఖలు కావలసి వున్నవి. అందులో కూడా యేకగ్రీవంగా మరికొన్ని పంచాయతీలు కాంగ్రెస్ స్వాధీనం అయే అవకాశాలున్నవని జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వెంగళరావు చెప్పారు. ఈ దిగువ పంచాయతీలు ఇప్పుడు కాంగ్రెసుకు స్వాధీనమైనవని ప్రకటించారు:

ఖమ్మం తాలూకా:—పమ్మి, వనంవారి కృష్ణాపురం, యడవల్లి, లేళ్ళచెరువు.

మధిర తాలూకా:—శిఖుపేడు, ఇనగాల.

బూర్గంపాడు తాలూకా:—సింగారెడ్డిపల్లి, దుగ్గినేపల్లి, యిరువండి, మోరంపల్లి, బింజరం.

పాలవంచ తాలూకా:— తిమ్మంపేట, పూసుగూడెం, ఉగళ్ళ, మరికొన్ని గ్రామాలు. (స్వ. వి.)

చిత్తూరు, ఏప్రిల్ 19. చిత్తూరు జిల్లా జనసంఘం అధ్యక్షుడు శ్రీ డి. కృష్ణమూర్తి అధ్యక్షతన మున్న జరిగిన బహిరంగసభలో శ్రీయుతులు జగన్నాథరావు జనసంఘం సిద్ధాంతాలను వివరించారు

రాఘవాపురంలో సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం

ముఖ్యమంత్రిచే శంకుస్థాపన

నందిగామ, ఏప్రిల్ 20: దాదాపు పదకొండువందల ఎకరాల మెట్టభూమిని మాగాణిగా మార్చి సుమారు పదివేల బస్తాల ధాన్యం పండించడానికి వినియోగపడే సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం సొంత ఖర్చుతో అమలు జరుపుకోడానికి రైతులు సంకల్పించారు కనుక ప్రభుత్వంకూడా తప్పకుండా తగుసహాయం చేస్తుందని నందిగామ తాలూకా రాఘవాపురంలో సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి శంకుస్థాపన చేస్తూ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఈనెల 18 న అన్నారు.

నందిగామ ఆర్. సి. యమ్. స్కూలుపద్ద ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డికి జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ బండి తిరుపతయ్య, నందిగామ తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కొటారు వెంకటేశ్వర్లు, కార్యదర్శి శ్రీ సాతులూరి రాఘవయ్య స్వాగతం చెప్పారు. శంకుస్థాపన అయినతరువాత మట్టిగోడ్డుకు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు. ఈ రోడ్డును గ్రామస్థులు శ్రమదానంగా నిర్మించారు. కమ్మవారిపాలెంలో సభ జరిగింది. తిరుపతి వెంకటేశ్వర భక్తసమాజం భరతనాట్యం చేశారు. సభకు శ్రీ మాగంటి సీతారామదాసు అధ్యక్షత వహించారు. ఆహ్వాన సంఘం తరఫున ఈ కార్యక్రమమంతా కాసనసభ్యుడు శ్రీ మాగంటి రామయ్య ఏర్పాటు చేశారు. నందిగామ తాలూకా కాంగ్రెసు, నీటిపారుదల సౌకర్యాల సంఘం, కమ్మవారిపాలెం యువజన కాంగ్రెసు తరఫున ముఖ్యమంత్రికి స్వాగతపత్రాలు సమర్పించారు.

పంటలు ఎక్కువ పండించాలని రైతులు సొంతఖర్చుతో ప్రారంభించిన ఈ పథకానికి ప్రభుత్వం సహాయపడుతుందని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి వివరించారు. మునియేటినీటిని వినియోగించుకోడానికి ప్రభుత్వం అనుమతిస్తుందనీ, యేరుమీదుగా విద్యుచ్ఛక్తిని సప్లయి చేయిస్తుందనీ ముఖ్యమంత్రి అన్నారు. ఇతర రాజకీయపక్షాలు చేసే అనవసరప్రచారం నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి ప్రసంగం తరువాత వైజ్ఞానిక ప్రదర్శనలు జరిగినవి.

కూచబీహార్‌గ్రామంపై పాకిస్తానీల దాడి

భారత ప్రభుత్వం నిరసన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22: ఏప్రిల్ 10 వ తారీకున సాయుధులైన 250 మంది పాకిస్థానీల ముఠా, కూచ్ బీహార్ లోని ఒక గ్రామంపై దాడి జరుపటాన్ని గురించి భారత ప్రభుత్వం, పాకిస్థాన్ ప్రభుత్వానికి నిరసన తెలియజేసిందని విదేశాంగ వ్యవహారాలశాఖ ఉపమంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ నేడు లోక్ సభలో చెప్పారు.

ఈ దాడి మూలంగా సంభవించిన జననష్టానికి, ఆస్తి నష్టానికి, నష్ట పరిహారాన్ని అడిగే హక్కును భారతదేశం అట్టే పెట్టుకొన్నదనీ, యీ నష్టాన్ని గురించిన వివరాలు యింకా అందలేనీ, వీరు తెలియజేశారు.

మంత్రులు, ఉద్యోగుల రష్యా ప్రయాణం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21 : ఉక్కు ఉత్పత్తిశాఖ మంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ పరిశ్రమల మంత్రి శ్రీ మనుభాయ్‌షా, గనులు, ఇంధనాలశాఖ కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. భీరా, పరిశ్రమలశాఖ కార్యదర్శి శ్రీ ఎల్. కె. ఝా, ప్రభృతులు మే 14 తేదీన బయలుదేరి మాస్కో వెడుతున్నారు ఉక్కు ఉత్పత్తిశాఖ డిప్యూటీ కార్యదర్శి శ్రీ రఘుపతి కూడా వీరితో వెళ్ళి వచ్చును. వీరు ఆదేశంలో ఒక పక్షం రోజులు వుంటారు.

శ్రీ హెచ్. డి. సింగ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21. ప్రస్తుతం రైల్వే బోర్డులో డైరెక్టరుగా పనిచేసున్న శ్రీ హెచ్. డి. సింగ్ ను తూర్పు రైల్వేలో కొత్త సీనియర్ డెప్యూటీ జనరల్ మేనేజరుగా నియమించారు.

ఇంతవరకూ ఆస్థానంలోపనిచేస్తున్న శ్రీ ఎమ్. బి. రావును బరోడాలో రైల్వేసిబ్బంది కళాశాల ప్రిన్సిపాలుగా నియమించారు.

ప్రసుతం ఈశాన్య రైల్వేలో డెప్యూటీ చీఫ్ ఆపరేటింగు సూపరింటెండుగా పనిచేసున్న శ్రీ ఎ. కె. గుప్తాను ఈశాన్య సరిహద్దు రైల్వేలో డెప్యూటీ జనరల్ మేనేజరుగా నియమించారు.

పజ్ యాత్రికులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22. భారతదేశం నుంచి యింతవరకు 4700 మంది పైచిలుకు హజ్ యాత్రకు వెళ్ళారని నేడిక్కడ ఒక ప్రకటన జరిగింది.

సభలు-సమావేశాలు

పల్నాడు తాలూకా ఆయుర్వేద వైద్యుల ద్వితీయ మహాసభలు ఈనెల 26, 27 తేదీలలో మాచర్లలో జరుగుతవి.

కృష్ణాజిల్లా యువజనోత్సవాలు మే 3, 4, 5, 6 తేదీలలో గుడివాడలో జరుగుతవి.

సిర్పూరు మిల్లులో తగాదా

50 మంది కార్మికుల నిరాహారదీక్ష

హైదరాబాదు, ఏప్రిల్ 22: సిర్పూరు కాగితం మిల్లులు పిరికిల్కు ఫాక్టరీ పనివారల సంఘానికి చెందిన దాదాపు 50 మంది కార్మికులు నిన్న యజమానుల మొండితనానికి ఆక్షేపణ సూచకంగా నిరాహారదీక్ష పూనినట్లు జాతీయ కార్మిక కాంగ్రెసు వర్గాల ద్వారా తెలుస్తోంది.

సాయంత్రం 6 గంటలకు తరువాత కార్మికులు పై రెండుఫ్యాక్టరీల ప్రధాన ద్వారాలకు ఎదురుగా ప్రత్యేకంగా నిర్మించిన పందిళ్ళలో నిరాహారదీక్ష పూనారు. ఈ దీక్షలో పాల్గొనేవారిని సిర్పూరు, కాగజ్ నగర్ వీధులలో ఊరేగించారు. తరువాత యూనియన్ కార్యాలయంలో సభకూడా జరిగింది.

హైదరాబాదులో రాష్ట్ర సంఘం అధ్యక్షుడు శ్రీ జి. సంజీవరెడ్డి, సర్వశ్రీ యం. ఎ. రషీద్, ఎస్. యం. రాము స్వామి, జి. సుందరంకూడా నిరాహారదీక్ష వహించారు.

రాష్ట్రంలో ఆరోగ్యపరిస్థితి

హైదరాబాదు, ఏప్రిల్ 22: మార్చి 21 తో అంతమైన వారంలో ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లాలో మొత్తం 16 మందికి కలరాతగిలి 15 గురు మరణించారు. అదే కాలంలో 206 మందికి మసూచిసోకి 89 మంది చనిపోయారు.

ఈ ప్రకటనలో వున్న విషయాలను విమర్శిస్తూ, అందులో యథార్థ విషయాలు చాలా భాగం తారుమారైపోయి వున్నాయి" అన్నారు. మొత్తంమీద ఆ ప్రకటనఅంతా కల్పిత కథలాగా వున్నదన్నారు.

పెకింగ్ లో ఒకవిందులో మాట్లాడుతూ ఆయన ఇట్లా అన్నారు. "దలైలామా పేరుతో జారీచేయబడిన ప్రకటనలో అసలు సంగతులు తల్లక్రిందులుచేయబడ్డాయి, ఆయన వింటవున్న అభివృద్ధి నిరోధకుల ఒత్తిడితో ఆయన ఆ ప్రకటన చేశాడుగాని, స్వంతి ఇష్టం ప్రకారం చేసివున్నట్లు లేదు. ఇందుకు నేను, టిబెట్టు ప్రజలుగూడా చాలా కోపగించుకుంటున్నాము."

టిబెట్టు అనుస్థాన సంఘంలో సభ్యుడైన శ్రీ వాంగ్‌వాంగ్ జీక్కీగూడా దలైలామా పేరుతో వెలువడిన ప్రకటనను ఖండించారు. దేశద్రోహులు దలైలామా తలనుపంచి ఈ ప్రకటనను జారీచేశారు అన్నారు.

"ఆ ప్రకటనలో ఒక్క నిజంలేదు. నేను దాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను" అన్నారు.

ఈ ప్రకటనలో వున్న విషయాలను విమర్శిస్తూ, అందులో యథార్థ విషయాలు చాలా భాగం తారుమారైపోయి వున్నాయి" అన్నారు. మొత్తంమీద ఆ ప్రకటనఅంతా కల్పిత కథలాగా వున్నదన్నారు.

పెకింగ్ లో ఒకవిందులో మాట్లాడుతూ ఆయన ఇట్లా అన్నారు. "దలైలామా పేరుతో జారీచేయబడిన ప్రకటనలోఅసలు సంగతులు తల్లక్రిందులుచేయబడ్డాయి, ఆయన వింటవున్న అభివృద్ధి నిరోధకుల ఒత్తిడితో ఆయన ఆ ప్రకటన చేశాడుగాని, స్వంతి ఇష్టం ప్రకారం చేసివున్నట్లు లేదు. ఇందుకు నేను, టిబెట్టు ప్రజలుగూడా చాలా కోపగించుకుంటున్నాము."

టిబెట్టు అనుస్థాన సంఘంలో సభ్యుడైన శ్రీ వాంగ్‌వాంగ్ జీక్కీగూడా దలైలామా పేరుతో వెలువడిన ప్రకటనను ఖండించారు. దేశద్రోహులు దలైలామా తలనుపంచి ఈ ప్రకటనను జారీచేశారు అన్నారు.

"ఆ ప్రకటనలో ఒక్క నిజంలేదు. నేను దాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను" అన్నారు.

దలైలామా ప్రకటన

చైనా వార్తాసంస్థ విమర్శ

హాంకాంగ్, ఏప్రిల్ 21: తైపూర్ నుంచి దలైలామాజారీచేసిన ప్రకటనను ఖండిస్తూ సిన్‌హువా వార్తాసంస్థ నేడు ఒక వ్యాఖ్యాన్ని జారీచేసింది. అందులో ఈ ప్రకటనమూర్చి అపస్వమైందని, కుతర్కంతో, అబద్ధాలతో దోపాలతో కూడివున్నదని విమర్శ వుంది.

ఈప్రకటనను తైపూర్ లో భారతదేశం రాజకీయోద్యోగి ద్వారా పత్రికలకు జారీ అయిందని, అందులో మొదట్లోనే టిబెట్ స్వాతంత్ర్యాన్ని గురించి మద్దతుప్రకటన వున్నదని ఈ విమర్శ సాగింది.

ఈ విమర్శతోపాటు, చైనా వార్తాసంస్థ దలైలామా ప్రకటన ఇంగ్లీషు పాఠాన్నిగూడా పెకింగులో విడుదల చేసింది. దీన్ని గూర్చినవిమర్శ ఇందులో ఇట్లా సాగింది: ఈ ప్రకటనలో టిబెటు స్వాతంత్ర్యం అంటూ ఏవో కొన్ని మాటలు వున్నందువల్ల దీన్ని రచించిన అతను సామ్రాజ్యవాదుల భాగీలోనే ఆలోచిస్తున్నట్లు స్పష్టమౌతోంది. వర్తమాన చరిత్రలో టిబెట్టు స్వాతంత్ర్యం అనే మాటను బ్రిటిషు సామ్రాజ్యవాదులు సృష్టించారు. చైనా మీద, టిబెట్టుమీద దురాక్రమణలు సాగించడంకోసం, ఈ మాట, వారి చేత సృష్టింపబడింది.

"1951 చైనా-టిబెట్టు ఒప్పందంలో టిబెట్టు చైనాలో ఒకభాగం అని స్పష్టంగా పుట్టాటించబడివుంది. ఇప్పుడు దలైలామా చేసిన ప్రకటనలో యీ విషయాన్ని గూర్చి ఒక్కమాటలేదు.

"పూర్వం టిబెట్టులో అధికారంలో వున్న స్థానిక ప్రభుత్వం 1951 ఒప్పందాన్ని భంగంచెయ్యడానికి నానాయత్నాలు పడింది. ఖంబా తిరుగుబాటును నడిపించింది. ఆతర్వాతి 1959 మార్చి 10 తేదీనాడు బహిరంగంగా సాయుధమైన తిరుగుబాటును లేవదీసింది.

'దలైలామా ప్రకటన మొత్తంమీద ఎక్కడాగూడా చైనా ప్రభుత్వం ఫలానావిధంగా ఆఒప్పందాన్ని భంగపరిచింది అనిచెప్పినచోటులేదు. ఒక్కటుదాహరణలేదు.

"పూర్వం నికాంగ్ రాష్ట్రం అనే పేరుతోవున్న ప్రాంతంలో తిరుగుబాటు జరిగితే, దాన్ని చైనా చంద్రప్రజాప్రభుత్వం అణచివేసిందని మాత్రం ఒక్కసంగతి ఇందులో వుంది. ఇంతకీ నికాంగు అన్నది టిబెట్టులో భాగంకాదు.

"ఖంబా తిరుగుబాటు నికాంగ్‌లో చాలాకాలం జరుగుతుందనీ టిబెట్టుఅభివృద్ధి నిరోధకులు అనుకున్నారు. కాని చైనాప్రభుత్వం నిమిషాలమీద దాన్ని అణచివేసింది. యీసందర్భంలో జరిగిన యుద్ధాలలో కొంతమంది జనం చచ్చారు. కొన్ని భవనాలు దెబ్బతిన్నాయి. పోరాటం అంటూ రాగానే ఏదీ జరక్కుండా వుండదు. ఇందుకు ఆ తిరుగుబాటును చేసినవాళ్ళు, ఆ తిరుగుబాటును నడిపించినవాళ్ళు బాధ్యత వహించవలసి వుంటుంది.

ఈ ఒక్క విషయం మినహాయిస్తే, ఇందులో లామాలను చంపడం, విహారాలను కూల్చడం, ఏమీ జరగలేదు. దలైలామా ప్రకటనలో ఈవిషయాన్ని గూర్చి వున్న సంగతులన్నీ అబద్ధాలు.

పంచన్ లామా ఖండన

పంచన్‌లామా గూడా దలైలామా

మన దేశంపైకి వచ్చినపాక్‌విమానం

రక్షణమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21: పాకిస్థాన్ విమానం ఒకటి, నిన్న భారత భూభాగంలోని హిస్సార్ జిల్లాలోకి దాదాపు 85 మైళ్ళు తొచ్చుకొని వచ్చిందని రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడు లోక్ సభలో చెప్పారు. భారత కాన్‌కెర్రా విమానాన్ని పాకిస్థాన్ పడగొట్టినప్పటికీ, మూడా భారతదేశం, యీ పాకిస్థాన్ విమానంపై ఏ విధమైన దౌర్జన్య చర్యకూడానీ, దిగలేదని వివరించారు.

ఏకాంట్లు కావలెను · కాశ్మీర్ ఎంబాయిడరీ అంగవస్త్రములు విక్రయించుటకు కావలెను. కాంపిల్సు నిబంధనలు ఉచితం "Western Textiles, Ludhiana (100)"

కావలెను

S.S.L.C. పాస్ (లేక) ఫెయిల్ విద్యార్థి, విద్యార్థినులకు, టెలిగ్రఫిస్టులగను, సిగ్నలర్స్‌గను, అసిస్టెంటు సేవనమాష్టర్లగను, వైర్‌లెస్ ఆపరేటర్లుగను, టెలిఫోన్ ఆపరేటర్లుగను, పని చేయుటకు శిక్షణ ఇవ్వబడును. మెరిట్ స్కాలర్‌షిప్స్ గలవు. ప్రాస్పెక్టస్‌కు 25 న. పై. పంపవలయును.

Principal, A.T.&W.T.College, H.O. Pothuryarithota, Guntur (or) A. T & W. T. College, B. O. Nazerpet, Tenali.

AIC 208 TB

మాజ్జ దీపములు

ఎక్కువ కాలము ప్రకాశవంతముగా వెలుగును

అసోసియేటెడ్ ఎలెక్ట్రికల్ ఇండస్ట్రీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్

హెడ్ ఆఫీసు: క్రాస్ హౌస్, 6, మిషన్ రో, కలకత్తా

బ్రాంచీలు

బొంబాయి, న్యూఢిల్లీ, మద్రాసు, బెంగుళూరు, కోయంబత్తూరు, వాగవాడి

డీలర్లు:

శంకర్ ఎలెక్ట్రికల్ స్టోర్స్ పేమ్సు పేటి, సికిందరాబాదు.

రఘునాథ ట్రేడింగ్ కార్పొరేషన్, మెయిన్ రోడ్, గుంటూరు.

గాంధీ మిల్ స్టోర్స్, విశాఖపట్నం.

ఆమె మధుర స్మృతి మనసులో మెదులుతూనే ఉంటుంది

ఆమె మెరుపులా కనపడి మాయమయింది. కాని ఆ క్షణములోనే నవనవలాడే పుష్పమువలె మన్న ఆమె ముఖవర్చస్సు. లావణ్యము మిమ్మల్ని చకితులను చేసి మీ దృష్టి పంక్తుల మీద ముద్ర వదలాయి.

ఆమె లావణ్యమును తాజాగా ఉంచుకొనుటలోని రహస్యము ఆమె రోజూ హమాం వణ్ణాడడమే. హమాం సబ్బులో పూర్తిగా శుద్ధపరచే మీగడవంటి నురుగు, ప్రత్యేకముగా మృదుత్వమునిచ్చే ద్రవ్యము మరియు పూలు నువ్వుల చేర్పులదేనని. అందువలన ఆమె ముఖవర్చస్సు సూర్యపురమువలా ఉండుటలో ఆశ్చర్యమేముంది?

హమాం

టాయిలెట్ సబ్బు

ప్రత్యేకమైన మృదుకారి

ద్రవ్యము చేర్పబడినది

HAMAM

TATA PRODUCT

ది టాటా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్

జ్వరమును తగ్గించి, మిమ్ములను యుద్ధాస్తితికి దెచ్చును

మలేరియా మిక్స్చర్ వేగముగా పర్యవసరిపి, మలేరియాగాని, ఇన్‌ఫ్లూయంజా లేక సామాన్య జ్వరిల్వారమైనను తివారియును.

కొబ్బరి, జలుబు లేక గొంతువాపు వాపువల్ల మీరు అస్వస్థతగా నున్నప్పుడు, వ్యాధిని కనిపెట్టి పరకూ చేయుండక, మలేరియా మిక్స్చర్‌ను సేవించి, వ్యాధి మరిది ఎక్కువపాలుగానుండా జాగ్రత్తపడండి.

జండూ మలేరియా మిక్స్చర్

జండూ ఫార్మసుటికల్ వర్క్స్ లిమిటెడ్

గోకలె రోడ్ నార్త్, బొంబాయి-28

Graphic 5.19

గ్రామాల్లో కుటుంబ నియంత్రణ

ఆంధ్రప్రదేశ్ ముందంజ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21 : ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో గ్రామప్రాంతాలలో కుటుంబ నియంత్రణ చికిత్సాలల స్థాపనకు నిర్ణయించిన లక్ష్యాలను ఆంధ్రప్రదేశ్, అస్సాం, బొంబాయి, మధ్యప్రదేశ్, మద్రాసు, ఒరిస్సా రాష్ట్రాలు అధిగమించాయి. కేరళరాష్ట్రం లక్ష్యాన్ని సాధించింది.

ఈ వారి రాష్ట్రసభలో శ్రీరామ్ సహాయ్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా కేంద్ర ఆరోగ్య మంత్రి డి. పి. కర్మార్కర్ పై విషయం తెలియజేశారు.

తక్కిన రాష్ట్రాలలో గ్రామచికిత్సాలల స్థాపన

గంటల పంచాంగం

విశ్వావసు సం॥ చైత్ర బు॥ ప్రథమ 1959 సం॥ ఏప్రిల్ 24 శుక్రవారం శు॥ ప్రథమ 6-58 ద్వితీయ తా 8-14 విశాఖ తా1-7 వర్జ్యం8-58ల 10-22కు వర్జ్యం తా 4-39 ల.

బు॥ తృతీయ ఏప్రిల్ 25 శనివారం శు॥ తృతీయ 28-48 అనూ 22-32 వే వర్జ్యం 6-4 కు. వర్జ్యం తా8-25ల 4-51 కు.

ఆంధ్రపత్రిక

ఒకరు లేయని యొకరింపంబు
పరపరక యుత్రియము తన మనంబుక నగు శా
స్త్రంబు పని పేరుపుని
పరాయణము పరమదరు పరమం శెల్లన్
(మహాభారతము)

విశ్వావసు సం॥ చైత్ర బు॥ ప్రథమ

శుక్రవారం

రహదార్లు

పెద్ద రహదారులు, చిన్న రస్తాలు దేశ ఐశ్వర్యాన్ని, ప్రజల నాగరికతను సూచించే మాట వాస్తవం. ఇవి ఎంత ఎక్కువగావుంటే అంత విరివిగా సరుకు రవాణా చేసుకోడానికి, వ్యాపారం అభివృద్ధి కావడానికి వీలవుతుంది. ఉత్తరాన చాందా మొదలు దక్షిణాన చిత్తూరు వరకు, పశ్చిమాన బీదర్ మొదలు తూర్పున బంగాళాఖాతంవరకు విస్తరించిన విశాలమైన మన రాష్ట్రంలో అన్ని రకాల రస్తాలు కలిసి 19 వేల మైళ్లు మాత్రమే వున్నవి. ప్రతి చదరపు మైలు విస్తీర్ణానికి రాష్ట్రంలో కనీసం ఐదువందల గజాల నిడివిగల రోడ్లుకూడా లేవు; మన రాష్ట్రంకంటే చిన్నదైన మద్రాసులో దాదాపు వెయ్యిగజాలవరకు వున్నవి. దాని ఉనికినిబట్టి మన రాష్ట్రం కుండా జాతీయ రహదార్లు కొన్ని పోతున్నమాట నిజమే. ప్రధానమైన నదులమీద వంతెనలు లేనికారణంగా ఇటీవలి వరకూ వీటిని అంతర్రాష్ట్రీయ వ్యాపారానికిగాని, రాష్ట్రంలోనే ప్రయాణాలకుగాని వినియోగించుకోవడం అసాధ్యంగా వుండేది. ఈ అటంకాలు చాలా వరకు ఇప్పుడిప్పుడే తొలగిపోతున్నవి. విజయవాడ వద్ద, వజీరాబాద్ వద్ద కృష్ణానదిపై నిర్మించిన భారీ వంతెనల వల్ల వ్యాపార, ప్రయాణ సౌకర్యాలు ఎక్కువైనవి. ఇదేనదిపై ఈ మాసారంభంలో రంగాపూర్ వద్ద శంకుస్థాపనోత్సవం జరిపిన కొత్త వంతెన కూడా పూర్తి అయిననాడు తెలంగాణా, రాయలసీమ జిల్లాలు మరింత సన్నిహిత మవుతవి. శంకుస్థాపన సందర్భంలో రహదార్ల ప్రధాన ఇంజనీరు శ్రీ దురానీ చెప్పినట్లు ఈ వంతెనల ఫలితంగా ఇకమీద ఆంధ్ర రాజధానితో తెలుగుజిల్లాల వ్యాపారం బాగా పెంపొందే సావకాశం ఏర్పడింది.

ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రహదార్ల ప్రాధాన్యం విశేషమైనది. అధికవ్యయ ప్రయాసల కారణంగా రైలు మార్గాల అభివృద్ధి ఏ దేశంలో నైనా పెంపొందిగానే సాగుతుంటుంది. రైలుమార్గాలుఅభివృద్ధిచెందినా రహదార్ల ప్రాముఖ్యం రహదార్లదే. అందుచేత వీటి అభివృద్ధికి పంచవర్ష ప్రణాళికలలో ప్రభుత్వం ప్రత్యేకస్థానం ఇచ్చి వ్యవహరిస్తున్నది.

వ్యవసాయ ఫలసాయాల క్రయ విక్రయాలు ఎక్కువగా జరిగే గ్రామీణ ప్రాంతాన్ని సమీప పట్టణాలతో కలిపేరోడ్డు లేనిదన్ని వీర్పడడం అవసరం. సమాజవికాశాన, జాతీయాభివృద్ధి కేంద్రాలద్వారా జరిగే స్వయంకృషి ఫలితంగా ఈ విధమైన రస్తాలు ఈమధ్య కొంతవరకు ఏర్పడుతున్నవి. అయితే ఈ చిన్నరస్తాల పోషణమాత్రం సరిగాలేదు; అందుచేతనే స్థానిక సంస్థల అధ్వర్యానవున్న రస్తాలను క్రమక్రమంగా ప్రభుత్వమే స్వాధీనం చేసుకోవడం జరుగుతున్నది. పెద్ద రహదార్లతో పాటు చిన్నరస్తాల పోషణ, నిర్వహణ బాధ్యతనుకూడ ప్రభుత్వం వహించడమే ఉత్తమం.

రోడ్ల అభివృద్ధితో రోడ్ రవాణాకూడా పెంపొందడం సహజం. రోడ్ రవాణా పునర్వ్యవస్థీకరణ సంఘం మొన్నీ మధ్య కేంద్రప్రభుత్వానికి చేసిన సిఫార్సులు గమనార్హమైనట్టివి. రైల్వే రవాణాతో దీనికి కొంత పోటీఅనివార్యమేఅయినా, అంతమాత్రంచేత రోడ్ రవాణా పెంపుదలనుఅరికట్టడం తగనిపని. రైలురవాణాలో లేనిఅనేక సదుపాయాలు రోడ్డు రవాణాలో వున్నవనే విషయం ఎవరూ కాదనలేరు. రోడ్ రవాణా వల్ల సరుకు నిరాలస్యంగా, ఎక్కువ భద్రంగా మన గుమ్మంలోకి వచ్చి చేరుతుండడం పెద్ద సదుపాయం. రాష్ట్ర ప్రభుత్వం మసానీసంఘ సిఫార్సుల అమలుకు పూనుకుంటుందని ఆశిస్తున్నాము.

మధ్యతరగతి వ్యక్తి

కాపిటలిస్టు, సోషలిస్టు, కమ్యూనిస్టుటెర్రరిస్టుగారాడ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22: మధ్యతరగతి వ్యక్తి కాపిటలిస్టు, సోషలిస్టు, కమ్యూనిస్టు, టెర్రరిస్టుగూడా అని నేడు లోక్‌సభలో అభివర్ణించారు. ఈ అవతారాలన్నీ ఒకమానవలోపలనే పూర్తి అవుతాయి.

శ్రీ ఎస్. ఎం. బెనర్జీ (స్వతంత్ర) పైనాన్స్ బిల్లుపై లోక్‌సభలో జరిగిన చర్చలో మాట్లాడుతూ, మామూలు పన్ను చెల్లించేవారికి సహాయం చేయాలని కోరారు. మధ్యతరగతివ్యక్తి ప్రతి ఒక్కడూ గూడా ప్రతినెలా మొదటి తేదీనుంచి 5-వ తేదీవరకూ కాపిటలిస్టు 5 నుంచి 10-వ తేదీవరకూ సోషలిస్టు, 10 నుంచి 15 ఆచాయలదాకా కమ్యూనిస్టు, ఆతరువాత ఇక టెర్రరిస్టు.

దీనికి ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీమతి తారకేశ్వరీసిన్హా, 'మీగురించే మాట్లాడుతున్నారా?' అని అనేసరికి సభఅంతా ఘొల్లున నవ్వారు.

శ్రీ బెనర్జీ ఏమంధమూలేని సభ్యుడు అని ఉపప్రధాని సమాధానంచెప్పారు.

దీనిపై శ్రీ బెనర్జీ మళ్ళీ యిలా అన్నారు: 'నేను ఎప్పుడూ వామపక్షంలోనే ఉంటుంటాను. ఎందుకంటే ప్రతిపోలీసూ గూడా వామపక్షమే భద్రమైనది కనుక ఎడమవైపుగాపాండి' అని చెపుతుంటాడు!

ఖమ్మం సభలకు ప్రత్యేక బస్సులు

ఖమ్మంమెట్టు, ఏప్రిల్ 21: "ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు రాజకీయ మహాసభల సందర్భంలో ఈనెల 25 26 తేదీలలో, ఖమ్మం పట్టణానికి వచ్చే ప్రతినిధులూ, ప్రేక్షకుల సౌకర్యార్థం జిల్లాలోని అన్ని మార్గాలలోనూ, అదనంగా ప్రత్యేక బస్సులు నడపడానికి రోడ్డు రవాణాసంస్థ నిశ్చయించిందని జిల్లా కాంగ్రెసు కార్యాలయం ద్వారా తెలిసింది.

పశ్చిమ గోదావరిజిల్లానుంచి వచ్చే వారికోసం ఆ జిల్లా పరిధిలోగా ఉన్న అశ్వారావుపేటనుంచి ఇక్కడికి ఇప్పుడు నడుస్తున్న నాలుగు బస్సులు కాక అదనంగా నాలుగు బస్సులు నడుపుతారు. కృష్ణాజిల్లాలో కలిపేందుకు జగ్గయ్యపేటనుంచి కోజా నాలుగు బస్సులు ప్రత్యేకంగా ఇక్కడికి నడుపుతారు. విజయవాడ ప్రాంతంనుండి రైలుద్వారాకూడా యిక్కడికి చేరుకోవచ్చు. ఇప్పుడు నడుస్తున్నవికాక, మధిరనుంచి రెండూ, కొత్తగూడెంనుంచి రెండూ, సూర్యాపేటనుంచి రెండూ, వరంగల్లు-భూపతిపేటలనుంచి నాలుగూ, మహబూబాబాదునుంచి రెండూ, నల్లగొండనుంచి రెండూ, కుంజూర్ నగర్‌నుంచి రెండూ, మటల్ మార్గంలో నాలుగూ ప్రత్యేక బస్సులని నడపడానికి నిశ్చయించారు.

లక్షమందికిపైగా ఇక్కడికి చేరుకోడానికీ, ఇక్కడినుంచి ఆయా ప్రాంతాలకు వెళ్ళడానికీ అదనపు ప్రయాణ సౌకర్యాలు యేర్పాటు చేయడం సాధ్యమైనంతవరకూ జరుగుతుందని రాజకీయ మహాసభ అభ్యర్థనసంఘం అశిస్తోంది.

ప్రాజక్టుల హెడ్‌వర్క్సుపై అజమాయిషీ ఏర్పాట్లు

మే 20న బెంగుళూరులో అంతరరాష్ట్ర సభ: ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాదు, ఏప్రిల్ 23: 1965 తరువాతకూడా ఇంగ్లీషును వుంచటానికి ఆమోదిస్తూ పార్లమెంటు అధికార భాషా సంఘం ప్రకటించిన నివేదికను ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి మెచ్చుకున్నారు.

"ఈనివేదికను నేను పూర్తిగ పఠించలేదు. అయితే 1965 తరువాత ఇంగ్లీషును వుంచాలని అందులోవున్న సూచనను చూచాను ఆ సూచన బాగుంది" అన్నారు.

శ్రీ సంజీవరెడ్డి మేనెల 18, 17 లలో ఉదకమండలంలో జరిగే భాషా అల్పసంఖ్యాకుల సమస్యలను గురించి పరిశీలించటానికి దక్షిణ ప్రాంతీయ మండలి ఉపసంఘ సమావేశంలో పాల్గొనటానికి వెడతారు. మే 20 న బెంగుళూరులో ఆంధ్ర, మద్రాసు, మైసూరు, కేరళ రాష్ట్రాల సమావేశం జరుగుతుంది. ఈ సమావేశంలోగూడా ముఖ్యమంత్రి వాల్గొంటారు. ఇందులో రాష్ట్రాల పునర్విభజనవలన ఏర్పడిన సమస్యా శేషాలను గురించిన్నీ, రాజోలిబండ, తుంగభద్ర ప్రాజెక్టులు గురించిన్నీ చర్చ జరుగవచ్చునని తెలుస్తున్నది.

రాజోలిబండ ప్రాజక్టు

"రాజోలిబండ ప్రాజక్టు, ఇంకా ఇతర ప్రాజెక్టులహెడ్ వర్క్సు గురించి సరియైన అజమాయిషీ జరిగేందుకు వీలుగా మైసూరు ప్రభుత్వం అనుమతి పత్రే సరిహద్దులలో కొన్ని కొన్ని గ్రామాల పరటా గురించికూడా తాను ఈ బెంగుళూరు సభలో మైసూరు ప్రతినిధులతో చర్చిస్తానని ముఖ్యమంత్రి తెలియజేశారు.

బెంగుళూరు సభ పూర్తి అయిన తరువాత ముఖ్యమంత్రి హోస్పేట్ కొండలకు వెళ్ళవచ్చునని తెలుస్తున్నది. అక్కడ మంత్రిమండలి సమావేశం జరుగుతుంది.

ముఖ్యమంత్రి పత్రికా విలేఖరుల గోష్ఠిలో ఇంకా ఈ విషయాలుగురించి కూడా మాట్లాడారు.

యన్. జి. ఓల జీతాలు: "శాసన మంత్రిమండలి సమావేశం జరుగుతుంది. అందులో యన్. జి. ఓల జీతాలను గురించి వేతన సంఘం సిఫార్సులను అమలు జరిగినందువలన ఏర్పడిన సమస్యలను గురించి పరిశీలించే నిమిత్తం పనిన ఏకసభ్య సంఘ ప్రతిపాదనలను చర్చించవచ్చు. అయితే ఆ ప్రతిపాదనలు తయారైందీ లేనిదీ తెలియదు. తయారై వుంటే చర్చ జరుగుతుంది."

సిర్పూరు కార్మికతగాదా:- "సిర్పూరు పేపరుమిల్లు, సిర్ సిల్కు ఫ్యాక్టరీలలో కార్మికులకు యజమానులకు ఏర్పడ్డ తగాదాలో ప్రభుత్వం జోక్యం పెట్టుకోదు. ఈ తగాదాను ప్రభుత్వం కార్మిక వ్యాయస్థానానికి పంపించింది. అక్కడ ఏవో చిల్లర తగాదాలు వుంటే వాటిని పరిష్కరించే నిమిత్తం నీటి పారుదలమంత్రి శ్రీ కె. వి. నరసింగరావు సిర్పూరు వెళ్ళారు. అక్కడ పరిస్థితి అంతా శాంతంగా వుంది."

బిర్లాలకు అల్కహాలు అమ్మకం: "బోధన్‌లోవున్న ప్రభుత్వ పవర్ ఆల్కహాలు ఫ్యాక్టరీ నుండి సిర్ సిల్కు ఫ్యాక్టరీ ఉపయోగానికి అల్కహాలును ఒక ధరకు ప్రభుత్వం సరఫరా చేస్తున్నారు. ఈధరను గురించి బిర్లాలును, జనుకంటి హైదరాబాదు ప్రభుత్వం ఒక ఏర్పాటు చేసుకొని వున్నారు. ఆ ప్రకారం ఏర్పాటైన ధర పరమతక్కువగా వుంది. ఇప్పుడు ఈధరను పెంచటానికి వీలుగా కొత్త సూత్రాలను తయారు చేస్తున్నారు."

సిర్పూరు కాగితం మిల్లులకు వాసం సరఫరా:—"సిర్పూరు కాగితం మిల్లులకు అదిలాబాదు అడవులనుండి సరఫరా అవుతున్న వాసాలకు ఆ మిల్లులవారు చాల తక్కువధర ఇస్తున్నారు. ఆ ధరకైతే అక్కడనుండి వాసం ఇవ్వటం పడదని ప్రభుత్వం మిల్లు యజమానులకు చెప్పివేశారు. మహబూబ్ నగరం జిల్లాలో శ్రీ శైలంప్రాంతం అడవులోంచి అయితే ఆ ధరకు ఇప్పిస్తామంటున్నాం."

జంట నగరాల్లో నిరుద్యోగం: "జంటనగరాల్లో నిరుద్యోగ నివారణకు ప్రదేశ్ కాంగ్రెస్ తయారుచేసిన బృహత్పథకం ఎంతో బాగుంది. ఈ పథకాన్ని ప్రభుత్వం పరిశీలన చేస్తుంది. నగరంలో నిరుద్యోగుల సంఖ్యను సర్వే చేయటానికి భారత ఆర్థికశాస్త్ర పరిషత్ ప్రభుత్వం తీసుకుపోయిన పథకాన్నికూడా మంజూరు చేసివుంది."

పట్టణాల్లో బియ్యం సప్లై

మిల్లర్లతో ముఖ్యమంత్రి చర్చ

హైదరాబాదు, ఏప్రిల్ 23: రాజధానిలోనూ, రాష్ట్రంలోని ఇతర పట్టణాల్లోనూ మధ్యరకంబియ్యం సరసమైన ధరలకు సరఫరాఅయ్యే మార్గాలుగురించి ఇవ్వాళ మిల్లర్లనూ, ఉద్యోగులనూ కలుసుకొని మాట్లాడబోతున్నానని బియ్యం సరఫరా విషయంలో లైసెన్సులు ఇచ్చి చాకడుకొణాలు పెట్టించాలా లేకపోతే మిల్లుయజమానులు, బియ్యం వ్యాపారులు సరసమైన ధరలకు ప్రభుత్వ సేకరణతో నిమిత్తం లేకుండా అమ్ముతారా? ఈ సందర్భంలో తేల్చుకుంటానని ముఖ్యమంత్రి చెప్పారు.

రాష్ట్రంలో ధరలు సరసంగావుండే నిమిత్తం ప్రభుత్వం తనచేతుల్లో కొంత ధాన్యాన్ని వుంచుకోదలచిందనికూడా ముఖ్యమంత్రి వెల్లడిచేశారు. "సన్నరకం బియ్యంతోగాని ఆ బియ్యం ధరలతో గాని మాకు సంబంధం లేదన్నారు."

దక్షిణ ఆహార మండలం

శ్రీ ఏ. యమ్. థామస్ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23: దక్షిణఆహార మండలాన్ని విడగొట్టి, ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రాన్ని ఒక మండలంగా చేస్తారా అని దక్షిణాదిరాష్ట్రాల సభ్యులు, నేడు లోక్‌సభలో పదేపదే ప్రశ్నలు వేశారు. ప్రభుత్వం, యీ విషయాన్ని పరిశీలిస్తున్నదని చెప్పటం మినహా, యిదమిద్ధంగా ఒక జవాబు ఏదీ రాలేదు.

దక్షిణ ఆహారమండలాన్ని విడగొట్టాలని మద్రాసు సూచించిందని ఆహార శాఖ ఉపమంత్రి శ్రీ ఏ. ఎమ్. థామస్ చెప్పారు. ఈ అంశాన్ని ఆయారాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించామని, దీనిపై ఏకాభిప్రాయం ఏదీ కుదరలేదనీ, యీ విషయాన్ని యింకా పరిశీలిస్తూనే ఉన్నామని శ్రీ థామస్ తెలిపారు.

పాకిస్తాన్ సైనికుల దండగం

శ్రీనగర్, ఏప్రిల్ 22: పాకిస్తానీ సైనికులు, ఈమధ్య సమితి పరిశీలక బృందంవొదికి కాల్పులు జరిపారనీ, యుద్ధవిరమణ హద్దుకు అనుకొనివున్న కాశ్మీర్ ప్రాంతంలో ఒక ముస్లిం రైతు చనిపోయాడనీ, ఒక ఆవుకూడా చచ్చిపోయిందనీ తెలియవచ్చింది.

ఈ సంఘటన గురించి భారత సైనికాధికారులు సమితి పరిశీలక బృందానికి ఫిర్యాదుచేశారట.

చరణ్‌సింగ్ రాజీనామా: గవర్నర్ అంగీకారం

లక్నో, ఏప్రిల్ 22: రెవిన్యూ మంత్రి శ్రీ చరణ్ సింగ్ రాజీనామాను గవర్నరు శ్రీ వి. వి. గిరి నేడు అంగీకరించారు.

ముఖ్యమంత్రి డాక్టర్ సంపూర్ణానంద్‌తో అభిప్రాయభేదాలు వచ్చినందున శ్రీ చరణ్ సింగ్ ఈ నెల 2-వ తేదీన పదవికి రాజీనామాఇచ్చిన సంగతి తెలిసిందే.

మంత్రుల కార్యక్రమం

హైదరాబాదు, ఏప్రిల్ 23: ధర్మదాయాలు, పరిశ్రమల మంత్రి శ్రీ ఎ. భగవంతరావు 24 వ తేదీన కౌరులో ఖమ్మంవెళ్ళి 27 తేదీన తిరిగి వస్తారు.

ఆంతరంగికశాఖ మంత్రి శ్రీ యం. నరసింగరావు 14 వ తేదీన నాయకులవానిగూడెం (పాలేరు దగ్గర) వెడతారు. 25, 26 తేదీలలో ఖమ్మంలో వుండి 27 వ తిరిగి వస్తారు.

1965 తర్వాతకూడా ఆంగ్లభాష

(1 వ పేజీ తరువాయి)

గంలోజరిగిన పరిష్కారం ఎంతో ఆలోచన తర్వాత, అతి దీర్ఘకాలంమీద జరిగిన ఏర్పాటు. రాజ్యాంగ పరిషత్తు ఈ విషయాన్ని బాగా ఆలోచించే, ఈ నిర్ణయం చేసింది. చేసి, దాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది. దేశంలోవున్న అన్ని భాషావర్గాల భాషాలకు, అందులో ప్రమాణయం కుదర్చబడింది" అని ఈ సంఘంవారు తమ నివేదికలో స్పష్టంచేశారు.

ఇంగ్లీషునుంచి హిందీకి రాజ్యవ్యవహారాలను మారుస్తున్నప్పుడు, "నొప్పింపక, తానొవ్వక" పద్ధతిని సాగాలని వీరు సూచించారు. హిందీ ప్రాంతాలు గాని ప్రాంతాలలో హిందీవ్యాప్తి సంగతిని చూచుకుంటూ, ఈ మార్పు కోసం చేయవలసిన ఏర్పాట్లు చేయాలనికూడా వీరు అన్నారు. అంతేగాక ఈ భాషను ప్రవేశపెడుతున్నందువల్ల దేశంలోని ఇతర భాషా భాగాలకు దెబ్బ తగలకుండా చూచుకోవాలని, ఎవరికీ ఇందువల్ల న్యూనతా, నష్టము కల్గని పద్ధతిలో చెయ్యాలని, అంతేకాక మొదటిదశలో హిందీతోపాటు ఇంగ్లీషుగూడా అధికారభాషగా చలామణీఅయ్యే ఏర్పాట్లు వుండాలని, ఆఖరికి ఇంగ్లీషు పోయి హిందీ అధికారభాషగా సంపూర్ణంగా అమలు జరగడం పరమ పరిణామశీలంగా జరిగిపోవాలని వీరు సలహాఇచ్చారు.

కేంద్రభాషగా ఇంగ్లీషు వాడకంపై ఎటువంటి నిర్బంధాలు విధించరాదని అధికారభాషాసంఘం చేసిన సూచనలను ఈ సంఘం వారు గూడా ఆమోదించారు. అట్లా నిర్బంధాలు విధిస్తే ఇబ్బందులు కల్గవచ్చును గనుక, ఆ పని చేయరాదన్నారు.

ఈ సంఘంవారు ఇంకా ఈలా అన్నారు: భారతదేశంలో ఏకొద్దిమందికి మాత్రమే తెలిసిన భాషతో ప్రజాస్వామ్యంలో పరిపాలన జరిగించడం పొసగదు. శ్రేయోరాజ్యాన్ని, సామ్యవాద పద్ధతి సమాజాన్ని నిర్మించదలచుకున్న ఈ సందర్భంలో కేంద్ర సీమ, రాష్ట్రాలేమి, ప్రజలకు తెలిసిన భాషలలో పరిపాలనం చేసితీరవలసి వుంటుంది. అందుచేతనే రాష్ట్రాలలో ఇంగ్లీషుకు బదులు దేశభాషలు రాష్ట్ర భాషలుగాను, దేశం అంతకూ పనికి వచ్చేందుకు వీలుగా ఒక దేశీయభాష కేంద్రాధికారభాషగాను, పనిచేయడం అవసరం. ఇటువంటి అఖిలభారత అధికారభాషగా వుండడానికి హిందీ భాష తగివుంది. ఈ భాషను దేశంలో అధికసంఖ్యాకులు మాట్లాడుతున్నారు. హిందీభాషను ఎరుగని రాష్ట్రాలలో గూడా, హిందీ భాగా వినియోగంలో వుంటున్నది. జాతీయోద్యమంతో పాటు హిందీగూడా బహుప్రాంతాలకు వ్యాప్తిచెందింది. పాఠశాలల ద్వారా సినిమాలద్వారా, వ్యాపారాల ద్వారా, రాకపోకలద్వారా, హిందీ ఇప్పుడు గూడా బాగా వ్యాప్తి చెందుతోంది. దేశంలో ఇతర భాషలకు, హిందీకి, ఆదిసంస్కృతి ఒక్కటే అవడంవల్ల గూడా ఈ ఉద్యమం బాగా పైకివచ్చింది. లిపివలన యేమి, శబ్దజాలంవల్ల నేమి హిందీకి, దేశంలోని ఇతరభాషలకు వున్నంతి సంబంధము, చుట్టరికము, ఇంగ్లీషుతో లేవు. అందువల్ల హిందీ నేర్వడం ఈదేశంలో అందరికీ సులభం.

ఆదికాక స్వతంత్రంవచ్చిన దగ్గరనుంచీ, సెకండరీ పాఠశాలల్లో ఇంగ్లీషు పాఠాలను దేశంలో అన్నిరాష్ట్రాలలోనూ తగ్గించివేస్తున్నారు. ఈ కారణంవల్ల, ఈతరం కుర్రవాళ్ళకు ఇంగ్లీషుతో సంబంధాలుక్రమంగాతగ్గిపోతున్నాయి అదికాక దేశంలో 7 రాష్ట్రాలు అప్పటికే తమ దేశభాషలను అధికారభాషలుగా ప్రకటించాయి. ఇతర రాష్ట్రాలుగూడా త్వరలో సేఈపనిచేయగలవని అనిపిస్తోంది. ఇంగ్లీషుభాషలో పరిపాలన సాగించే మనుష్యులు దొరకడం అప్పటికే కష్టంగూడా అవుతోంది. ముకదు ముందు ఈకష్టం మరీ ఎక్కువౌతుంది. వివిధ రాష్ట్రాలలో ప్రభుత్వ వ్యవహారం, విద్యావ్యవహారం మొదలైనదంతా దేశభాషల్లో జరగడం పూర్తిగా ప్రారంభమైతే, అప్పుడు దేశం అంతకూ పనికి వచ్చే భాషగా ఇంగ్లీషు నిరుపయోగమై పోతుంది. అందువల్ల హిందీని కేంద్ర అధికారభాషగా ప్రవేశపెట్టకతప్పని సరి అవుతుంది. ఆదికాక అతి విశిష్టము, పురాతనము అయిన సంస్కృతి కల్గిన భారతదేశంలో, ఇంగ్లీషుతో ఈ సాంస్కృతిక వ్యవహారాలను కొనసాగించడం గూడా సవ్యంగా కన్పించదు. ఇది ఇట్లా ఎంతో కాలం జరగదు.

"ఇప్పుడు హిందీ కానియండి, ఉన్నత విద్యలకు తగని భాషలుగా తయారైనాయంటే, అందుకు కారణం ఇంగ్లీషు భాష. బ్రిటిషువారు తమ పాలనలో దేశభాషలను పూర్తిగా నిరాదరణం చేశారు. ఉపయోగంలో వుండలేదు. ఉపయోగంవల్ల భాష పుష్కలం అవుతుంది. అందువల్ల ఇప్పుడు వీటిని తిరిగి ఉపయోగంలో పెట్టి, మన గ్రామరూపంవాటికి వచ్చేట్టు చెయ్యాలని ఈ సంఘం కోరుతోంది.

"హిందీని, దేశభాషలను అధికారభాషలుగా ఉపయోగంలోకి తేవడం అంటే ఇంగ్లీషుకు స్వస్తి చెప్పాలని అర్థంకాదు. ఇంగ్లీషుస్థానం ఇంగ్లీషుకు వుంటుంది. శాస్త్రవిజ్ఞానం, సాంకేతిక విజ్ఞానాలకోసం ఇంగ్లీషు ఎట్లాగూ కావలసే వుంటుంది. ఇంగ్లీషుతోపాటు ఇంకా ఇతర విదేశభాషలను నేర్చే అవకాశాలు గూడా కల్పనకావలసివుంది. ఈ దేశంలో ఇంగ్లీషుతోవున్న సంబంధాన్నిబట్టి, దాన్ని నిల్పక తప్పనిస్థితి గూడా ఇక్కడ వుంది.

"హిందీలోనికేమి, దేశభాషలలో అంతర్జాతీయ సాంకేతిక పదాలను, ఇంగ్లీషు సాంకేతిక పదాలను దింపాలని అధికారభాషాసంఘం చేసిన సూచనలు బాగున్నాయి. ఈపద్ధతి రాజ్యాంగంలో 351 అధికరణానికి ఎంతో అనుకూలంగా గూడా వుంటుంది. అదీకాక, దేశంఅంతటా ఒకరకమైన సాంకేతిక పదజాలం అమలులోకి వచ్చేందుకు వీలుగా శాస్త్రవేత్తలతో, సాంకేతిక వేత్తలతో ఒక స్థాయీసంఘాన్ని ఏర్పాటుచేసి, ఇంతవరకు జరిగినపనిని పరిశీలన చేయించి, దేశంలో వినియోగంకోసం అధికార సాంకేతిక శబ్ద నిఘంటువులను ప్రకటించే ఏర్పాటు చేయడం మంచిది. ఈ స్థాయీ సంఘం దేశంలో అన్నిభాషలలోను ఉపయోగంలోవున్న సాంకేతికపదాలు ఏరి, సాంకేతిక పదకోశం తయారు చెయ్యాలి. ప్రభుత్వ నిబంధనలు మొదలైనవాటిని, ఒక సంస్థద్వారా తర్జుమా చెయించే ఏర్పాట్లు కేంద్రం చెయించాలి. కొత్తి భాషాభాగాలలో ఉద్యోగులకు శిక్షణగూడా ఇప్పించే ఏర్పాట్లు చెయ్యాలి. బచ్చికంగా హిందీని నేర్చుకునే పద్ధతివల్ల ఫలితం కన్పించనిపక్షంలో హిందీలో శిక్షణను ప్రభుత్వం నిర్బంధం చెయ్యాలి అయితే 45 ఏండ్లు పైబడినవారిని ఈశిక్షణనుంచి వదిలిపెట్టాలి.

"కేంద్ర ప్రభుత్వం స్థానిక కార్యాలయాలలో రెండుభాషల వాడకం పద్ధతిని అధికార భాషాసంఘం సూచించారు. ఈసూచన బాగుంది. అంటే పలవసలకుహిందీనివాడాలి. బయటి పనులకు ప్రాంతీయభాషను వాడుతూ వుండాలి. ఈ ఉద్యోగాలలోకి తీసుకునేటప్పుడు మనుష్యులను ఈ ఏర్పాటును దృష్టిలో పెట్టుకొనే తీసుకుంటూ వుండాలి.

హైదరాబాదు, ఏప్రిల్ 23: శ్రీ కళావెంకటరావుగారి మరణంవలన అఖిలభారత కాంగ్రెసు సంఘంలో ఏర్పడిన ఖాళీలో విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావును సభ్యుడుగా నియమించారు.

'తేజ్‌పూర్ ప్రకటనలో ప్రతి అక్షరం నాదే'

విమర్శకు దలైలామా జవాబు

ముస్సూరీ, ఏప్రిల్ 22: మొన్న 18 వ తేదీ నాడు టిబెట్ వ్యవహారాన్నిగూర్చి తేజ్‌పూర్ నుంచి వెలువడిన ప్రకటనను తానే జారీచేయించానని, అందులో ప్రతి అక్షరమును తాను ఆమోదిస్తున్నానని దలైలామా నేడు స్వయంగా ఒక ప్రకటన చేశారు. దలైలామా ఈ ప్రకటనను ముందు టిబెట్ భాషలో చదివి, అనంతరం దాని ఇంగ్లీషు తర్జుమాను పత్రికలకు జారీచేశారు. టిబెట్టు అధికార దుబాసీయే ఈ ఇంగ్లీషుతర్జుమా చేశారు.

ఈ ప్రకటనలో ఇట్లావుంది:

తేజ్‌పూర్‌నుంచి నేను ఏప్రిల్ 18 వ ఒక ప్రకటనను జారీ చేశాను. అయితే నవచైనా వార్తాసంస్థ, నేను ఆ ప్రకటనను చేయలేదని అర్థం వచ్చేటట్లు ఒకవ్యాఖ్యాన్ని ప్రకటించింది. ఇప్పుడు నేను టిబెట్టు సంగతులను గురించి ఇంకో ప్రకటనను చేయదలచుకోలేదు. కాని ఈ విషయాన్ని మాత్రం స్పష్టంగా చెప్పదలచుకున్నాను. తేజ్‌పూర్ ప్రకటనను నా అధికారం క్రిందనే వెలువడింది. అందులోనా అభిప్రాయం ఏమి వుందో ఇప్పుడు గూడా నా అభిప్రాయం అదే. చైనా వార్తాసంస్థ ప్రకటనవల్ల ఏర్పడిన తప్పుడు అభిప్రాయాన్ని నిరాకరించడం కోసం ఇప్పుడు నేను ఈ ప్రకటన చేస్తున్నాను. ఇంతకంటే ఇప్పుడు వేరే ఎక్కువమాటలు ఏమీ చెప్పదలచుకోలేదు."

విర్గాభవనం విడిది చేసివున్న దలైలామా, ఆయన ముగ్గురు ప్రధాన అనుచరులు, ఇప్పుడు నవచైనా వార్తాసంస్థ వ్యాఖ్యాన్ని, తేజ్‌పూర్ ప్రకటనను గురించి పంచన్‌లామా అనివున్న మాటలను పరిశీలన చేస్తున్నారు. విర్గాభవనంలో ఒకరేడియోవుంది. దాని సహాయంతో వీరు పెకింగ్ రేడియో వార్తలను వింటూ, నోట్సు వ్రాసుకుంటూ, తమ్మునుగురించి చెబుతున్న విషయాలను క్రమబద్ధం చేస్తూ, ఆ తర్వాత వాటినిసరిచి చర్చించడమూ, నిర్ణయాలు చేసుకోవడము మొదలైన పనులు చేస్తున్నారు.

తన్ను ఎవరో నిర్బంధంలో వుంచుతున్నట్లు చైనా చేసిన ఆరోపణ, అది చేయబడిన వెంటనే దలైలామాకు తెలిసిందని, అందువల్ల నవ భారత ప్రభుత్వోద్యోగులతోగూడా మాట్లాడకముందే, తేజ్‌పూర్‌లో ఆయన ఆ ప్రకటనను చేశారని, దలైలామా అనుచరులు చెబుతున్నారు.

బొందిల్లానుంచి దలైలామా తేజ్‌పూర్‌కు రాగానే ఆయనమంత్రులు ఆ ప్రకటనను చదివారు. అప్పుడు అక్కడ దాదాపు 60 మందిదాకా దేశీయ, విదేశీయ పత్రికా విలేఖరులు వున్నారు. భారత విదేశాంగశాఖ సమిష్టి కార్యదర్శి శ్రీ సేన, పత్రికా విలేఖరులు కోరగా, ఈ గోష్ఠినిమాత్రం ఏర్పాటు చేయించారు. అంతకన్నా, ఏప్రిల్ 18 ఉదంతంలో భారతప్రభుత్వోద్యోగులకు ఏమీ సంబంధంలేదు.

ఇవాళటి ప్రకటనలో "నేను" అంటూ ఉపయోగించారుగదా, ఏప్రిల్ 18 ప్రకటనలో అట్లా ఎందుకు చేయలేక పోయినారని విలేఖరులు ప్రశ్నించగా, విర్గాభవనం దగ్గరి టిబెట్టు ఉద్యోగులు ఇట్లా చెబుతున్నారు." "అది అంతా దలైలామాగారి ఇష్టం మీద వుంటుంది. వైగా నవచైనా వార్తాసంస్థ అట్లా కోరుతూంది."

ఇవ్వాళ్ళ ఈ ప్రకటన జారీ అయినప్పటి పత్రికా విలేఖరుల గోష్ఠి అప్పుడుగూడా శ్రీ పి. ఎస్. మీనన్ వున్నారు. తాము చేసే ప్రకటనలో "నేను" అనివుండాలో, లేకపోతే ఇంకోమాట వుండాలో తేల్చుకోలేకపోయింది దలైలామాయేనని, అట్లా ఎందుకు చేసింది చెప్పదలసిందిగూడా ఆయనే అని అన్నారు.

తేజ్‌పూర్ ప్రకటన, దాంగ్ ప్రకటన కాగూడదా అనగా, దాన్ని దలైలామా జారీచేశారు గనుక అది అటువంటిదే అనుకోవాలని శ్రీ మీనన్ చెప్పారు.

పత్రికా విలేఖరులతో దలైలామా మాట్లాడతారా అని అడ్డగా, ఆ విషయాన్ని తాము ఆయనక

30 రోజుల ప్రత్యేక యాత్ర
"కాశ్మీర్, బదరీ ఢిల్లీ వగైరా"
మద్రాసు సెంట్రల్ నుండి
30-4-59 లేదిన బయలుదేరును.
2 పూటల భోజనం, కాశ్మీరు రాకపోకలకు దృశ్యాలు చూచుటకు రు. 250
2 పూటల భోజనం, కాశ్మీర్, బద్రి రాకపోకలకు బస్సు ఛార్జీలతో రు. 325
కొద్ది సీట్లే గలవు: వివరములకు
బాలాజీ యాత్రా స్పెషల్
ఫోన్ నెం. 4తిరుపతి(తంతి BALAJI

సి. పి. డబ్ల్యు. డి., మద్రాసు
ఎగ్జిక్యుటివ్ కూ ఇంజనీరు, మద్రాసు ఏవియేషన్ డివిజన్ సి. పి. డబ్ల్యు. డి., మిల్లర్స్ రోడ్, కిల్పాక్ పి.ఒ., మద్రాసు వారిచే యీ క్రింది పనులు టెండర్లు దాఖలు చేసుకొనుటకు నిర్ణయించిన ఆఖరు తేది 30-4-59 వరకు పాడిగింపబడినది. (1) తుంపానులనుకనుగొనే రాడార్ రావిన్-రేడియోహోండి మరియు పైలట్ లూనకు సి. ఎం. మద్రాసువద్ద బిల్డింగుకట్టుపని. ఎస్టిమేటు విలువ రు 94,242 ఎర్నెస్టు సొమ్ము రు 2356 (2) బల్లకెర్రివి. ఒ. ఆర్. సేషన్ వద్ద వి. ఒ. ఆర్. బిల్డింగు వద్దకు-వెళ్ళే రోడ్డుకు, బిల్డింగ్ చుట్టూ ఉండే ప్లాట్ ఫారమునకు మట్టితో కట్టలు పోయుపని. ఎస్టిమేటు మొత్తం రు 25,619. ఎర్నెస్టు సొమ్ము రు 640. పై ఆఫీసునుండి 28-4-59 తేదీవరకు ఒక్కొక్క అయిటమునకు రు 5/- వంతున (తిరుగరాదు) చెల్లించి టెండరు ఫారములు ఇతర మరతులుగల ఫారములు పొందవచ్చును. ఇతర మరతులలో మార్పులు లేవు. DA927(34)

టెండరు నోటీసు

గుడివాడ తాలూకా, కనుమూరు పంచాయతిలోని యీ దిగువ పనిచేయుటకు యీ దిగువ సంతకము చేసినవారిచే కనుమూరు పంచాయతీ ఆఫీసులో వి 29-4-1959 బుధవారం సాయంత్రం నాలుగుగంటలవరకు సీలు వేయబడిన టెండర్లు తీసికొనబడును. టెండర్లు పెట్టవలచినవారు అందుకు నియమింపబడిన డిపాజిట్లు చెల్లించి టెండర్లు దాఖలు చేసికొనవలయును. ఇతర వివరములు యీ ఆఫీసు పనిచేయుకాలములో తెలిసికొనవలయును.

పనిపేరు.

పడమటి బజారు క్వారీరబ్బీషుతో మరమ్మతు చేయుట. రూ. 3100/- టెండర్లుతోపాటు చెల్లించవలసిన డిపాజిట్టు రూ. 155/- లు.

(సం) యార్లగడ్డ వెంకటకుటుంబరావు,
ప్రసిడెంటు.
గ్రామపంచాయతీ ఆఫీసు, కనుమూరు.

టెండరు నోటీసు

కృష్ణాజిల్లా, గుడివాడ తాలూకా, కొండపర్రు పంచాయితీ ఏరియాలో ఈ క్రింది రోడ్లు క్వారీరబ్బిషురోడ్లు వేయుటకు ది 29-4-59 వ తేదీ మధ్యాహ్నము 2 గం॥ కు సీలు వేసిన టెండర్లు కోరబడుతున్నవి. సదరు టెండరు కవర్లు అదేరోజు సా. 4 గం. కు తెరువబడును. ప్రతి టెండరుదారు ఎస్టిమేటు మొత్తములో రూ. 100 కి రూ. 5/- లు వంతున డిపాజిట్టు కట్టవలయును. కారణము తెలుపకయే పంచాయితీవారు ఏ ఒక్క టెండరునైన లేక అన్ని టెండర్లనైనను నిరాకరించుటకు హక్కు కలిగియున్నారు. మిగతా వివరములు ఆఫీసు పనిచేయు వేళల్లో తెలుసుకో వచ్చును.

పనివివరము: క్వారీరబ్బిషురోడ్లు వేయుట.
ఎస్టిమేటు : 5 రోడ్లు
ఎస్టిమేటు మొత్తం : రూ. 2415/-
డిపాజిట్టు : రూ. 125/-

మున్నంగి కుటుంబరెడ్డి,
ప్రసిడెంటు.
పంచాయితీబోర్డు, కొండపర్రు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు
టెండరు నోటీసు

నెం. 8/SE/C/పర్చేస్/59.

ఈ క్రింద వివరించిన సామగ్రిని స్టాకువద్దకు సప్లయిచేయుటకై వేరు వేరుగా సీలువేసిన టెండర్లు 8-5-59 తేదీ సా॥ 2 గంటలవరకు యీ క్రింది సంతకందారుచే దాఖలుచేసికొనబడును.

(1) జి. ఐ. స్టే బైర్ 7/11, 7/14. (2) జి. ఐ. బైర్ నెం. 8 S. W. G. (3) ఎం. ఎస్. టేస్ ప్లేట్లు, (4) ఎం. ఎస్. స్టే సెట్లు, (5) వివిధ పాలకు 'ఎ' టైపు, ఫిక్స్ చ్చెర్లు-(6) 'ఎ' & 'బి' టైపు డిస్ట్రిబ్యూషన్ బాక్సులు, (7) ఫ్యూజ్ యూనిట్లు, (8) పెయింట్లు.

టెండర్లు, అదే దినము సా॥ 3 గంటలకు హాజరు కావాలని కోరిన టెండర్లు లేక వారి ప్రతినిధులయెదుట తెరువబడును.

టెండరు సెట్ల కాపీలు కావలసిన వారు యీ క్రింది సంతకందారునుండి పొందవచ్చును. అందుకు గాను, ఒక్కొక్క అయిటంకు, విడిగా కాపీ 1 కి కి రు. 1-02 (తిరుగరాదు) వంతున ఆంధ్రప్రదేశ్ ఖజానాలలోగాని, లేక రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా లేక బ్రాంచీలలోగాని, "డిపాజిట్సు అండ్ అడ్వాన్సెస్ పార్టు II డిపాజిట్సు-నాట్ బేరింగ్ ఇంటరెస్టు సి-అదర్ డిపాజిట్సు అకౌంట్సు-స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు- వర్కింగు ఫండ్ III అదర్ రెమిటెన్సెస్-గిసీట్సు ఆఫ్ అకౌంటు ఆఫ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీబోర్డు-సూపరింటెండింగ్ ఇంజనీరు-కిన్ స్టోర్స్ కొనుగోలు-విశాఖపట్నం-4" అని పేరుకు చెల్లించి పొందిన రశీదు దాఖలుచేసి ఫారములు పొందవచ్చును. మరేవిధముగా పొమ్ము పంపినను అనగా గ్రాచ్చిటు, మనిఆర్డరు- అడ్జస్టుమెంటు వగైరా అంగీకరింపబడవు.

టి. నారాయణరావు,
సూపరింటెండింగు ఇంజనీరు,
కన్ స్ట్రక్షన్ సర్కిల్, 5/110 డాబా గార్డన్స్, విశాఖపట్నం-4.

ఆర్థిక బిల్లుకు లోక్‌సభ ఆమోదం

కొత్త పన్నుల విధింపును సమర్థిస్తూ దేశాయ్ ప్రసంగం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22: లోక్‌సభ ఇవ్వాళ ఆర్థికబిల్లుకు ఆమోదం తెలిపింది.

ఈ బిల్లుపై 11 గంటలసేపు జరిగిన చర్చకు జవాబు చెబుతూ ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ ప్రత్యక్షపన్నుల విషయంలోనూ, పరోక్షపన్నులవిషయంలోనూకూడా రాయితీలు ఇంకేమాత్రం ఇవ్వటానికి వీలులేదన్నారు.

అయితే, ఇప్పటి 45% పన్నుభారాన్ని కంపెనీలు భరించలేకపోయేటట్లయితే మార్పులు చేసేవిషయం ఆలోచించుతామన్నారు.

బిల్లుపై సేకుకూడా కొంతసేపు చర్చ జరిగింది. శ్రీ జగన్నాథ పహాడియా (కాం) ఆబ్కారీసుంకాలూ, పరోక్షపన్నులూ పెరిగిపోవటంవల్లనే వుద్యోగులూ, వర్తకవ్యాపారులూ అవినీతి మార్గాలు అవలంబించుతున్నారన్నారు. ప్రత్యక్షపన్నుల వసూలు సరిగా జరగటంలేదని, 260 కోట్లు బకాయి వున్నట్లు తేలిందనీ, యీ బకాయిని రాబట్టటానికి గట్టిగా ప్రయత్నించాలనీ ఆయన అన్నారు.

శ్రీ బ్రజేశ్వర్‌ప్రసాద్ టిబెట్టు విషయంలో తప్పుపడుసు చేసినచైనాకుకోపం తెప్పించరాదనీ, కాశ్మీర్ విషయంలో పాకిస్తానుతో యుద్ధం కొనుండాచూసుకోవటానికి భారత, చైనా, రష్యాల మధ్య సన్నిహితత్వం అవసరమనీ అన్నారు.

'రైల్వేల ఆదాయం తగ్గకుండా చూడాలి'

శ్రీ మొసలికంటి తిరుమలరావు (కాం) రైల్వేలనుంచి వస్తుందనుకునే ఆదాయం తగ్గిపోకుండా జాగ్రత్తపడాలనీ, ఇంకా ఎక్కువ ఆదాయం వచ్చేటట్లు చూడాలనీ అన్నారు. చాలా కాలంనుంచి మార్పు లేకుండా పడివున్న వ్యవసాయ వ్యవస్థను అభివృద్ధిపరచటానికి ఇప్పుడు తలపెట్టిన భూసంస్కరణలు కొద్దిమందికాయనీ, అయితే భారీయెత్తు నేద్యంపట్ల ఇతోధిక శ్రద్ధ చూపటం అవసరమనీ అన్నారు.

ప్రభుత్వమూ, ప్రభుత్వాన్ని నిర్వహిస్తున్న పార్టీ పోపులిస్టు రాజ్య వ్యవస్థను నెలకొల్పాలనే లక్ష్యాన్ని సాధించటానికి ప్రయత్నించటం లేదని అనటం పొరపాటని శ్రీ తిరుమలరావు అన్నారు సోషలిస్టు రాజ్యంలో ప్రభుత్వ పరిశ్రమలూ, ప్రయివేటు పరిశ్రమలూ కూడా వుండాలనీ, అందుచేత ఈ రెండింటి మధ్య సహకారం అవసరమనీ అన్నారు.

టిబెట్టు విషయంలో ప్రభుత్వ విధానాన్ని సమర్థిస్తూ కమ్యూనిస్టులు గానీ, ప్రజాసోషలిస్టులు గానీ మరే రాజకీయ పార్టీ గానీ ఇటువంటి సందర్భాలను స్వప్రయోజనానికి వినియోగించుకోవటం న్యాయం కాదన్నారు.

శ్రీ హెచ్. సి. దాసప్ప (కాం) ఖండిసారిపై సుంకం విధింపు ఆ పరిశ్రమ అభివృద్ధిని ఆటంకం పరచదన్నారు. ఆర్టిసిల్కు పరిశ్రమపై ప్రస్తుత పన్ను విధింపు పద్ధతిని మార్చాలన్నారు.

శ్రీ అతల్ బహారీ వాజపేయీ (జనసంఘ్) ప్రభుత్వం కొత్త పరిశ్రమలు స్థాపించటానికి ముందు ఇప్పుడు తన అధీనంలో వున్నవి సమర్థంగా పనిచేసేటట్లు చూడాలన్నారు. నిర్వాసితులకు పునరావాసం కలిగించే ప్రయత్నం ఎంతవరకూ జరిగిందో ఒక నిష్పాక్షిక సంఘం చేత దర్యాప్తు చేయించాలన్నారు.

శ్రీ ఎస్. ఎం. బెనర్జీ (స్వ) పన్ను బకాయిలు వసూలు చేయటానికి తీవ్రమైన చర్యలు తీసుకోవాలనీ, బ్యాంకులను జాతీయం చేయాలనీ అన్నారు.

ఆర్థికమంత్రి జవాబు

ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయి చర్చకు జవాబిస్తూ ఇట్లా అన్నారు: కంపెనీలపై పన్ను విధింపు పద్ధతిని సులభం చేసినందువల్ల ప్రభుత్వానికి అధిక ఆదాయం వస్తుందని అనుకోను. ఈ సందర్భంలో అన్ని విషయాలూ ఆలోచించాము. ఇంతవరకూ కంపెనీలనుంచి వసూలుచేస్తున్న పన్ను మొత్తం 43.2 లేక 44.2% అని తేలింది. దానిని 45 చేస్తే నిండుగా వుంటుందనుకొన్నాము. ఇందువల్ల ప్రభుత్వానికి కొంచెం ఎక్కువ ముట్టినా అది మంచిదే. ఏమైనా ఈ పన్నులు వచ్చే సంవత్సరంగాని అమలులోకి రావు కనుక వెంటనే ఏదో ఒకటి చేయవలసిన అవసరం లేదు. అవి అమలులోకి వచ్చేనాటికి వివరాలు తెలుస్తాయి. అప్పుడు ఏమైనా గాయితీలు ఇవ్వటానికి వీలైతే ఇస్తాము.

అరుసు తెరుసుల క్రింద మామూలు కంటే రెట్టింపు మొత్తాన్ని తీసివేసే అవకాశం కావాలంటున్నారు. అది అనవసరమని నా అభిప్రాయం. యుద్ధం అయిపోయి కొత్తలో అటువంటి అవకాశం వ్యవహరించబడింది. యుద్ధకాలంలో అరిగిపోయిన యంత్రాలను బాగు చేయించుకోవటానికి అవసరమైతే కొత్తవి కొనుక్కోవటానికి ఆ అవకాశం ఇవ్వబడింది. ఇప్పుడు అభివృద్ధి రిబేటుగా ఇస్తున్నదే చాలా వుంది. వివిధ పరిశ్రమలకు లాభదాయకంగా వుంది. కనుక అరుసు తెరుసులకు రెట్టింపు మొత్తం అనుమతించవలసిన అవసరం లేదు.

వ్యయపు పన్ను విషయంలో ప్రజలు చట్టాన్ని అక్రమ పద్ధతిని వినియోగించుకొంటున్నారు. అందుచేతనే కొన్ని మార్పులు చేశాము. అవి అవసరము.

బంగారం, వెండికణికలనుగానీ, ముద్దలనుగానీ, కొనేపద్ధతినీ, నగకట్టును ఏర్పరచుకొనే పద్ధతినీ నిరుత్సాహపరచాలనే వాటిపై పన్ను వేశాము. దేశంలో తగినంత బంగారం, వెండి, ఉత్పత్తి కొనప్పుడు వీటినిబాని నిలవచేసుకునే అవకాశం వుండటం మంచిదికాదు. ఆ అవకాశం వుంటే వాటి ధరలు పెరగటం దొంగవ్యాపారస్తులు వీటిని దేశంలోకి చాటుగా చేరవేయటం జరుగుతుంది. సంపదపన్ను, ఒక వ్యక్తికి రూ. 25,000/-ల ఖరీదు కు మించిన నగకట్టు వున్నప్పుడే పడుతుంది. కనుక వెండి బంగారాలపైనా, నగకట్టుపైనా సుంకం విధించటం రెండిందాల పన్ను వసూలు చేయటం అని పించుకోదు.

ఒక వ్యక్తి తన డబ్బును నగకట్టు, రూపేణా కాక, డబ్బుగానే వుంచుకొంటే ప్రభుత్వానికి సంపదపన్ను ఆదాయపు పన్ను వస్తాయి. పైగా ఆ డబ్బును దేశాభివృద్ధికికూడా వినియోగించవచ్చు. ఇప్పుడు అమలులోవున్న చట్టాలప్రకారం డబ్బు వెండి బంగారాల రూపేణా, నగకట్టు రూపేణా వుంటేపడదు. ప్రభుత్వానికి రావలసిన రాబడి రాదు. కనుకనే ఈ మార్పు చేశాము.

వెనుకబడివున్న దేశాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే పరోక్షపు పన్నులు అనివార్యం. అభివృద్ధివల్ల లాభపడేది సామాన్య మానవుడే కనుక ఆ అభివృద్ధికి అతడు తోడ్పడాలి. మనదేశంలో విధించే పరోక్షపు పన్నులు రష్యాలోవున్న వాటికంటే చాలా తక్కువ.

రాబడి పన్ను బకాయిల వసూలుకు సాధ్యమైనదంతా చేస్తున్నాం. బకాయి మొత్తం 280 కోట్లు అని లెక్క వేశారు. ఇందులో వసూలు కానలిగింది 168 కోట్లు మాత్రమే. మిగతాది రాని మొత్తంగా కొట్టివేయవలసిందే. ఎందుచేతనంటే ఆ మొత్తాన్ని చెల్లించవలసిన వారిలో కొందరు దివాలా తీశారు. మరికొందరు పత్తా లేకుండాపోయారు. ఈ 168 కోట్లను వసూలుచేయటం కూడా త్వరలో అయే పనికాదు. ఎన్నో రిట్ పిటిషన్లు, అప్పీళ్ళు పరిష్కారం కావలసి వున్నాయి.

మద్రాసు మేయరు ఎన్నిక

ద్రవిడకజగంతో కమ్యూనిస్టుల పొత్తు

మద్రాసు, ఏప్రిల్ 22: మద్రాసు మేయరు ఎన్నికలో ద్రవిడ అభివృద్ధి సంఘం అభ్యర్థిని బలపర్చటాని కమ్యూనిస్టుపార్టీ అంగీకరించింది. కోయంబత్తూరు చైర్మన్ ఎన్నికలో కమ్యూనిస్టులను బలపర్చాలని ద్రవిడ అభివృద్ధి సంఘం నిర్ణయించుకుంది.

ఈ విషయాలను పొందుపరస్తూవున్న సమష్టి ప్రకటనపై కమ్యూనిస్టు, ద్రవిడ అభివృద్ధిసంఘం ప్రతినిధులు ఇవ్వాళ ఉదయం కోయంబత్తూరులో సంతకాలు చేశారు.

ఇటీవల జరిగిన కార్పొరేషన్ ఎన్నికలో ద్ర. అ. సంఘానికి 45, కాంగ్రెసు 37, కమ్యూనిస్టు 2, పి.ఎస్.పి.2, సోషలిస్టు 1, స్వతంత్రులు 13 గురు ఎన్నికైనారు.

నగరసభలోని కాంగ్రెసు సభ్యులు 25 వ తేదీన సమావేశమై పార్టీ నాయకుని ఇతర కార్యనిర్వాహకులను ఎన్నుకుంటారు.

కార్పొరేషన్‌కు స్వతంత్రసభ్యులుగా ఎన్నికైన 12 మంది, ఇద్దరు కమ్యూనిస్టు సభ్యులు 20 తేదీ సమావేశమై 'కార్యసంక్షేమ సంఘం'గ ఏర్పడి పని చేయాలని నిశ్చయించినట్లు శ్రీ టి. ఎస్. గోవిందస్వామి వ్రాస్తున్నారు.

బొంబాయి మార్కెట్

బొంబాయి, ఏప్రిల్ 23:

వెండి గెడ్డ	రు. 202 0-0
బంగారం రెడ్డి	రు 122 9 0
సిల్వర్	రు. 74-4-0

దక్షిణ భారత హిందీ ప్రచారసభ

'రాష్ట్రభాష' పరీక్షా ఫలితాలు

1959 ఫిబ్రవరిలో ఆంధ్రప్రాంతంలో జరిపిన రాష్ట్రభాష పరీక్షలో ఈ క్రిందివారు ఉత్తీర్ణులయ్యారు:

ప్రథమశ్రేణి: 6 115 124 126 154 199 242 70 80 558 693 702 91 857 63 66 900 01 22 26 59 90 1003 41 48 1111 35 60 81 1259 1268 99 1300 76 1581 1939 63 6.

ద్వితీయశ్రేణి. 1 టు 4 7 13 14 15 19 21 టు 25 27 31 32 34 36 40 42 47 49 50 51 56 57 61 62 63 65 66 67 71 74 77 78 80 టు 83 85 టు 88 93 94 95 100 01 04 టు 13 16 18 20 22 23 27 29 30 31 35 36 39 40 44 44 46 47 50 టు 53 55 57 58 59 61 66 67 69 71 టు 75 77 88 టు 89 93 95 98 200 (3 04 09 10 12 13 15 టు 20 22 23 24 26 27 29 30 34 టు 47 57 60 62 63 64 66 71 74 77 78 79 81 89 90 92 94 95 301 03 04 05 08 09 10 13 19 20 21 24 27 28 34 36 టు 41 43 44 47 టు 51 53 54 57 58 68 69 74 టు 79 81 టు 87 90 91 95 96 99.

400టు3 8 18 21టు 24 27 28 29 31 33 37 టు 43 46 49 53 55 56 58 61 టు 64 68 71 76 77 78 80 82 85 86 87 89 93 98 502 4 6 9 13 టు 24 28 29 30 35 40 42 43 48 50 51 54 56 60 61 63 68 70 73టు 76 78 80 81 82 84 85 88 90 91 93 96 97 601 టు 4 7 8 9 13 14 15 22 27 29 36 38 39 44 45 46 48 51 52 54 56 58 63 టు 67 72 టు 75 78 81 85 టు 92 94 95 96 98 99 701 4 7 టు 15 18 19 20 24 26 27 28 36 37 40 టు 46 48 50 56 57 62 టు 65 70 72 టు 76 78 79 81 టు 85 89 90 92 93 95 96 98 801 4 టు 8 10 11 12 14 టు 17 19 21 22 24 25 30 34 35 36 38 39 41 44 45 46 49 50 52 53 56 58 59 60 62 64 65 67 72 77 78 79 81 83 87 టు 91 93 95 టు 99 902 6 టు9 12 15 17 18 20 21 23 24 25 27 28 29 33 టు 36 38 టు 41 49 55 56 57 64 65 67 68 71 72 74 75 77 81 82 85 టు 89 91 92 94 టు 99 1000 1 5 6 11 16 టు 21 23 24 25 27 30 టు 34 36 టు 39 43 49 51 53 56 58 59 61 62 63 66 68 71 77 79 80 82 85 టు 88 93 టు 98 1100 01 03 05 06 09 10 18 22 టు 25 27 29 30 32 33 34 36 37 40 టు 43 45 టు 49 52 53 54 56 57 58 66 67 69 70 73 74 77 78 80 83 టు 88 90 91 95 97 1203 07 టు 10 14 టు 17 20 21 23 24 25 27 29 31 33 టు 39 41 46 టు 50 54 57 58 64 66 70 71 73 టు 77 80 84 87 89 96 1301 02 03 08 09 13 17 టు 23 26 27 29 35 టు 39 41 44 46 టు 51 53 55 56 57 59 64 65 66 69 72 75 77 78 81 83 టు 88 91 92 93 96 97 98 1403 06 08 09 10 16 18 21 24 25 27 31 40 43 49 53 55 56 58 60 టు 63 66 70 71 72 75 78 టు 81 83 85 86 89 91 92 93 96 98 1500 01 02 08 10 12 14 15 19 21 23 25 29 31 34 టు 41 44 46 47 52 53 55 56 61 63 66 టు 71 76 82 టు 85 87 88 91 94 టు 97 1601 02 07 08 12 13 14 19 20 24 25 30 32 33 40 42 47 48 51 52 54 55 56 58 59 60 62 63 64 66 68 73 75 77టు85 87 90 93 96 98 1702 05 06 08 09 11 12 13 16 17 19 30 37 38 43 50 టు 54 61 టు 65 69 71 77 79 80 81 83 87 టు 91 97 99 1800 01 03 06 10 టు 14 17 18 22 23 27 28 29 32 టు 35 41 42 47 52 57 59 61 65 66 67 69 70 79 టు 82 87 టు 90 93 97 98 1901 (2 05 07 08 09 11 13 15 16 19 టు 24 26 28 29 32 37 40 41 47 48 50 51 53 56 62 66 68 70 76 టు 80 83 89 90 92 95 97 98 99 2002 టు 05 07 10 టు 13 19 20 22 24.

మద్రాసురాష్ట్ర ఆహార అవసరం

సాలీనా 32½ లక్షల టన్నులు

ఊదకమండలం, ఏప్రిల్ 22: మనిషికి రోజుకు 16 ఔన్సులచొప్పున సాలీనా మద్రాసు రాష్ట్రమునకు 32.54 లక్షల టన్నులు కావలసివుంటుందని ఆహారమంత్రి శ్రీ భక్తవత్సలం శాసనసభలో చెప్పారు. అయితే 14 ఔన్సుల చొప్పున తింటున్నారో లేదో అచ్చితంగా తెలియదన్నారు.

కొత్తపేట నియోజకవర్గంలో ఉపఎన్నిక

హైదరాబాదు, ఏప్రిల్ 22: కొత్తపేట నియోజకవర్గమునకు అభ్యర్థిని నిర్ణయించే నిమిత్తం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల సంఘం 25 తేదీ ఉదయం ఖమ్మంలో సమావేశమవుతుంది.

దేశోద్ధారకునివంటి వ్యక్తులు అవసరం

తాడికొండ సభలో ప్రసంగాలు

తాడికొండ, ఏప్రిల్ 22: దేశోద్ధారకుని జీవితచరిత్రను తెలుసుకొన్నంత మాత్రాన వర్తమాన్యుత్సవాల అవసరం పోదనీ, మనరాష్ట్రం సర్వతోముఖంగా అభివృద్ధి చెందాలంటే దేశోద్ధారకునివంటి వ్యక్తుల అవిరళకృషి అవసరమనీ, దేశోద్ధారక, కళాప్రపూర్ణ, విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారి 21వ వర్ధంతి సందర్భంలో రెండవరోజు సభలో శ్రీ జి. వి. పున్నయ్యశాస్త్రి ఇవాళ్ళి అన్నారు. విశ్వదాత జీవితాన్ని ఆదర్శంగా పెట్టుకొనియువకులు కృషిచేయాలన్నారు సభకు డా॥ ఆమంచర్ల శేషాచలపతిరావు అధ్యక్షత వహించారు స్థానిక సహకారబ్యాంకు అధ్యక్షులు శ్రీ కరణం సాంబయ్య స్వాగతం చెప్పారు. శ్రీ బి. వి. వి. ప్రసాదరావు శర్మ పద్యాలు చదివారు.

ఆంధ్రత్వానికి దోహదమిచ్చిన ఆంధ్రులెవరో తెలుసుకునే అవకాశం పంతులుగారు కలుగజేశారని, అటువంటి పూర్వపురుషుణ్ణి ప్రతియేడు దేశమంతా స్మరించాలని డా॥ చలపతిరావు అన్నారు.

రఘువంశంలో చెప్పినట్టు త్యాగం చెయ్యడానికే సంపాదించిన మహావ్యక్తి శ్రీ నాగేశ్వరరావు పంతులుగారని కవిసమ్రాట్ శ్రీ నోరి నరసింహశాస్త్రి అన్నారు. అనేకమంది రచయితలనూ, కవులనూ, పండితులనూ ప్రోత్సహించి సారస్వతసేవకు భారతిని ప్రారంభించారన్నారు. సంస్కృతాంధ్రభాషలలో విశేష పరిజ్ఞానం సంపాదించి భాషాసేవ చేశారనికూడా వివరించారు.

ప్రజలలో రాజకీయ చైతన్యం కలిగించి విజ్ఞానం పెంపొందించడం, సంపాదించిన ధనాన్ని సద్వినియోగం చేయడం, సారస్వతసేవ నాగేశ్వరరావుపంతులుగారి ప్రధానాశయాలుగా చెప్పుకోవచ్చునని శ్రీ వంగల వెంకట్రామశాస్త్రిఅన్నారు. అంజనసిద్ధితో పొందినది అమృతాంజనమన్నారు. శ్రీ గోగినేని కనకయ్య ప్రసంగించిన తరువాత శ్రీ వంగల శ్రీరామావధాని వందన సమర్పణ చేశారు. (స్వ. వి.)

రావెలగ్రామంలో

తాడికొండ, ఏప్రిల్ 22: గుంటూరు తాలూకా రావెలగ్రామంలో యీ నెల 20-వ తేదీన 'దేశోద్ధారక' శ్రీకాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారి 21వ వర్ధంత్యుత్సవ సందర్భంలో పంచాయతీ గ్రంథాలయ పసనమందిరవద్ద సభ జరిగింది. పంచాయతీ అధ్యక్షుడు శ్రీ మూట్పూరి సీతారామయ్య అధ్యక్షత వహించారు. వారి జీవితచరిత్రను, త్యాగశీలతను, దేశసేవను ఆంధ్రపత్రికి దినపత్రిక, వారపత్రిక, మాసపత్రిక భారతి ప్రచురణసంగతిని శ్రీయుతులు రావెల వెంకటసుబ్బారావు, గుడిపూడి నరసింహారావుగారలు వివరించారు. 21-వ వర్ధంత్యుత్సవ ప్రాముఖ్యంగా 21 మంది బాలబాలికలకు వస్త్రములను బహుమతిగా ఇచ్చారు. బాలబాలికలకు మిఠాయి పంచిపెట్టారు. (స్వ. వి.)

చీరాలలో

చీరాల, ఏప్రిల్ 22: చీరాల రాజరాజేశ్వరీ బిల్డింగ్సులో శ్రీ అంధ్రరత్న సేవాసమితి ఆధ్వర్యాన శ్రీ బూదరాజు వాసుదేవమూర్తి అధ్యక్షతన విశ్వదాత కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారి వర్ధంత్యుత్సవం జరిగింది.

సభాప్రారంభికులు శ్రీ శాస్త్రిభరద్వాజ్ విశ్వదాత త్యాగం, ఆయన నిర్మించిన సంస్థలనూ ఆంధ్రదేశమే కాక యావద్భారతదేశ ప్రజల మెప్పు బడిసిన ఆయన కార్యదీక్ష వివరించారు.

శ్రీ బి. శేషగిరిరావు దేశోద్ధారకుడు స్థాపించిన "ఆంధ్ర పత్రిక" సంగతి వివరించుతూ ఆంధ్రుల ఏకైకపత్రిక "ఆంధ్ర పత్రిక"యే అన్నారు. శ్రీ బి. యస్. మహమ్మద్గు, శ్రీ బి. యల్. నారాయణగార్లు కూడా కాశీనాథుని వితరణ, శీలమును కొనియాడారు.

సమావేశకర్త శ్రీశాస్త్రి భారద్వాజ్ వందన సమర్పణ చేశారు.

సాయినిలయంలో శ్రీరామ నవమి వుత్సవం

మద్రాసు, ఏప్రిల్ 23. చెన్నాయ్ నగర్ లో సాయినిలయమందు 16,17 తేదీలలో శ్రీరామనవమి ఉత్సవము రామనామసంకీర్తనము, భజనతో వైభవంగా జరిగింది. 16 వ తేదీ నాడు సమారు నాలుగుసేలమంది లీడలకు అన్నప్రదానము చేశారు. పలకొలది భక్తులు ఆనందోత్సాహములతో ఉత్సవములో పాల్గొన్నారు.

ఆ మర్నాడు జరిగిన బహిరంగసభకు శ్రీ కే. యస్. రామస్వామిశాస్త్రి అధ్యక్షులవహించారు.

సమాజం అధ్యక్షులు శ్రీ యం. రామానుజాచారిగారు భక్తులకు స్వాగతం చెప్పుచు యీ పరమ జనకపక్షి స్వామికేశవయ్యజీ వ్యవస్థాపకులనియు ఆరాధనపూజలు, ఉత్సవములు జరుపుట కవసరమయిన సాయిమందిర నిర్మాణమునకు యీ సమాజనిర్మాణం తోడ్పడగలదనియు, యావన్మంది భక్తులుతొందరగా మందిర నిర్మాణ జరుగునట్లు చేయవలెననియు విజ్ఞప్తిచేశారు.

శ్రీస్వామి కేశవయ్య జీతన దివ్యసందేశములో శ్రీరామనామ తారక మంత్రమునుగురించి, అవతారంపురుషుడైన శ్రీరామచంద్రుడు తరతరాలకు ఆదర్శనీయుడే కాక ఆరాధనీయుడనియు, మానవుని సుఖపాభాగ్యములకు రామనామస్మరణ యిహపరాలలో తోడ్పడగలదని వివరించి రామరూపాయ శ్రీ సాయిబాబాను నిరాధించి, బోధనలనుపాటించి, 'శ్రీ సాయిరాం' నామమును స్మరించి మానవులు తరింపగలరని చెప్పారు.

శ్రీ ఎస్. పి. రాధాకృష్ణనాయుడు, చిత్తూరు వి. నాగయ్య, గృహలక్ష్మి సంపాదకులు శ్రీ సి. సి. పున్నయ్య టి. యస్. రామస్వామి రెడ్డియార్ ఆధ్యాత్మిక అభ్యున్నతికి స్వామి కేశవయ్యజీ చేస్తున్న సేవను కీర్తించారు.

శ్రీ సాయిబాబా మందిర నిర్మాణమునకుగాను ఒక భక్తుడు బెంగుళూరు నుండి పంపిన రు 5005 విరాళము కోశాధికారికి అందజేయబడింది.

శ్రీ టి. చెంగల్వరాయపిళ్ళై ఉత్సవములో పాల్గొనిన భక్తులను, ఉపన్యాసకులను అభినందించుచు శ్రీ సాయి మందిరనిర్మాణములో అందరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ చెంగల్వరాయన్ మాట్లాడుతూ శ్రీ సాయిమందిర నిర్మాణంయొక్క ఆవశ్యకతను, ప్రాశస్త్యతను గురించి నగరసభల సంఘం కోరిన స్థలమును మంజూరు చేయవలసియున్న దనియు, తాను అన్నివిధాల తోడ్పడి, ప్రభుత్వయంత్రాంగములో తన పలుకుబడిని వినియోగించి కావలసిన స్థలము మంజూరుచేయించగలనని వాగ్దానము చేశారు.

విభూదిప్రసాదము, పడపప్పు, పానకం, అరటిపండ్లు, లడ్డుండలు భక్తులకు పంచిపెట్టారు.

శ్రీ వేగూరి సుబ్బారావు మృతి

నెల్లూరు, ఏప్రిల్ 22: స్థానిక ప్రముఖ క్రిమినల్ న్యాయవాది శ్రీ వేగూరు సుబ్బారావుగారు 59 ఏట నిన్న ఉదయం పత్రిక చదువుకుంటూనుండే ఆగి చనిపోయారు.

వీరికి భార్య, ఒకకుమార్తె వున్నారు. శ్రీ సుబ్బారావుగారు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ శేషాచలపతిగారి బావమరిది. పి. ఆర్. కళాశాల కమిటీ సభ్యులు.

శ్రీ సుబ్బారావుఎడల ఆదర సూచకంగా కళాశాలను మూసివేశారు. అంత్యక్రియలకు సర్వశ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి, ఎ. సంజీవరెడ్డి, ఇ. సుందర రామిరెడ్డి, గవర్నమెంటు ప్లీడరు శ్రీ అన్నారి, శ్రీ సారంగపాణి హాజరయ్యారు. (స్వ. వి.)

టిబెటు సంఘటన: నేపాల్ రాజు భీతి

బ్రిటిష్ పత్రిక కథనం

లండన్, ఏప్రిల్ 22: టిబెట్టులో ఇటీవలి సంఘటనలు నేపాల్ రాజు మహేంద్రకు గాభరాపుట్టించాయనీ, నేపాల్ పై చైనా దురాక్రమణజరిపితే తోడ్పడుతామని అభయవాగ్దానమివ్వక పోతే తమ దేశం ఆగ్నేయాసియా కూటమిలో చేరుతుందని ఆయన భారతప్రధాని నెహ్రూకు తెలియజేశారనీ లండన్‌లోని 'గంజే టైమ్స్' పత్రిక ప్రచురించింది. దానిని కలకత్తానుంచి వెలువడే ఒకపత్రిక పునర్ముద్రించింది.

నేపాల్ విదేశాంగ కార్యాలయం ఈవిధమైన కట్టుకథల ప్రచురణను విమర్శిస్తూ ఒక ప్రకటన చేసింది. బాధ్యతగల పత్రికలు అహేతుకమనిపించే ఇటువంటి కట్టుకథలను ప్రచురించటం విచారకరమని విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు అన్నట్లు ఆ ప్రకటనలోవుంది.

ప్రకటన

తూర్పుగోదావరిజిల్లా, అమలాపురం తాలూకా, అమలాపురం గ్రామకాపరస్తులు శ్రీ నారాయణ

క్రీడారంగం

కాలికట్ ఫైనల్సులో హైద్రాబాద్ విజయం

హమీద్, జఫార్, యూసఫ్ లాయక్, జుల్ఫికర్ ల ప్రతిభ

కాలికట్, ఏప్రిల్ 22: నేషన్నాల్ అమర్సీ మెమోరియల్ ఫుట్ బాల్ టూర్నమెంట్సు ఫైనల్సులో హైదరాబాద్ ఫుట్ బాల్ అసోసియేషన్ XI కేరళ స్టేట్ ట్రాన్స్పోర్టుజట్టును నేటి సాయంత్రం 5-0 గోలులతో ఓడించింది.

హైద్రాబాద్ జట్టులో జఫార్ 2, యూసఫ్ 2, లాయక్ 1 గోలులు కొట్టారు. ప్రేక్షకులు అపరిమితంగా వచ్చి యీ ఆటను చూచారు.

ఈ టూర్నమెంట్లను కాలికట్ పురపాలక సంఘంవారు ఏర్పాటు చేశారు. ఇప్పటికి నెలా, నెలా పదిహేను రోజులనుంచి యీ ఆట సాగుతున్నాయి. హైద్రాబాద్ జట్టు, కేరళజట్టు ఫైనల్సులోకి వచ్చాయి ఫైనల్సులో పేరిబిక ఆట డ్రాఅయింది. తిరిగి యివాళయీ ఆట జరిగింది. ఇందులో హైద్రాబాదు అతి బ్రహ్మాండంగా ఆడింది. ప్రతి ఒక్క ఆటగాడు తన ఆటనంతా ప్రదర్శిస్తూ తమ జట్టుకు గౌరవం తెచ్చాడు. ముఖ్యంగా ఇన్ సైడ్ రైట్ హమీద్ ఆట అతి లోకంగా ఉంది.

ఆట ప్రారంభమైన అయిదు నిమిషాల్లో ఇన్ సైడ్ లెఫ్ట్ జుల్ఫికర్ యిచ్చినబంతిని అందుకొని జాఫర్ మొదటి గోలు కొట్టాడు. ఆ తరువాత కొన్ని సెకండ్లలోనే యూసఫ్ తన్నిన బంతి బాణంలాగా దూసుకొని పోయి కేరళగోలులో దూరింది. రెండు గోలులు హైద్రాబాదుకు యిచ్చిన అనంతరం కేరళజట్టులో వేడి పుట్టింది. కేరళ ఇన్ సైడ్ రైట్ జార్జి హైద్రాబాద్ గోల్ దాకా బంతిని తీసుకొని పోయాడుగాని అక్కడ అతని చాకచక్యం అంతా వృథా అయిపోయింది. హైద్రాబాద్ జట్టు సెంటర్ ఫార్వర్డ్ లాయక్ ఆ తరువాత మూడవగోలు కొట్టాడు. ఆట ప్రారంభమైన తరువాత 24 నిముషంలో రైట్ సైడ్ రైట్ జాఫర్ వాలుగవగోలును సాధించాడు.

ఆ పిమ్మట జట్టులు ప్రక్కలు మారాయి. రెండవ భాగంలో ఆట ఆరంభమైన తరువాత కేరళజట్టు కొంత పట్టుదల చూపించింది. మూడవ నిముషంలో హైద్రాబాద్ మీద గోలుకొట్టే అవకాశం చేతికివచ్చినా కేరళ ఆటగాడు డిఫెండ్, దానిని జారవిడుచుకొన్నాడు. తరువాత మూడో కేరళకు యింకో అవకాశం వచ్చింది. కాని కృష్ణన్ నాయర్, బంతిని, హైద్రాబాద్ గోలుకీపరుచేతుల్లోకి యిచ్చాడు.

ఇట్లా ఆట మరో 16 నిముషాలసేపు సాగింది. హైద్రాబాద్ ఇన్ సైడ్ రైట్ హమీద్ శక్తినంతా పెట్టి బంతిని కేరళ గోలు వైపుకు తన్నాడు. గోలుకీపర్ ఆబంతిని అవతలికి త్రోసేశాడు. కాని ప్రక్కనే ఉన్న యూసఫ్ పరుగెత్తుకొనివచ్చి దానిని గోలులోకి తన్నివేశాడు దీనితో 5 గోలులు పూర్తి అయినవి.

కేరళ జట్టులో ఫేత్ ఆడలేదు. అతనికి దెబ్బలు తగిలాయి. అందువల్ల కేరళ ఆట చాలావరకు నిర్వీర్యం అయిపోయింది.

జట్టులు: హైదరాబాద్ ఫుట్ బాల్ అసోసియేషన్:— సలీమ్, అజీజ్, కలీమ్, యూసఫ్ ఖాన్, పాట్రిక్, గఫూర్, జాఫర్, హమీద్, లాయక్, జుల్ఫికర్, యూసఫ్.

కేరళ ట్రాన్స్పోర్టు:—తంబి, బాలం, బాలక్రిష్ణన్, డిక్కాజ్, జెస్సీ, థంకడ్, విన్సెంటు, జార్జి, తామస్, కృష్ణన్ నాయర్, పాపచ్చన్.

అంపైర్: శంకరనారాయణ్. లైన్స్ మెన్: శంకరన్, రాధాకృష్ణన్.

ఆటముగిసిన తర్వాత, పోలీసు సూపరింటెండెంటు శ్రీ విజయన్ అధ్యక్షతన బహుమతి ప్రదానసభ జరిగింది. శ్రీమతి థంకడ్ విజయన్ విన్నర్సుకు, రన్నర్సుకు ట్రాఫీలుబహూకరించారు. పురపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ సి. వి. నారాయణ అయ్యర్ సభికులకు, ఆటగాళ్లకు పెద్దలకు స్వాగతం చెప్పారు. ఈ ఆటలవల్ల యీ సంవత్సరం 15 వేల రూపాయల లాభం వచ్చిందని తెలియజేశారు.

కమీషనర్ శ్రీ బాలగంగాధరన్ వందనసమర్పణతో సభ ముగిసింది.

నిజాంగోల్డుకప్పు బాల్ గూర్ఖా రైఫిల్ విజయం

హైద్రాబాద్, ఏప్రిల్ 22: నిజాం గోల్డుకప్ టూర్నమెంటులలో నేటి సాయంత్రం భూపాల్ స్టేడియంలో జరిగిన ఆటలో 5/11 గూర్ఖా రైఫిల్స్ జట్టు, రోడ్ ట్రాన్స్పోర్టు క్రికెట్ క్లబ్బు జట్టును 6-0 గోలులతో ఓడించింది.

నిన్న సాయంత్రం జరిగిన ఆటల్లో సికిందరాబాద్ బ్లూస్, విక్టరీ క్లబ్ (గ్రౌండ్ జట్టును 7-0 గోలులతో ఓడించింది. ఇందులో మూడు గోలులను సికింద్రాబాదు జట్టు మొదటి భాగం ఆటలో సాధించింది.

సికింద్రాబాద్ జట్టులో అంతా పుర్రకొరు ఆటగాళ్ళు. వీరిలో సెంటర్ ఫార్వర్డు సదా చాలా బ్రహ్మాండంగా ఆడాడు. తక్కిన వారంతా గూడా బాగా ఆడారు. సదాఒక్కడూ నాలుగు గోలులు సాధించాడు. సెంటర్ హాఫ్ రాందండ్, ఇన్ సైడ్ రైట్ నారాయణ, లెఫ్ట్ హాఫ్ అసదాలీ, తక్కిన మూడుగోలులు కొట్టారు.

హైద్రాబాదు గ్రాస్ హాపర్స్ అపజయం

కూనూర్, ఏప్రిల్ 22: కూనూర్ లైబ్రరీ ఫుట్ బాల్ టూర్నమెంటు ఆటల్లో హైద్రాబాదు గ్రాస్ హాపర్స్ ఫుట్ బాల్ జట్టును టి. డి. ఇ. వెంగురు జట్టు 4-0 గోలులతో సెమీ ఫైనల్సులో ఓడించింది.

టి. డి. ఇ. జట్టు బాగా ఆడారు. హైదరాబాదు జట్టులో గణపతి, అంజయ్య చాలాబాగా ఆడారు. ఆట సగం అయ్యేదాకా గోలుఅన్నది లేదు. ఆ తరువాత హైద్రాబాద్ జట్టుకు, టి. డి. ఇ. పై గోలులుకొట్టే అవకాశాలు వచ్చాయిగాని రహీం, ఆ అవకాశాలను పాడుచేశాడు. రెండవభాగం ఆటలో 10 నిముషాలు గడిచినతరువాత టి. డి. ఇ. జట్టులో నారాయణస్వామి హైద్రాబాదుమీద గోలు కొట్టాడు. ఆతరువాతనుంచి హైద్రాబాదు ఆట చప్పబడిపోయింది. టి. డి. ఇ. జట్టులో నారాయణస్వామి, సయ్యద్ అలీ, శ్రీనివాస్‌లు తెలివైన గోలులు కొట్టే

బెంగుళూరు జట్టులో నటరాజన్, మజీబుల్లా, ఎన్ సింగ్, వల్లీశామ్యూల్, మునిచిన్నప్ప, అమీర్, నారాయణస్వామి, సయ్యద్ అలీ, రామప్ప, లితీఫ్, శ్రీనివాస్‌లు ఆడారు.

హైదరాబాద్ జట్టులో హృదయనాథం, గణపతి, రహీం, గౌస్, రజాక్, రామదాస్, యూసఫ్ సయ్యద్ ఖాసిం రత్నకుమార్, అంజయ్య ఆడారు.

త్రిచూర్ సెమీఫైనల్సులో కోచీఫ్యాక్టరీ ఓటమి

త్రిచూర్, ఏప్రిల్ 22: చకోలా గోల్డుకప్ ఫుట్ బాల్ టూర్నమెంటుల్లో, నేటిసాయంత్రం జరిగిన రెండవ సెమీఫైనల్సులో ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ జట్టును బాంబాయి కాలెక్షన్సాప్ట్సు క్లబ్బు 2-0 గోలులతో ఓడించింది.

కోయంబత్తూర్ క్వార్టర్ ఫైనల్సుడ్రా

కోయంబత్తూర్, ఏప్రిల్ 22:— అర్జున్ మెమోరియల్ ఫుట్ బాల్ టూర్నమెంట్సులో సెమీ ఫైనల్సు (బెంగుళూర్), కె. జి. యస్. రోవర్స్ (కోలార్) జట్టుల ఆట డ్రా అయింది.

ఇ. బి. ఐబారాకు ఘనసన్మానం

ప్రఖ్యాత ఆంధ్ర క్రికెట్ ఆటగాడు

హైదరాబాదు, ఏప్రిల్ 22: హైద్రాబాద్ తరపున 25 సంవత్సరాల నుంచి రంజీ క్రికెట్‌లో పాల్గొంటున్న శ్రీ ఇ. బి. ఐబారా క్రికెట్‌లోనుంచి విరమించుకొంటున్న సందర్భంలో హైద్రాబాద్ క్రికెట్ అసోసియేషన్ వారు ఆయనకు ఘనంగా సన్మానం చేశారు.

శ్రీ ఐబారాకు యిప్పుడు 45 ఏళ్ళు. సన్మాన సంఘం వారు యీ సందర్భంలో ఆయనకు 6666 రూపాయలు బహూకరించారు. ఈ 25 సంవత్సరాల ఆటలోను ఆయన 2 వేల పరుగులు చేశారు. ఇందులో 3 శతకాలు (సెంచరీస్) ఉన్నాయి. సి. బి. టీదార్ ఆటలోయీయన ఒకసారి 144 పరుగులు చేశారు. ఆయన పరుగులో యిదే పెద్దది.

ఈ 25 ఏళ్ల లోనూ ఆయన 7 సార్లు హైద్రాబాద్ జట్టుకు నాయకత్వం వహించారు.

1946 లో దక్షిణమండలం X1, ఆస్ట్రేలియన్ సర్వీసెస్ X1, జట్టుకు, మద్రాసులో జరిగిన క్రికెట్ పోటీ ఆటలో ఈయన అందరికంటె ఎక్కువ పరుగులు చేశారు. 1949 లో కామన్వెల్తుజట్టుకు, హైద్రాబాదుజట్టుకుజరిగిన పోటీలో హైద్రాబాదుకు నాయకత్వం వహించారు. 1951 లో వచ్చిన కామన్వెల్తు జట్టు మీద, 1952 లో వచ్చిన యం. సి. సి. జట్టుమీద, ఆడిన హైద్రాబాదుజట్టుకు శ్రీ ఐబారాయే నాయకత్వం వహించారు.

ఇండోనీసియా పాలనకు నియంత్రత్వాధికారం

రాజ్యాంగ పరిషత్తుకు సుకర్ణో అభ్యర్థన

బాండుంగ్, ఏప్రిల్ 22: మితవాద ప్రజాస్వామ్య విధానంలోమాదిరి పరిపాలనలో యితరుల ప్రమేయంగానీ, ప్రతిఘటనగానీలేకుండా, 840 లక్షల ఇండోనీసియా జాతులను పరిపాలించటానికి తగిన దరిదాపునియంత్రత్వాధికారాలు కావాలని అధ్యక్షుడు శ్రీ సుకర్ణో ఇండోనీసియా రాజ్యాంగ పరిషత్తును కోరారు.

సమస్తరంగాల్లోను శీఘ్రంగా పోతున్నామంటూ ప్రభుత్వాన్ని సుస్థిరంచేసి, ఇండోనీసియా ఆర్థిక వ్యవస్థ సముద్ధరణకు తీవ్రచర్యలు తీసుకోవటానికి వీలుగా తగు అధికారం కావాలని వీరు తెలియజేశారు.

రాజకీయసభ్యులను అరుపు చేయటానికి, పార్లమెంటుకు వినిపాంక్షిక వర్గాల ప్రతినిధులను, సాయుధదళాలను నియమించటానికిగూడా అధికారం అవసరమన్నారు.

రాష్ట్రశాసనసభకు బందరు ఉపఎన్నికలో గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ రాళ్లపల్లి అచ్యుతరామయ్య.

పూనూరుప్రాంత పంచాయతీల సమిష్టి కృషి: రోడ్డునిర్మాణం

స్థానికసంస్థల ఇన్‌స్పెక్టర్‌జనరల్ ప్రశంస

నరసారావుపేట, ఏప్రిల్ 16: పూనూరు, గన్నవరం, ఎద్దనపూడి, ఎనమదల, అనంతవరం, వసుమఱ్ఱు గ్రామపంచాయతీలు ఉమ్మడిసంఘాన్ని ఏర్పాటు చేసుకొని, పంచాయతీల చట్టం 39-వ నిబంధనప్రకారం ప్రత్యేక పన్ను విధించేందుకు అనుమతి పొంది, మొత్తం 10 మైళ్లు రోడ్డుకుగానూ నాలుగు మైళ్ల రోడ్డును నిర్మించినందుకు ఆ పంచాయతీల ఉమ్మడి సంఘం కృషిని స్థానిక పరిపాలనాశాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ జి. సింహాద్రి ప్రశంసించారు.

పూనూరు ప్రాంత పంచాయతీల ఉమ్మడి సంఘం వార్షికోత్సవం గన్నవరంలో ఈనెల 16 వ జరిగింది. శాసన మండలి సభ్యురాలు శ్రీమతి భారతీదేవి రంగా అధ్యక్షతవహించారు. పూనూరు నుంచి వసుమఱ్ఱుదాకా 10 మైళ్ళ రోడ్డు నిర్మాణానికి ప్రజల సహకారం సమకూర్చేందుకు ఈ ఉమ్మడిసంఘం ఏర్పాటయినది. ఉమ్మడి సంఘం తరపున శ్రీమతి భారతీదేవి రంగాకు స్వాగతపత్రం, స్థానిక పరిపాలనా శాఖ ఇన్‌స్పెక్టరు జనరల్ శ్రీ సింహాద్రికి వినతిపత్రం సమర్పించారు. ఉమ్మడిసంఘం అధ్యక్షుడు శాసనసభ్యుడు శ్రీ బి. వి. శివయ్యకు గన్నవరం పంచాయతీ తరపున స్థానికపత్రం సమర్పించారు. శ్రీదేవి. వి. వెంకటరామాచార్యులు పద్యాలు చదివారు.

పూనూరు ప్రాంతంలోని పంచాయతీలకృషిని శ్రీమతి భారతీదేవి రంగా ప్రశంసించారు.

స్థానిక పరిపాలనశాఖ ఇన్‌స్పెక్టరు జనరల్ ఇట్లాఅన్నారు: "ప్రజోపయోగకర పనులను చేయించేందుకు వ్యవసాయభూములపై ప్రత్యేకపన్ను పంచాయతీలు విధించే నిబంధన చట్టంలో అయితే ఉన్నది. ఇంతవరకూ 15 గ్రామ పంచాయతీలే ఈపనికి పూనుకొన్నవి. వాటిలో నాలుగైదు పంచాయతీలు మాత్రమే వ్యవసాయ భూములపై పన్నును ప్రజల సహకారంతో సక్రమంగా వసూలుచేసి ప్రజాపనుల కార్యక్రమాలకు వినియోగించగలిగినవి. ఈప్రాంతంలోని ఆరు పంచాయతీలకృషి మన రాష్ట్రంలోనే అపూర్వం. మొత్తం 11 పేద గ్రామ పంచాయతీలలోనూ ఈ ఆరు పంచాయతీలు ఈపనికి పూనుకోడం స్థానిక పరిపాలనా శాఖకే ఆశ్చర్యం కలిగించింది. ఒక్క గ్రామానికి మాత్రమే ప్రాతినిధ్యంవహించే గ్రామ పంచాయతీ తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించలేకపోతున్న ఈరోజులలో మీ ఉమ్మడిసంఘం వ్యవసాయ భూములపై ప్రత్యేకపన్ను సక్రమంగా వసూలుచేసి రైతుల పట్టా భూములలో గుండా నాలుగుమైళ్ళరోడ్డు నిర్మించడం చాలా ఆశ్చర్యం కలిగిస్తోంది. ప్రభుత్వ ప్రమేయం లేకుండా, రోడ్డు నిర్మాణానికి కావలసిన భూమిని రైతులు తమంతట తాము వదలివేయడం చాలా గొప్పసంగతి మీ కృషి మన రాష్ట్రానికే కాక మొత్తం దేశానికే మార్గదర్శకం కాగలదు. ఈ కృషిలో ప్రధాన పాత్ర నిర్వర్తించిన శాసనసభ్యుడు శ్రీ బి. వి. శివయ్యను అభినందిస్తున్నారు."

నెలల తరబడి పట్టే అంచనాలూ, తదితర వ్యవహారం అంతా మూడు నెలల్లో పూర్తి చేయించగలిగినందుకు శ్రీ బి. వి. శివయ్యను ఒంగోలు ప్రాంత రహదార్ల శాఖ ఇంజనీరు శ్రీ కె. బాపారావు ప్రశంసించారు. రోడ్డు నిర్మాణానికి భూమిని వదలిన రైతులనుకూడా ప్రత్యేకంగా అభినందించారు.

ఉమ్మడి సంఘం వార్షిక నివేదికను శ్రీ బి. వి. శివయ్య చదివారు. రోడ్డు నిర్మాణం విషయంలో సహకరించిన అధికారులకు కృతజ్ఞత చెప్పారు.

జిల్లా పంచాయతీల అధికారి శ్రీ కొంతారావు, ప్రాంతీయ పంచాయతీ అధికారి శ్రీ పి. సత్యనారాయణ డెప్యూటీ పంచాయతీ అధికారి శ్రీ కె. వీరారెడ్డి, పంచాయతీ పనుల అసిస్టెంట్ ఇంజనీరు భారత సేవక సమాజ్ వ్యవహర్త శ్రీ వై. వెంకట్రామయ్య, శ్రీమతి వెంకటరత్నం, శ్రీయుతులు గద్దె పున్నయ్య, కందివాళ్ళ బుచ్చయ్య మొదలైనవారు సభకు వచ్చారు. శ్రీ శివయ్య వందన సమర్పణ చేశారు.

చిరంజీవి అనే పది సంవత్సరాల బాలిక భరత నాట్యం చేసింది. ఆ బాలికకు గన్నవరం పంచాయతీ అధ్యక్షుడు శ్రీ చెరుకూరి వెంకటసుబ్బయ్య వెండికప్పు బహూకరించారు. శ్రీ గజగొట్టు వెంకటేశ్వర్లు విందు చేశారు.

శ్రీ జగద్గురు పండితారాధ్య మహాపీఠ సభామంటపం

శ్రీశైలం, ఏప్రిల్ 22: శ్రీ గిరిరాజ సూర్య సింహాసనాధీశ్వర జగద్గురు వాగీశ పండితారాధ్య శివాచార్య స్వాములవారి ఆజ్ఞానుసారం శ్రీ జగద్గురు పండిత గ్యాన్యశీల శ్రీగోధార ప్రారంభోత్సవం గెవాబాయి ధర్మదాయాలశాఖ కమీషనరు శ్రీ పైడి లక్ష్మయ్య ఈనెల 24 న చేస్తారు.

ఉద్యోగ వార్తలు

హైదరాబాద్, ఏప్రిల్ 22: నెల్లూరు పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఎస్. అనందరాంకు ఏప్రిల్ 11 నుండి జూన్ 20 వరకు 71 రోజులు శెలవు మంజూరు చేశారు.

శ్రీ ఆర్. కె. మునిస్వామి నిర్మాల్సు (తూర్పు) నుండి నెల్లూరు పోలీసు సూపరింటెండెంటుగ బదలీ చేశారు.

అనంతపురం అసిస్టెంటు పోలీసు సూపరింటెండెంటు శ్రీ సి. బి. పవిత్రన్‌ను ప్రమోటుచేసి శ్రీ మునిస్వామి స్థానే కర్నూలు (తూర్పు) పోలీసు సూపరింటెండెంటుగ నియమించారు.

శ్రీ సి. కె. దివాకరన్‌ను హైదరాబాద్‌లో ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్ ఆయుర్వేద ఆస్పత్రి సూపరింటెండెంటుగా నియమించారు.

శ్రీ యూసఫ్ హుస్సేన్ ఖాన్‌ను యూనానీ కళాశాల ప్రిన్సిపాల్, యూనానీ ఆస్పత్రి సూపరింటెండెంటుగా నియమించారు.

అసిస్టెంటు కార్యదర్శి శ్రీ యం. కె. రహమాన్‌కు 30 రోజులు శెలవు మంజూరైంది.

హోం డిపార్టుమెంటు అసిస్టెంటు కార్యదర్శి శ్రీ జి. యస్. తింపికి 30 రోజులు శెలవు మంజూరుచేశారు.

మార్చి 31 నుండి రిటైరు అయిన శ్రీ ఆర్. ఎస్. ప్రకాశరావుస్థానే నిజామాబాదులో శ్రీ జి. నారాయణ చెట్టిని కలెక్టరు, జిల్లా మాజిస్ట్రేటుగ నియమించారు.

రివ్యూ బోర్డు అసిస్టెంటు కార్యదర్శి శ్రీ గురుదాస్‌కు మే 1 నుండి 44 రోజులు శెలవు మంజూరు చేశారు.

స్థానికపాలన రీజియనల్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎస్. కృష్ణయ్యశెట్టికి మూడు నెలలు శెలవుఇచ్చారు.

విజయనగరం మునిసిపలు కమిషనర్ శ్రీ సి. బి. సుబ్బయ్యచౌదరిని రాజమండ్రిలో వార్డరన్ రేంజి స్థానిక పాలన ఇన్‌స్పెక్టరుగ నియమించారు.

శ్రీ యస్. యం. సామ్యుయల్‌ను విజయనగరంనుండి ఏలూరుకు మునిసిపలు ఇంజనీరుగ బదిలీచేశారు.

శ్రీ కె. వెంకటేశ్వరరావును ఏలూరు నుండి బందరుకు, బందరునుండి శ్రీ యం. సుబ్బారావును విజయనగరంకు మునిసిపలు ఇంజనీర్లుగా బదిలీచేశారు.

బందరు మునిసిపలు కమిషనరు శ్రీ జె. మోహనరావును విజయవాడకు స్పెషల్ గ్రేడు కమిషనరుగ మార్చారు.

శ్రీ డి. విశ్వేశ్వరరెడ్డిని కర్నూలు స్పెషల్ గ్రేడు మునిసిపలు కమిషనరుగ నియమించారు.

కర్నూలునుండి శ్రీ ఆర్. ఆర్. మహేంద్రను వరంగల్లు మునిసిపాలిటీ ఎగ్జిక్యూటివు ఆఫీసరుగా బదలీచేశారు.

శ్రీ యం. ఎస్. దామోదరంను ప్రమోటుచేసి వరంగల్లులో శ్రీ యం. ఎ. సమద్‌స్థానే మైనరు ఇరిగేషన్ ప్రాజక్టు సర్వే డివిజన్ నంబరు రెండుకు మార్చారు. సమద్‌ను కడుంకు బదిలీచేశారు.

శ్రీ డి. యల్. యన్. రాజును నాగార్జున సాగర్ ప్లాన్సు ఇరిగేషన్ ఎగ్జిక్యూటివు ఇంజనీరుగ ప్రమోటు చేశారు.

కుమారి బి. టి. ఆశేషను ఉద్యోగం నుండి రిటైరు అవుతున్న శ్రీమతి యస్. రాజ్యస్థానే నిజామాబాదు ప్రభుత్వ చేనేత ట్రయినింగ్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా నియమించారు.

డాక్టరు పి. లక్ష్మీనరావును క్లినికల్ ప్రొఫెసరుగ ప్రమోటుచేసి విశాఖపట్నం కింగ్ జార్జి ఆస్పత్రిలో ఫిజీషియన్‌గనూ ఆంధ్రా మెడికల్ కాలేజీలో ప్రొఫెసరుగను నియమించారు

గుండ్లకమ్మ పోడా వీళ్ళరు

బజారులో సరుకులేదు

ముంగండ, ఏప్రిల్ 21: చాకలి పోడా వీళ్ళి 75 నయాపైసలుండేది. ఇప్పుడు వీళ్ళి రూ 4 అంటేనే కాని దొరకటంలేదు. ఆఖరీదుకు ఇష్టపడి సరుకు అడిగినా కొందరు వర్తకులు, సరకు లేదని అంటున్నారు. ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. రజకులు బట్టలు శుభ్రం చేయడానికి తీసుకువెళ్ళటంలేదు. ఏమని అడుగుతే, పోడా లేదంటున్నారు.

కావలెను

చిత్రరంజన్ ఎంటర్ ప్రైజెస్ (రిజిస్టర్డ్) జాజ్ మెహిల్ల, హైదరాబాద్ వారికి, ఆంధ్రజిల్లాలకు రు 70+25+20 మీద ఖాయపు ఏజంట్లు వెంటనే కావలెను. విద్యమెట్రిక్ పైన. వయస్సు 18-35 ఎన్నికైనవారు డిపాజిట్ కట్టవలెను దరఖాస్తు మేనేజరుకు 15 పై. స్టాంపులతో పంపుడు. అనుభవజ్ఞులకు, సమర్థులకు విద్య వయస్సు అర్హతల నియమం లేదు.

తరచుగా మూత్ర విసర్జన

తరచుగా మూత్రం విసర్జించడం ప్రమాదకరమైన విషయం. అది శరీరతత్వాన్ని ధ్వంసం చేయడమే కాకుండా రోజురోజుకూ రోగిని మృత్యు సమీపానికి తీసుకువస్తుంటుంది. ఆరంభంలో గౌరీంతంగా కాపీ. మానసికంగా కాపీ శ్రమపడడానికి అయిష్టత నడుం నొప్పి వ్యక్తి మాంద్యం తొడలవద్ద తిమ్మిరి సర్వసాధారణంగా బలహీనత మొదలైన లక్షణాలు కనపడుతూ వుంటవి. ఈ లక్షణాలు గోచరించిందంతోనే తగిన చికిత్స చేయకపోతే, వుత్తరోత్తరా అమితదాహం అకలి పోకు గొంతు ఎండుకుపోవుట దురదకాళ్లలో నల్లటం ఇరువు తగ్గడం శరీరమంతా పోట్లు. కీళ్లవాతం. కళ్లమీద టి వి. తురువులు రావడం తదితర తీవ్ర వ్యాధులకు గురికావలసివస్తుంది "వీనస్ చారం" బిళ్లలు వాడి, వేలాదిమంది శమనం పొంది మృత్యువువాత పడకుండా తప్పించుకొన్నారు "వీనస్ చారం" బిళ్లలు ప్రాచీన యునాని వైద్య సిద్ధాంతం ప్రకారం శాస్త్రీయంగా అరుదైన మూలికలతోను, వనస్పతుల పారుములతోను స్వాభావికమైన జిగములతోను తయారుచేయబడ్డవి. ఈ చికిత్స మొదలు పెట్టిన రెండవ లేదా మూడవ రోజునుంచే అమిత దాహం తగ్గి తరచుగా మూత్ర విసర్జన చేయడం విలిచిపోతుంది. కొద్ది రోజులలోనే మీకు సగానికిపైగా స్వస్థత చేకూరినట్లనిపించును "వీనస్ చారం" ఖర్చు తక్కువ. విరపాయమైనది తీసుకొనడం మంచిది ప్రత్యేక కరిని పథ్యాలుగానీ లంఘనాలు చేయవలసినఅవసరంకాపీ వుండదు రోగిని వుప్పి పొందటట్లు బలవర్ధకరమైన విశిష్ట ఆహారములను భుజించవచ్చును కోరిన వారికి పూర్తి వివరాలు కల పారిస్వతం ఇంగ్లీషులో పంపబడును 50 బిళ్లల ఖరీదు రు 6.75 వ పై మాత్రమే ప్యాకింగ్. పోస్టేజి ఫ్రీ. ఉచితం దొరకు చోటు

వీనస్ రీసర్చి లేబరేటరీ, (A P) పో బా నెం. 587, కలకత్తా.

Printed and Published for Nageswara Rao Estates (private) Ltd, by S. Radha Krishna, at The Andhra Patrika Press 6 &7 Thambu Chetty St., Madras-1. Editor S. Sambhu Prasad.